REGD: NO. H 18 విడిప్రతి 0-20పై. 10-9-65 శుక్రవారం

ఉదయిని

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 36

చైనా తల దూర్చుతుందా?

మనదేశంమీదకు పాకిస్థాన్‌తోపాటు చైనాకూడా వస్తుందా? మనబ్బేకాదు, పశ్చిమరాజ్యాల వారందరినీ అందోళన పరుస్తున్న ప్రశ్నయిది. పాకిస్థాన్-ఇండియా యుద్ధంలో మనదే తప్పన్నట్లుగా విషప్రచారం చేస్తున్నది చైనా. అర్యరాజ్యమితి, దాని కార్యదర్శి శ్రీ థాంట్ మనపట్ల పాక్షికంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నది. తన సరిహద్దులను ఇండియా అతిక్రమిస్తున్నట్లు నిందవేస్తున్నది. ఇవన్నీ చైనా ఇండియాపై యుద్ధానికి దిగటకు సూచనలని భావింపబడుతున్నది. ఈ పరిస్థితి అమెరికా వగైరా దేశాల ప్రెఖరిలో మార్పు తెస్తున్నది. అది ఒక విధంగా మంచిదే. కాని చైనాకూడాదిగితే అది ప్రపంచయుద్ధంగానే పరిణమింపగలదు.

జరుగబోని మునిసిపల్ ఎన్నికలు

వేడి చల్లారిన వార్తలు - విశేషాలు : వ్యాఖ్యలులేని వివరణలు

దేశం యుద్ధాన్ని ఎదుర్కొంటున్నదృష్ట్యా మునిసిపల్ ఎన్నికలను వాయిదా వేయుటకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. నేడో రేపో దీనికి సంబంధించిన ఆర్డినెన్సు జారీ కానున్నది. ఈ ఎన్నికలు ఎంతకాలం వాయిదా వేయబడేది; ఎన్నికలు వాయిదా వేయబడినప్పుడు, యిప్పుడు వేయబడిన నామినేషన్లు తిరుగా ఎన్నికలు జరుగునప్పుడు చెల్లేదీ లేనిది, లేక తిరుగా ఈతంతు అంతా ప్రారంభం కావలసి వుంటుందా లేదా అనే వివరాలు తెలియడంలేదు.

రాష్ట్రప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేయదలచినా, యింకా వుత్తరువులు రాలేదు కాబట్టి, ఈరోజు జరుగవలసిన నామినేషన్ల వుపసంహరణల కార్యక్రమంకూడా యధావిధిగా జరిగిపోతున్నది.

ఎన్నికలు వాయిదాపడినందున వార్తల వేడి ఒక్కసారిగా చల్లారి పోయింది. అయినా నెల్లూరు, గూడూరు మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన వార్తలు, విశేషాలు, వివరణలు దిగువ యిస్తున్నాము—



నెల్లూరు మున్సిపల్ ఎన్నికలలో అధికారపార్టీకి నాయకత్వంవహిస్తున్న శ్రీ ఆనం వెంకటరెడ్డి

నెల్లూరులో 36 స్థానాలకు 154- గూడూరులో20సీట్లకు155 నామినేషన్లు

నెల్లూరులో 36 స్థానాలకు (29 వార్డులు) 154 మంది నామినేషన్లువేశారు. ఇందులో ముగ్గురి నామినేషన్లు ఆజేవణీయమని త్రోసివేశారు. ఇందులో 6 వ వార్డుకు సంబంధించిన కంచర్ల సుబ్రహ్మణ్యంగారొకరు. ఓటర్లలిస్టులో పేరు లేదనే కారణంగా వీరి నామినేషన్ పత్రం త్రోసివేయబడింది. 11 వ వార్డు గిరిజన స్థానంలో బోగలకులస్థుడైన చెరుకూరు శంకరయ్య నామినేషన్ పత్రంకూడా త్రోసివేయబడింది. బోగలకులం గిరిజన కులాలక్రిందపరిగణింపబడదని స్పెషల్ అధికారు నిర్ణయం. ఇతను లెఫ్ట్‌కమ్యూనిస్టు అభ్యర్థి అట. బోగలకులం గిరిజన కులాల్లో చేరి వున్నట్లు క్రొత్తలిస్టులోవున్నదని, తాము ఈ విషయమై కలెక్టరుకు అప్పీలు చేస్తున్నామని ఒక లెఫ్ట్‌కమ్యూనిస్టు నాయకుడు చెప్పారు. 19 వ వార్డు శ్రీ ఆర్. ఎల్. ఎ. రెడ్డి నామినేషనూ కొట్టివేయబడింది. ఇతను పెండిమేజస్ట్రేటు వదవికి యిచ్చిన రాజీనామా ఆమోదింపబడలేదుకాబట్టి, అతని నామినేషన్ చెల్లదనే అధికారిపై ఈ నిర్ణయం జరిగింది. ఇది శిక్షింపకొనే ప్రభుత్వోద్యోగంకాదని, గౌరవవదవికాని, అందువల్ల రాజీనామా యిస్తేదాలనని, అది ఆమోదింపబడాలనే నిబంధనలేదని ఒక న్యాయవాది అంటాడు. ఆర్. ఎల్. ఎ. రెడ్డి ఈ అనుమానంతోనే మీమో తాను రాజీనామాయిచ్చినట్లు వ్రాతకాపీకూడా చేశాడు. ఇతనూ కలెక్టరుకు అప్పీలు చేస్తున్నాడు. ఇవి ఏమవుతాయో చూడాలి.

19 వ వార్డులో ఆర్. ఎల్. ఎ. రెడ్డి నామినేషన్ చెల్లని పరిస్థితిలో, శ్రీ వుట్లా బలరామరెడ్డి పోటీలేకుండా ఎన్నికకాగలడు. అప్పుడు ఇది అధికారపార్టీకి పోటీ సీటు. అట్లనే ఈ వార్డులో మహిళా రిజర్వుడు స్థానంవున్నది. దీనికి శ్రీమతి వవ్వేటి విమలమ్మ, దూర్జటి వెంకటసుబ్బమ్మగారలు నామినేషన్లు దాఖలుచేశారు. వీరిలో వెంకటసుబ్బమ్మగారిది నామకార్థపు నామినేషనట. రేపు విత్‌డ్రా కాబోతుంది. అందువల్ల విమలమ్మకూడా పోటీలేకుండానే ఎన్నికయినట్లు ఈనాడే భావించుకోవచ్చు. విమలమ్మగారంటే తెలుసుగదా! వవ్వేరువంశాయతిలో స్త్రీ రాత్యాన్ని స్థాపించి, దేశఖ్యాతి పొందిన మహిళ. ధైర్యంగా, చక్కగా మాట్లాడగలదు. సమస్యలను అవగాహన చేసుకోగలదు; చర్చలలో పాల్గొనగలదు. ఈమె సెలక్షను సముచితమైనది.

ఇక పార్టీల వరంగా – అధికారపార్టీ మున్సిపాలిటీలు ఒక 15 రెండిలోతప్ప తక్కిన అన్నిటిలో తన అభ్యర్థులకు ముద్రవేసివదిలినట్లేవుంది. మున్సిపాలిటీలో రెండుగ్రూపులున్నాయి. ఎవరొచ్చినా అధికారపార్టీని అనుసరించేవారేనట. అందువల్ల ఆ వార్డులలో అధికారముద్ర అవసరం కానట్టుంది. లెఫ్ట్‌కమ్యూనిస్టులు దాదాపు 34 మంది నామినేషన్లు దాఖలుచేసివున్నారు. ఇందులో గార్డునామినేషన్లుకూడా వున్నాయి. రైట్‌కమ్యూనిస్టులు 14 మంది వేశారు. జనసంఘం అభ్యర్థులు 9మందిఅట. ఇందులో ధాకా గురునాధంగారినికూడా పీరు తమలెక్కలో వేసుకున్నట్టుంది. కాని గురునాధం వారి అభ్యర్థిఅని భావింపము. ఇక గత పర్యాయం కౌన్సిలర్లుగా వుండిన వారిలో 23 మంది యివ్వడు నామినేషన్లు దాఖలుచేసి వున్నారు. 9 మంది ఎన్నికలకు దూరమైనారు. ఇంకో విశేషం: డాక్టరు వుప్పలవల్లి రామచంద్రారెడ్డిగారి అస్పత్రిలోని ఐదుగురు కాంపౌండర్లు ఈ ఎన్నికలలో లెఫ్ట్‌కమ్యూనిస్టు అభ్యర్థులు!

కమ్యూనిస్టు పార్టీలోని యిరువర్గాల మధ్య ఏదో ఏకాభిప్రాయం ముదిరిందని

—కొరవ 6 వ పేజీలో

పెండ్లిండ్లకు పసందైన పట్టుచీరలు

మావద్ద బెరంగాబాద్, కాంజీవరం, కతా పట్టుచీరలు, డ్రాలా డబల్‌కలర్ చీరలు, ఎంబ్రాయిడరీ నైట్‌క్వీన చీరలు, డే అండ్ నైట్ టెర్‌సిల్ ప్రింటు చీరలు, ఫారిన రూ బియా వాయిల్సు, స్విస్ వాయిల్సు, పుల్‌వాయిల్ ప్రింట్సు, ఇంకా కన్నులు భ్రమింపజేయు నవీన రకములు చాలా వచ్చియున్నవి.

దయచేసి విచ్చేయవలసినదిగా కోరుచున్నాము.

శ్రీ సీతాలక్ష్మీ హాల్

ఫ్యాన్సీ క్లాత్ మర్చంట్సు - (నిర్మల కాఫీ ఎదురుగా.)

(ఫోన్ : 568.)

ట్రంకురోడ్డు—నెల్లూరు

రోజంతా వుత్సాహముగా వుండుటకు

ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచును. మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, కూలకడుపు నొప్పి, కిళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

పక్షతి యింట నుండదగిన దివ్యౌషధము.

చెడ్డడబ్బి రూ. 2-00. శ్యాంపిల్‌డబ్బి 0-40 పైసలు

అన్ని మందులషావులలో దొరకును.

బాబిలాక ఫార్మశి, నుజెదారుపేట—నెల్లూరు

తెనాలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 244 of 1963.
E. P. No. 299 of 1964.

కొనదాల సుబ్బారావు —వాది.
దూళిపాళ్ళ బసవయ్య —ప్రతివాది.

వాదితరపు వేలపు అస్తిపెద్యాలు:-

గుంటూరు ది. పొన్నూరు సబ్ డి. యిలాఖా, చింతలపూడి గ్రామంలోని ప్రతివాది కాబూరు అప్పులయి వేలము కావలసిన స్థిరాస్తి వివరము:-

(1) డి. నె. 360/2 రు యు 0-92 ట్లు శేరీమాగాణీభూమి పూరాలో ప్రతివాదికి హక్కుగల బొయింటు 3/4 వంతు యు 0-69 సెంట్లు శేరీమాగాణి భూమి.

(2) డి. నె. 360/1 రు యు 0-86 ట్లు శేరీమాగాణి పూరాలో ప్రతివాదికి హక్కుగల బొయింటు 3/4 వంతు యు 0-64½ ట్లు శేరీమాగాణీ భూమి.

(3) డి. నె. 361/4 రు యు 0-39 ట్లు శేరీమాగాణీ పూరాలో ప్రతివాదికి హక్కుగల బొయింటు 3/4 వంతు యు 0-29¼ ట్లు శేరీమాగాణీ భూమి.

(4) డి. నెం. 266/3 రు, యు 0-32 సెంట్లులో, యు 0-03 సెంట్లు.

(5) డి. నెం. 266/4 రు, యు 1-05 సెంట్లులో, యు 0-05 సెంట్లు. పెరశి: 4, 5 అయిటములు రెండుకలసి యు 0-08 ట్లు శేరినివేశన స్థళముకు హద్దులు:- [తూ] దూళిపాళ్ళ బసవయ్యగారి కుమార్తె రామమ్మ [ద] బజారు [ప] దూళిపాళ్ళ వీరయ్య [ఉ] గంటా సుబ్బయ్య. ఈ నాలుగు హద్దులమధ్య యు 0-08 ట్లు నివేశనస్థలం. ఇందులోని పెంకుటిళవంతి, ఇంటిముందుగల పూరిసావడి, ఇందుకు సంబంధించిన తలుపులు, దర్వాజాలు, కిటికీలు వగైరాలు యావద్విశిష్ట సామానులు సహాలో ప్రతివాదికి హక్కుగల బొయింటు 3/4 వంతు యు 0-06 ట్లు. ఇందులో పెంకుటిళవంతి వగైరా. వేలమువాయిదా 1-10-65 తేది.

—పి. సాంబశివరావు-వాదివకీలు.

కావలి సబ్ కోర్టులో

E. P. No. 19 of 1965.
S. C. No. 81 of 1964.

కనుమర్లపూడి సుబ్రహ్మణ్యం —వాది.
చానెటి ఆదినారాయణ —ప్రతివాది.

ఇందువల్ల తెలియజేయుడం యేమనగా:-

పై నెంబరున ఈ దిగువ వుదహరించిన స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 27-9-65 తేదిన బహిరంగమైన యీలము జరుప బడును. కావలసినవారు పాటపెట్టవచ్చును.

— షెడ్యూలు —

కందుకూరు తాలూకా, కందుకూరు సబ్‌రిజిస్ట్రారులో చేరిన వేంపాడు గ్రామములో ప్రతివాదికాలూకు పట్టా నె. 88 రు కోడుమెట్ట సర్వే నెం. 42 రు, యు 6-58 సెంట్లులో, యు 3-29 సెంట్లుకు హద్దులు:- [తూ] కనుమర్లపూడి శ్రీరాములు భూమి [ద] పిటారి సుబ్బయ్యభూమి [ప] వాగు [ఉ] దుర్గా యల్లయ్య భూమి. యీలోని యు 3-29 ట్లున్నూ, యిందుకు సంబంధించిన అన్నిహక్కులున్నూ సర్కారుపాట రూ. 6000/- లు.

—ఎం. కృపమూర్తి, వాదిఅడ్వకేటు.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

కావలిసబ్‌కోర్టు: ఐ. పి. 8/1962.

కూరపాటి కొండారెడ్డి-కండ్రి సుబ్బారెడ్డి పాత బిట్రగుంట - కావలి తాలూకా, నెల్లూరుజిల్లా —యిన్‌సాల్వెంటు.

పై నెంబరు ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఈ ఆఫీసులో క్రెడిటర్లు దాఖలుచేసివుండు బాకీలజాప్యపత్రములను గురించి ఏ క్రెడిటర్లైనా ఆక్షేపణచేయదలచిన అట్టి ఆక్షేపణలు ఈ ఆఫీసులో 25-9-65 తేది పగలు 2 గం॥ లోగా చేయవలెను.

—బి. విశ్వనాథం, అఫిషియల్ రిశీవరు - నెల్లూరు.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు భాద్రపద శుద్ధ పూర్ణిమ
శుక్రవారం 10-9-1965

పరీక్షా సమయం

కాశ్మీరుకు పరిమితమైవుండిన యుద్ధరంగం దేశం పలుమూలలకు వ్యాపించింది. సాయుధమూక దాడులతో ప్రారంభమైనపోరు, భీషణ సంగ్రామరూపాన్ని ధరించింది. శ్రీనగర్ పట్టణానికికూడా తాకనియుద్ధం, భారత రాజధానిమీద కూడా విరుచుకవడింది. దేశానికి యివి విషమ ఘడియలు, భారతీయులకు పరీక్షా సమయం. శత్రువును విజయవంతంగా తీకొని, దేశసమగ్రతను రక్షించుకొని, సాటి ప్రపంచంలో తలయెత్తుకొని తిరగడమో, అవమానంతో అప్రతిష్ఠతో తల వంచడమో తేలవలసిన సందిగ్ధస్థితిలో మనంవున్నాం. దేశభవిష్యత్తు, జాతి భవిష్యత్తు మనమీద అధారపడివున్నది; మన ఐక్యతమీద అధారపడివున్నది; మన దృఢతరదీక్షమీద అధారపడివున్నది; మన త్యాగంమీద అధారపడివున్నది; మనసేవ, కృషి, నిరంతర జాగృతిమీద అధారపడివున్నది. మనకిది చావు బ్రతుకుల పోరాటం. విజయమో, వీరస్వర్గమో మనముందున్న మార్గమిదే!

ఇండియా అంటే పాకిస్తాన్‌కు చెలగాటమైపోయింది. యుద్ధవిరమణ సరిహద్దును దాటడమంటే మంచినీళ్ళప్రాయమైపోయింది. తుపాకులిచ్చి, ముసుగులేసి, దొంగదాటుగా వేలకొలదిమందిని కాశ్మీర్ లోయలో దించితే మనం కండ్లుమూసుకొని, చేతులు ముడుచుకొని కూర్చుంటామనుకున్నది. శాంతిజపం చేసుకుంటామనుకున్నది. తానెంత కవ్వించినా మనం యుద్ధానికి దిగబోమనుకున్నది. ఐక్యరాజ్యసమితిచాటున తాను ఏ ఆట ఆడినా సాగిపోగలదనుకున్నది. మనం న్యాయదుక్కుకు పరుగెత్తి భద్రతాసమితి కాళ్లుపట్టుకుంటామనుకున్నది. ఇప్పుడు కాశ్మీరు, రేపు యావత్ భారతదేశంతనదే ననుకున్నది. హిట్లర్‌ను వుపాసించి, అంతటివాడు కావాలనుకున్నాడు అయూబ్. పిచ్చివ్యూహాలన్నీ పటాపంచలైనాయి. పగటికలలన్నీ చెదరిపోయ్యాయి. పేకమేడలు కూలిపోయ్యాయి. దేశరక్షణ, ధర్మరక్షణా దీక్షలతో భారతసైన్యం రంగంలో వురికే వరకు వుక్కిరిబిక్కిరై పోతున్నది పాకిస్తాన్; కలవరపోతున్నాడు అయూబ్. శాంతిని కాపాడమని భద్రతా సంఘంముందు దేహీ అంటున్నాడు పాకిస్తాన్ విదేశాంగమంత్రిభుట్టో. ఇంత కాలం మిడిసిపడినందుకు తగినశాస్తి జరగాలని, భారత్ పేరెత్తితే పాక్ వాయులకు కంపం కలిగేట్లు గుణపాఠం జరగాలని కోరుకుంటున్నాం మనం.

ప్రస్తుతం కయ్యానికి కాలుదువ్వింది పాకిస్తానేనని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి శ్రీ ఉథాంట్ స్పష్టంగా తన నివేదికలో పేర్కొన్నారు. అయినా భద్రతా సంఘం దురాక్రమణకుపూనుకున్న పాకిస్తాన్‌ను, రక్షణకుదిగిన ఇండియాను సమానస్థాయిలో పరిగణించి, యుద్ధవిరమణ విజ్ఞప్తినిజేసింది. ప్రపంచశాంతి రక్షకులుగా, ధర్మనిర్ణేతలుగా కూర్చున్న ఈ పెద్దమనుషులు దుర్మార్గుని పట్ల మెత్తగా, పాక్షికంగా, సానుభూతిపూర్వకంగా వ్యవహరించుదలిస్తే కాశ్మీర్ సమస్య పరిష్కారమనిమిత్తమేండ్లకొలది అపరిష్కృతంగా, రావణాసురునికాష్టంగావున్నది;

పాకిస్తాన్ ఆడింది ఆటగా, పాడింది పాటగా వున్నది. ఇప్పుడుకూడా స్వంతంగా శిక్షణయిచ్చి వేలకొలది సాయుధమూకలనుదింపి, స్థానికప్రజల తిరుగుబాటుపేరుతో అరాజకాన్ని సృష్టించి కాశ్మీరును కాజేయదలచి, వ్యూహం విఫలంకాగా స్వయంగా యుద్ధరంగంలో దిగి, ఇండియాను బలవంతంగా దింపిన నేరానికి, ప్రపంచాన్ని మభ్యపెట్టిన దోషానికి పాకిస్తాన్‌ను అభిశంసించి, ముఖంమీదకొట్టకుండా, భద్రతాసంఘం ఇరువురినీ ఒకటిగా జేసి ధర్మపన్నాలు వల్లించడం హాస్యాస్పదంగా వున్నది. ఇలాంటి పాక్షికదృష్టితో కూడిన ప్రపంచసంస్థపట్ల యెవరికి గౌరవముంటుంది? దాని తీర్మానాలకు, విజ్ఞప్తులకు ఏమి విలువవుంటుంది? మంచో చెడో ఐక్యరాజ్యసమితిని నమ్ముకోవాలనుకున్న ఇండియాలాంటి దేశాలుమాత్రం ఎంతకాలం నిలబడగలుగుతాయి?

శ్రీ థాంట్ భద్రతాసమితి పనుపున పాకిస్తాన్, భారతదేశాలను సందర్శిస్తున్నారు. యుద్ధవిరమణకు ప్రయత్నించబోతున్నారు; అగస్టు 5 తేదినాడువున్న స్థితినిపునరుద్ధరించమని విజ్ఞప్తిచేయబోతున్నారు. శ్రీ థాంట్‌కు స్వాగతం చెప్తాం, వారి రాయబారానికి శుభం పలుకుదాం. అయితే ఒక్కవిషయాన్నిమాత్రం వారు గమనించితీరాలె తానుచేసినతప్పుకుపాకిస్తాన్‌చేత సభ్యప్రపంచం ఎదుట లెంపలేయించాలె. ఇక జన్మలో యుద్ధవిరమణరేఖను అతిక్రమించనని, కయ్యానికి కాలుదువ్వనని దానిచేత చెప్పించాలె. ప్రస్తుత యుద్ధానికి కారకురాలు పాకిస్తానేనని భద్రతాసంఘంచేత ప్రకటింపజేయాలె. ఇవి జరగకుండా, పాకిస్తాన్‌కు అనుకూలమైన విధంగా యుద్ధవిరమణ అంటూపోతే, దానికి యిక ఏమాత్రం అంగీకరించలేము.

ఈ విషమసమయంలో దేశగౌరవాన్ని కాపాడినఖ్యాతి ప్రధాని శ్రీలాల్‌బహదూర్ శాస్త్రికి, ప్రాణాలొడ్డి పోరాడుతున్న మన వీరసైనికులకు దక్కుతుంది. ఇండియా అంటే పాకిస్తాన్‌కువున్న అపోహను, చులకనను, నీరసాభిప్రాయాన్ని పోద్రోలారు శ్రీ శాస్త్రి. ఇండియాజోలికి పోవడమంటే చేతులు కాల్చుకోవడమేననే భయాన్ని కల్గించారు. దెబ్బకు దెబ్బ తీయడంకాదు, పాకిస్తాన్‌కంటే ముందుకుపోతున్నారు, బాగ బుద్ధిచెబుతున్నారు. ప్రజలలో ధైర్య స్థైర్యాలు కల్గిస్తున్నారు. ఆత్మబలాన్ని పురికొల్పుతున్నారు. ఆనందించగల వాతావరణాన్ని కల్గిస్తున్నారు. తన నాయకత్వం కరుకైనదని రుజువుచేస్తున్నారు. నలుదెసల బహుకోట్లమంది ప్రజలచేత శభాష్ అనిపించుకుంటున్నారు. తనచేతిలో దేశభద్రత పదిలమనే విశ్వాసాన్ని పూరిస్తున్నారు. పూర్వం కరవైన పరిస్థితి యిది. నేటి విధానాన్నే ప్రభుత్వం అనుసరిస్తే ఇండియా అజేయమవుతుందనుటకు, కాశ్మీరు వివాదరహితమవుతుందనుటకు సందేహంలేదు!

వాస్తవ దృక్పథంతోకూడిన, గర్వించదగిన విధానాన్ని అనుసరిస్తున్న ప్రధాని శ్రీ శాస్త్రిని, వారి మంత్రివర్గ సహచరులను అభినందిస్తూ; దేశంకొరకు, మనకొరకు వీరోచితంగా పోరాడుతూ, ఆత్మత్యాగం చేస్తున్న మన సైనికులకు జేజేలుచెప్తూ, దేశప్రజలందరి హృదయాలు తమవట్ల లగ్నమైవున్నాయని వారికి హామీయిస్తున్నాము.

ఈ ధర్మయుద్ధంలో జయం మనదే; సందేహములేదు.

జై భారత్!

ఈ వారం విశేషాలు

యుద్ధరంగం

భారతజాతి జీవితంలో కొత్త అనుభూతి, సరికొత్త పులకితానుభవం! శాంతి ప్రియులమై, ప్రజాస్వామ్య జీవనసరళితో పద్దెనిమిదేళ్లు ప్రశాంతంగా మెల్లగా కొనసాగిపోతుండిన భారతజాతి జీవనంలో యీవారం తొలిసారిగా నూతన చైతన్యోదయమైంది.

ఈ పద్దెనిమిదేళ్లలోనూ ఎప్పుడూ జరగనిది- యీవారంలో మొదటిసారిగా మన విమానాలు ఆకసంలో యెగిరాయి; పాకిస్తాన్ వైపు కవ్వింపు చూపులతో యెర్రబడిన ఆకాశంలో దూసుకొనిపోయి విరోధి సైన్యంపై యెదురుదాడిచేసి, విరోధి వ్యూహాలను ధ్వంసంచేసి, విక్రమపూర్వకమైన విజయధ్వానాలతో తిరిగివచ్చాయి. పాక్ శత్రుసేనలను కలవరపరచాయి, కల్లోలంచేశాయి, దెబ్బకుదెబ్బ తీశాయి. వాయువ్యూహ బలంలో మనదే, మనదే పైచేయి అని చాటిచూపాయి. అమెరికాలో తయారుచేయబడి దాంబ్ రంగంలో పాక్ సైనికులచే వాడబడిన అధునిక సెబ్రిజెట్ ఫైటర్‌లను మనవారు గ్నాట్‌ఫైటర్‌లతో కూల్చివేయగలిగారు. ఈ పోరాటంలో అసాహితమైన మిలిటరీ ధైర్య ప్రతాపాటవాన్ని ప్రదర్శించిన స్క్వాడన్‌లీడర్ శ్రీ టి. కీలర్, ఫ్లైట్ లెఫ్టినెంట్ శ్రీ వీరేంద్ర సింగ్ పటానియాలు వేనోళ్ల అభినందన పాత్రులయ్యారు.

* * *

ఇన్ని సంవత్సరాలూ పాకిస్తాన్ జమ్ము కాశ్మీరులో, కచ్‌లో, సరిహద్దుల పొడుగునా చిలిపిచిలిపి దాడులుచేస్తూ, దురాక్రమణచర్యలు జరిపి అల్లరిచేస్తుంటే మనము నిరసనలు తెలుపుకొన్నాము, అధిక్షేపణపత్రాలు పంపుకున్నాము, అంతర్జాతీయ సంస్థలకు నివేదించుకున్నాము, సహించివూరుకొన్నాము, అంతే. ఎప్పుడూ సైనికంగా సమాధానం చెప్పిన సాదృశ్యం లేదు, ఇప్పుడుతప్ప. ఇన్నాళ్ళకు, ఇన్నేళ్ళకు మనకా అవకాశం కల్పించారు, పాకిస్తాన్‌కు సైనికంగా సమాధానంచెప్పే అవకాశం, గట్టిగా నోరెత్తనీయకుండా సమాధానంచెప్పే అవకాశం కల్గించారు మన చిన్నారి పొన్నారి పొట్టి ప్రధాని శ్రీ శాస్త్రిగారు. కేవలం మిలటరీ రూపేణా సైనికచర్యలద్వారా సమాధానం చెప్పడమే కాదు, గట్టిగా ఎదురుదెబ్బ తీయగలిగాము. శ్రీ శాస్త్రి తీసుకున్న ధైర్యవిలసిత నిర్ణయం చరిత్రాత్మకమైనది, అభినందనీయమైనది; మన వైదేశిక విధానంలో యీ ఘట్టం విలక్షణమైనది, విశిష్టమైనది. నిరవ నిర్వీర్య విధానాలను విడనాడి, మొదటిసారిగా - విజయమో, అపజయమో అది వేరేసంగతి, అప్రతిహతమైన వీరోచిత వాస్తవమార్గగాములమైనాము. మనశక్తి ఏమిటో మనం తెలుసుకోగలిగాము, బయటకు నిరూపించగలిగాము. అందుకే జాతికి యిదొక కొత్త అనుభవం, కొత్త ఆత్మజ్ఞానం.

* * *

జమ్ము-కాశ్మీరరంగంలోకి పెద్దఎత్తున పాకిస్తాన్ దుండగులనువంపి సైనికదురాక్రమణ జరిపింది. మనం ఒక్కపెట్టున భీతాహమైపోతామని అసించింది. అందుకు భిన్నంగా మన సైనికులు వీరోచితంగా పోరాడగలిగారు, పాక్‌సైనికులను నిలవరించగలిగారు, నిరోధించగలిగారు. అంతే కాదు, యీ పోరాటంలో యుద్ధవిరమణ రేఖనుదాటి "పాక్ భూభాగంలోకి" సైతం చొచ్చుకొనిపోగలిగారు. అనేక పాకిస్తాన్ స్థావరాలను స్వాధీనం చేసుకోగలిగారు. కార్గిల్‌రంగంలో 3 స్థావరాలను, టిత్వాల్ రంగంలో మరి 3 స్థావరాలను, యూరీరంగంలో దాదాపుగా 7 పాక్ స్థావరాలను వశంచేసుకొని కీలకప్రదేశమైన హాజిపీర్ కనుమను, బెడోరీ శిబిరాన్ని కైవశంచేసుకోవడం జరిగింది. మన సైనికుల యీ విజయ విజృంభణవార్తలు దేశాన్ని పులకితంచేశాయి.

పాకిస్తాన్ కలవరపోయింది. ఛాంబ్-జౌరియన్‌రంగంలో పాక్ ముఠాలు భారీయెత్తున దాడికిదిగాయి. పట్టన్ ట్యాంకులతో పెద్దపెట్టున త్రోసుకొని రావాలనిచూశారు. కీలకమైన అఖ్నూర్‌ను పట్టుకోవాలని పాక్‌సేనలు విఫల ప్రయత్నాలుచేశాయి. తీవ్రంగా పోరాటం సాగింది. మనసైన్యాలు వారిని బాగా నిలవరిస్తూ నిరోధించగలిగాయి. వారు ట్యాంకులనుదింపితే మనవారి విమానాలు ఎగిరాయి, ట్యాంకులను ధ్వంసంచేశాయి.

పాక్ వ్యూహంమారింది, వేరేరంగంలో దాడి ప్రారంభించాలని తూర్పు పంజాబ్‌పై కన్నువేసింది, అమృతసర్ పొరప్రాంతంలో పాకిస్తాన్‌విమానచర్యలు జరిపింది. భారత్ వెంటనే మేల్కొన్నది. చరిత్రాత్మకమైన లాహోర్‌వద్ద పాక్ భూభాగంలోకి భారత్ సైన్యాలు చొచ్చుకొనిపోయి లాహోర్ సమీప సైనికస్థావరాలపై విమానదాడులు చేశాయి, బాంబులు వేశాయి. పశ్చిమ పంజాబ్‌లో చమురు తీసుకొనిపోతున్న పాక్ రైలుపై మన విమానం బాంబువేయగా అది భస్మమైపోయింది. లాహోర్‌ను రక్షించుకో దానికి పాక్ భీషణంగా డిఫెన్సులో పడి పోరాడవల్సివస్తున్నది. మన సైన్యాలు లాహోర్ రంగంలో మూడువైపులనుంచి క్రమంగా ముందుకు పోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాక్ సైన్యాలు తీవ్రంగానే ప్రతిఘటించుకోవల్సి వస్తున్నది.

పాక్ రాజధాని రావల్‌పిండి సమీపానగల చక్లాలా విమాన స్థావరంపైనా, పశ్చిమ పాకిస్తాన్‌లో పెద్దదైన సర్గోదా విమానస్థావరంపైనా భారత్ విమానాలు దాడులుచేశాయి. అనేక సైనిక కేంద్రాలపై దెబ్బతీశాయి.

పశ్చిమ పంజాబ్‌లో లాహోర్‌పైగా భారతపదాతిదళాలు పాక్ భూభాగంలోకి చొచ్చుకొని వెడుతుంటే ముందుకు రానీకుండా పాక్‌సేనలు తమదైన డేరాబాబానానక్ వంతెనను కూల్చివేసుకొన్నాయి.

పాక్ విమానాలు పఠాన్‌కోటమొదలు జామ్‌నగర్‌వరకు వుండే భారత విమానస్థావరాలపై దాడులుచేశాయి. అయితే నష్టం స్వల్పమే, జామ్‌నగర్ విమానాశ్రయం యథావిధిగా పనిచేస్తూనేవుంది. తూర్పురంగానికికూడా పాక్ విమాన యుద్ధాన్ని విస్తరింపజేసి కలకత్తా దగ్గర కలైకుండా విమానాశ్రయంపై పాక్ విమానాలు దాడిచేయడానికి విఫలప్రయత్నాలు చేశాయి. ఢిల్లీ, బొంబాయిలపైకూడా పాక్ విమానాలు ఎగిరాయి కాని వాటి ఆటలు సాగనివ్వలేదు. పాక్‌విమానాలను కొన్నిటిని కూల్చివేశాయి.

పంజాబ్‌లో వివిధ ప్రాంతాల్లో పాకిస్తాన్ పారాట్రూప్స్ (గాలి గుమ్మటాల) ద్వారా తన సైనికులను దింపింది, వీరిలో కొందరికి భారతీయ సైనికదుస్తులనుతొడిగి. స్థానిక సైనిక, పౌరఅధికారులు యీ పారాట్రూపర్‌లను వెంటనే పట్టివేయడానికి చర్యలుతీసుకొంటున్నారు. పఠాన్‌కోట్, జలంధర్, అంబాలాలలో దాదాపు 50మంది పాక్‌పారాట్రూప్ సైనికులనుపట్టివేశారు. ఢిల్లీకి సమీపంలో 20 మైళ్ళలో కూడా పాక్‌పారాట్రూపర్లు దిగారు.

—కొరవ 7-వ పేజీలో

రస్సెల్ అస్తాయిస్తపు మాట

అగవలసింది పాకిస్తానా? ఇండియానా?

భావి లోవే హృదయశవనే

భావయేహం శవవ్రం (ముకుంద మాల). నిన్నే భావించుకుంటూ, భావించుకుంటూ హృదయ శవనంలో నిన్నే నిల్పుకోడానికి శక్తిని దయచేయవయ్యా, ప్రభూ! అది భక్తిమార్గం. దేశభక్తిమార్గంకూడా అటువంటిదే. కావుననే ఆగస్టు 27న ఒక బహిరంగసభలో ఆచార్య వినోబా భావే సార్థకనామధేయుడై యిట్టిధంగా హెచ్చరించెను.

"పాకిస్తాన్‌తో మనం సమాధాన మార్గంలో పోవలెననే సంకల్పం భగ్నమై పోతే, అవలివర్గం మొండిగావుండి దౌర్జన్యానికి పూనుకుంటే, ఇక సంపూర్ణంగా మనం యుద్ధవర్యంలకు దిగవలసినదే. శాంతి ప్రచారం చేస్తున్నామనుగనక బహిరంగమైన యుద్ధానికి నేను ప్రతికూలుడనుగానే అభిప్రాయం కలిగింది. అది శుద్ధతప్పు."

ఇంకా వినండి: "కచ్ ఒడంబడిక వేరే వరిష్కారాలకు దారి శిష్టుంచను కున్నాం. కాని 'శీతల యుద్ధం' 'వేడిశాంతి' కలిగినవి"

ఇంకా కాంతి ఎక్కడిది? యుద్ధంకూడా వేడిగావున్నది.

ఆచార్యవర్యా! లోగడ మీప్రకటనల వలన మీ యండు అపోహలకలిగినమాట నిజమే. ఇప్పుడు మీ చిత్తవృత్తి స్పష్టమైనది. మన యుద్ధనన్నాహానికి మీ ఆశీర్వాదం మహాభాగ్యం!

* * *

భావే లోవకుకెందిన ప్రపంచ శాంతి వ్యాది బెర్ట్రాండ్ రస్సెల్, రష్యావద్ద



బెర్ట్రాండ్ రస్సెల్

అబంధాంబులు చేరకమునువు దాని పై అణ్వస్త్ర వినియోగంజేసి-దానిని దోసో వం చేయింది – నాగరకలోకానికి దాని ప్రమాదాన్ని ఆరికట్టవలెనని హెచ్చరించిన ఈ బ్రిటిష్ తత్వవేత్త నేడు అణుశక్తి సందాలక విధ్వంసక శక్తికి వరమవిరోధిగా సిద్ధమైనాడు.

ఎక్కడ పితగాదా తలిగినా ప్రపంచ యుద్ధం అవుతుందిగనక 'యిట్టి దర్యాపంది' అని అర్థనాదం చేస్తాడు. క్యూబాలో కృతకృత్యుడై మనకందరికీ శాంతిభిక్ష పెట్టినాడు. కృష్ణమేవ అనమయంలో యిచ్చిన తోడ్పాటు చరిత్రాత్మకమైనది.

అదేవిధంగా చైనా మనమీదకు దూకినప్పుడు, మళ్ళీ యిప్పుడు పాకిస్తాన్ కాశ్మీరులో యుద్ధానికి దిగినప్పుడు'అగండి, అగండి' అంటున్నాడు. వితరణలేకుండా అంటున్నాడు. అగవలసింది ఎవరు? అప్పుడు చైనా, యిప్పుడు పాకిస్తాన్. కాని అప్పుడూ, ఇప్పుడూ మనలనే అగవలసిందని ఈ జ్ఞానవృద్ధు కోరడం వివరీతంగావున్నది. వయస్సు ముదిరి జ్ఞానం కరిగిపోతుంది. అస్తాయిస్తమంటారే, అది యెంతటి వయోవృద్ధులకైనా తప్పదేమో?

మనకి సంకట సమయంలో హిమాలయ రాజ్యాల సానుభూతి, అండదండలు ఎంతో అవసరం. సిక్కింనుంది కాశ్మీర్‌యుద్ధంలో మనకనుకూలంగా అభిప్రాయం చెల్వాడింది. నేపాళప్రధాని మనదేశ వర్యటనకు రానున్నాడు. అతర్వాత మహేంద్రనరేంద్రుడు రానున్నాడు. ఆయన యిక్కడ కొన్ని వుణ్యక్షేత్రాలుతిరిగి శ్రీ అరవిందాశ్రమం దర్శించి మరలివెళ్ళెదరని తెలుస్తున్నది.

నెల్లూరివారికి రమణమహర్షివుండిన అరుణగిరి, శ్రీ అరవిందయోగివుండిన పుదుచ్చేరి అధికమైన అప్యాయతగల ప్రదేశాలు. ఐతే, పిన్నవయస్కులకు అరవిందునిగూర్చి ఎక్కువగా తెలియకపోవచ్చును.

మన జాతీయోద్యమంలో ఈయన తీవ్రవాదియై, విప్లవోద్యమంతో సంబంధం కలిగివుండెనని కనిపెట్టి యీయనమీద వాటి బ్రిటిష్‌ప్రభుత్వం ఒక కేసు పెట్టింది. ఆ కేసులో కీ. శే. చిత్తరంజన్‌దాస్ అరవిందమోష్ వహన న్యాయవాదిగా వని జేసెను. తన వాదనలో అఖరున దాస్ ముఖతః వెల్వాడిన వాక్యాలను వినండి:

"మీ కిదే నా విజ్ఞప్తి. శ్రద్ధగా అలకించండి. ఈ వివాదం నమసిపోయిన బాలా కాలానికి, ఈ గొందరగోళం-అందోళన రూపుమాసిపోయిన ఎంతో కాలానికి, ఈయన (శ్రీ అరవిందులు) మరణించి వెళ్ళిపోయిన తర్వాత దీర్ఘకాలానికి, ఈయనను స్మరిస్తూవుంటారు. దేశభక్తిని ప్రేరేపించిన కవివుంగవుడనీ, జాతీయవాద ప్రవక్తయనీ, మానవకోటిని ప్రేమించే మహానుభావుడనీ ఈయనను గుర్తిస్తారు. ఆయన మరణించిన తదువరి దీర్ఘకాలం వరకు ఆయన వల్కులు భారతదేశంలోనే గాక ప్రపంచమంతటా ప్రతిధ్వనించగలవు. అందువలన నామనవి-ఈకోర్టు ఎదుట నిలుచున్న వ్యక్తియొక్కస్థాయి ఎట్టిదనగా చరిత్రయొక్క హైకోర్టుఎదుట ఈయన నిల్చివున్నాడని భావించండి."

రవీంద్ర కవిచంద్రుడీ మహాయోగిని గూర్చి నుడివింది వినండి: "ప్రాచీన హిందూ రుషులు ఈయన ముఖతః వల్కినట్లు నాకనిపించింది. ఓ,యోగీ! నీ ఎద చేతన్ని పొందితి మేము తరించెదము. నిద్వారా భారతవాణి లోకమంతటా విన్పిస్తుంది-ఇది, నిజం, నామాటనమ్ము!"

దివ్యశక్తిని భువిపై సాక్షాత్కరింపజేసి, దానితో ఈ భువిని నింపివేయడం శ్రీ అరవిందయోగి సాధన. ఆయన శరీరాన్ని పీడ వెళ్ళిన దశాబ్దం తర్వాతకూడా ఆశ్రమం సాధకులకు ఉపదేశమార్గాన్ని చూపిస్తూ వుండడం విశేషం.

ఏనాటికైనా ఈ ప్రపంచంలోకి అటువంటి దివ్యశక్తి రాకపోతే, ప్రపంచమాత్ర అశేషప్రజాకోటికి భైతన్యరహితమై పోతుంది.

* * *

ఈ దాహరణానికి, మన పార్లమెంటులో అలిఘర్ విశ్వవిద్యాలయ వరిపాలనా సంస్కరణబిల్లును చర్చించే సంద



విద్యామంత్రి శ్రీ చాగ్లా

రంలో యష్‌పాల్‌సింగ్ పెద్దదింబిన ధోరణి, మానవులలో ఇట్టివారనేకులు ఎంతటి అజ్ఞానతిమిరంలో మునిగివున్నారో తెలుస్తున్నది.

తమసోమా జ్యోతిర్గమయ! అని మానవకోటి చిత్తశుద్ధితో ఆర్తనాదాన్ని వెల్లడించకపోతే, ఈ భూమండలానికి విమోచనం వున్నదా? అట్టి విమోచన మార్గాన్ని ప్రసాదించడమే శ్రీ అరవిందులవంటి మహాసాధకుల కార్యక్రమం.

యష్‌పాల్ సాగించిన చర్చలో అనేకులు పాల్గొన్నతర్వాత మన కేంద్ర విద్యామంత్రి చాగ్లా నుడువులు వినండి. ఇందులో వ్యర్థమయ్యేధోరణి ధోరణిలో పెరగవలెను. యష్‌పాల్ ప్రకటించిన వద్దతి తరిగి

—కొరవ 10 వ పేజీలో

భారం... భారం...

దేశభ్రిమ్మరి

★ ఆచార్యవర్యా! మీ చిత్తవృత్తి స్పష్టమైంది- మీ ఆశీర్వాదం మహాభాగ్యం!

★ అలిఘర్ సంస్కరణబిల్లు-యష్‌పాల్ సింగ్ ధోరణి-చాగ్లా సమాధానం

★ మన రక్షణవిధానం ఎట్లుండాలె?- ముగ్గురు ప్రవీణుల అభిప్రాయాలు

★ రాజనీతికిగాంధీతత్వంముడిపెట్టకండి!


నవీన అంతరిక్షయాత్రికుల కృషిఫలితంగా తేలిన పర్యవసానం ఏమిటి?

జెమిని 5 మహోద్భుతమైన కార్యసాధనకేసి అంతరిక్ష యాత్రారంగంలో అమెరికా వరువు, ప్రతిష్ఠలను కాపాడింది. కొన్ని అంశములందు ఈ యాత్రలో రష్యాను అమెరికా మించినదనికూడా అంటున్నారు. రష్యా అర్థశాస్త్రవేత్తలు అనాస్టాబికోయాన్ అమెరికా అధ్యక్షుడైన లిండన్ బి. జాన్సన్ పేరిట రష్యాప్రజల అభినందనలను, హర్షనాదాలను అందించాడు. ఈ సందర్భంలో మన రష్యా మిత్రులను ఒకమాట అడగవచ్చునా?

గగనవిహారంలో తానుసాధిస్తూవచ్చిన విజయాలకు తన రమ్యానిసం కారణమని గర్వించి, ఆ విధంగానే రష్యా ప్రకటించింది. ఆ చిరవలింకులను ప్రపంచంలోని 'రష్యన్లు', బారసియులతోనహా అవ్వజెప్పినారు. వెంటనే మేము హెచ్చరించితిమి: "ఇది హేతువాదానికి నిల్వదు. పి 'శిజం' లోనైనా శ్రద్ధాళువులైన సైంటిస్టులు తదేక ధ్యానంతో కృషిచేస్తే మనకార్యసాధన జేయగలము." నేటి ఉదంతం ఆ హెచ్చరికలోనినత్యాన్నిధ్రువపరచింది.ఉదాహరణానికి, forum for free enterprise (స్వేచ్ఛా వాణిజ్యవేదిక) వారు అమెరికా సాధన కాపిటలిజంలో, అమెరికా అవలంబించే పీపిల్స్ కాపిటలిజంలో గర్భితమైన మహత్తర జీవనవిధానానికి సన్నిహితంగా సంబంధించి వున్నదిగనక రష్యన్లు 'యిజం' కంటె తమ 'యిజం' గొప్పదని అమెరికన్లు ప్రకటిస్తే విన్లేవుంటారు?

* * *

ఇంతకూ ఈ నవీన యాత్రికులు కూపర్ మహాశయులు



అనుకోకుండా కలిగినా, వాటిని ధైర్యంగా ఎదిరించి, అయించి యాత్రికులు పొగలరని తేలింది. వాలగు-ఊహాగానం చేత నిర్మించుకున్న మరొక గగనవిహారసాధనాన్ని (గతవారం దీనిని గూర్చి మేము గావించిన ప్రస్తావనలో ఊహాగానం దేర్కుకోవలసిందని మనవి—లో. సం.) జయప్రదంగా తరిపి, తాకినంత పని జేసింది జెమిని 5. ఈ రెండిక్ వలయ చంద్రమండలయాత్ర నిస్సంశయంగా సాగిపోగలదని మరింత దృఢంగా నిశ్చయమైనది. వాలగు-ఈ యాత్రలో వాడిన సందాలక ఇంధనాలు మనుషుల వాటికంటె తేలికైనవి;ఇదొక దిన్నవివరం. అరువైనయింధనం అవశ్యం అని భావిస్తూ వుండిరి-దీనితో అభావం కేవలం నిరర్థకమని తేలింది. అయిదు-ప్రైనుంది, భూమిమీద రాకెట్ ఎగరవేయడంవంటి సూక్ష్మదృశ్యాలను ఫోటో తియ్యడం సాధ్యమైనది. అరు – ఈ యాత్రలవంటి కార్యక్రమాలకు మిలిటరీ ప్రయోజనాలున్నవని తెలిసింది. అమెరికాను రష్యా అనుసరించి అట్టి ప్రయోజనాలను గగనరంగాన సాధించవలదితే, పరిణామాలు గమనింపదగినవిగానే వుంటవి.

జెమిని 5 జయప్రదంగా యాత్రను ముగించినదని రష్యా వార్తాసంస్థ ప్రకటించింది. అంతరిక్షయాత్రలో మానవుని కృషిలో ఒక సూత్రఅధ్యాయం (కొత్త రికార్డు) కాలాడ్-కూపర్‌గారలచేనిర్మిత మైనదని ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు.

ఈ రికార్డు ఒక బిగి కాదు – అనేకం వున్నవి. 1) ప్రపంచపు రికార్డులో ఎని మిదింటిని జెమిని 5 సాధించింది; అమెరికా రికార్డులలో కొత్తగా ఒక దానిని సాధించింది. 2) మనుషు రష్యన్లు వైకోవ్‌స్కీ జూన్ 14 మొదలు జూన్ 19 వరకు (1963) 119 గంటల అరునిమిషాలసేపు చుట్టినాడు; యిప్పుడిందులో చుట్టినసమయం 190 గంటల 56 నిమిషాలు. 3) రష్యన్లు 11 మంది కలిసి 507 గంటల 16 నిమిషాలసేపు గగనవిహారం చేశారు. అమెరికన్లు తొమ్మిదిమంది 639 గంటల 49 నిమిషాలసేపు విహరించారు. 4) అమెరికన్లు యిదివరకు ఒకరికంటె ఎక్కువమంది గావించిన యాత్రలలో 97 గంటల 59 నిమిషాలు పట్టింది సమయం. 1965 జూన్ 3 నుంది 7 వరకు మాక్ డివిట్, వైట్‌గారలుకలిసి తిరిగినారప్పుడు. దానికి దీనికి పోల్చుకుని చూడండి. 5) ఒక బిహారంలో ఎక్కువలో ఎక్కువ రష్యన్ వైకోవ్‌స్కీ తిరిగినచుట్టు 81

—కొరవ 10 వ పేజీలో

60 యేండ్లకు పైగా
ప్రఖ్యాత ఔషధము
జమ్మివారి
లివర్‌క్యూర్
లివర్ యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.
గమనింపు:- ప్రతినెల 6 తారీఖున మా డాక్టరు గారు ఉదయం 9—12 గంటలవరకు
అజంతా హోటల్,
ట్రంకురోడ్డు-నెల్లూరులో
పిల్లలను పరీక్షచేసి సలహా ఇవ్వగలరు.



ఆచరించి ఫలితాలు అంచనా కట్టండి!

వరిపొలాన్ని మధ్యలో ఒకసారి ఎండగట్టడం పంటకు ప్రయోజనకారి

కొన్ని వరికాలంలోగల ప్రత్యేక విశేషమేమంటే–పైరు యీనేవరకు, కొత్త కర్రలు పుడుతూనే వుండాయి. అవిదంగా అలస్యంగా వుట్టిన కర్రలు–ముందువుట్టిన కర్రలతో ఆహారంకొరకు పోటీపడతాయి. అంతేగాక యీ రెండవవుట్టిన(రెండో శ్రేణి) కర్రలు, మందురు (ప్రథమశ్రేణి)కర్రలతో

డాక్టరు నూడూరి వెంకటచలం
ఎం. ఎస్‌సి., పిహెచ్.డి.

పాటుగా యీనవు. అలాగే యీ రెండవ శ్రేణిలో వుట్టిన కర్రలనుండి వచ్చే ముంకు లందరి గిండలు ముందువాటితోపాటు వంటకురావు, ఒక్కొక్కవ్యవసాయం కొన్ని లేతకర్రలు యీనకుండానే పోవమ్మను. ఇక్కడ మనం తెలుసుకొనవలసిన ముఖ్య విషయమొకటున్నది.

పనవు, అల్లం, కంద, పెండలం మొదలగు దుంపలు నేలలో పెరుగుతాయి కదా! విత్తనంగా యీ దుంపల చిల్లలను గాని, ముక్కలనుగాని వాడతాము. నేలలో పాతిపెట్టినప్పుడు ఈ ముక్కలు అనుకూల పరిస్థితుల్లో మొలకెత్తుతాయి. పైన కాండము అకులు పెరుగుతాయి. ఈవిధంగా పంట కుదురుగల మొక్క లెప్పుడూ మొదటిసారిగా వచ్చిన కాండమునే గాకుండా, దరిమిలాకూడ కొత్త కాండములను వేస్తాయి. కందదుంపమీద ఎన్నిపిలకలు పుట్టుకవస్తాయో మనకు తెలునుకదా! అలాగే వరివిషయంలో కూడా! అడుగున వేరుకట్టులేక కుమురు ఎంత పెద్దదైతే అంతఎక్కువగా పిల్లకర్రలు అలస్యంగా పుట్టుకొస్తాయి. ఈవిషయంలో ఒక సిద్ధాంతాన్ని యిస్తాను. యస్. ఆర్–43–బి అనే వరికాన్ని ఒరిస్సా రాష్ట్రంలో ముంపుదునేలల్లో వండిస్తారు.

—కొరవ 8-వ పేజీలో

CHIT TENDER NOTICE (L. S. CONTRACT)
TENDER NOTICE No. T2/Lib/14/65.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రోడ్లు మరియు బిల్డింగులు (బిల్డింగుల బ్రాంచి) చీఫ్ ఇంజనీరు - హైదరాబాద్‌వారిచే ఈ క్రింద చూపిన పనులకు సీలు వేసిన టెండర్లు 16-9-65 తేది సాయంత్రం 3 గంటలలోగా కోరబడుతున్నవి. అదేరోజు సాయంత్రం 4 గంటలకు సీల్డుటెండర్లు తెరవబడును.

పని పేరు	ప్రదేశము	డిపాజిట్టు మొత్తము	టెండరుఫారములు దొరుకు ప్రదేశము
(1) భూమిశిస్తువ్యవహారమునకు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఆహార ధాన్యాల గిడ్డంగుల నిర్మాణమునకు ఇనుక నష్టయి చేయుట	నెల్లూరు	రు. 5,967/-	ఆంధ్రప్రదేశ్ R&B బిల్డింగుల బ్రాంచి చీఫ్ ఇంజనీరు కార్యాలయం, హైద్రాబాదు.
(2) డిటో	వక్షమాడి (కేనాల్)	రు. 2,630/-	
(3) ఆంధ్రప్రదేశ్‌లోని ఆహారధాన్యముల గిడ్డంగులకు ఇనుక చవ్వయి చేయుట		మదిలివబ్బుంచు 2,100/-	

పని వాలుగు మానములులోగా పూర్తిచేయవలసి వుండును. (అయితే వ్యవసాయ గిడ్డంగుల నిర్మాణపనుల అభివృద్ధి క్రమము ననుసరించి వుండ గలదు.) టెండరు షరతుల వివరములు, ఫారములు, షెడ్యూల్లు మొదలైనవి చీఫ్ ఇంజనీరు - రోడ్లు మరియు బిల్డింగుల బ్రాంచి - ఎర్రమ్ మంజిల్, హైదరాబాద్ - ఆంధ్రప్రదేశ్ వారినుండి పొందవచ్చును. పెట్టు ఒకటింటికి రూ. 6-10 పై. చొప్పున (రీ ఫండు చేయబడని - సేల్సు ట్యాక్సుతోసహా కల) కొనుముగానని, క్యానుచేయని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని వంపి 6-9-1965 నుండి 15-9-1965 తేదిలోగా ఆంధ్రప్రదేశ్ ఆర్ అండ్ బి. బిల్డింగుల బ్రాంచి చీఫ్ ఇంజనీరు, హైదరాబాదువారి కార్యాలయము పనిచేయు సమయములో వ్రాతమూలకముగా కోరవలయును.

ఆర్థిక స్థోమత, గతానుభవమును తెలుపుతూ ఈ శాఖలు చెందిన సూపరింటెండింగు ఇంజనీరుగారి సంతకముతో వుండిన సాఫ్యిదారులు చూపగలిగిన కంట్రాక్టుదారులకు మాత్రమే టెండరుఫారాలు వగైరాలు ఇవ్వబడతాయి. అయితే ఈ షరతు ప్రసిద్ధిచెందిన వర్గాలకు వర్తించదు.

టెండరు పెట్టదలచినవారు పై షరతులను ప్రత్యేకముగా గమనింప ప్రార్థితులు.

—సి. కృష్ణారెడ్డి,
చీఫ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి. బిల్డింగ్సుబ్రాంచి,
ఆంధ్రప్రదేశ్ - హైదరాబాదు.

మెట్టప్రాంతీయులలో ఆశలు రేకెత్తించిన

నాయుడుగారి మంత్రిత్వం

సన్మానాలు విందులు వుత్సవాలు

(మా ఒంగోలు విలేఖరి)

శ్రీ నలమోతు చెంచురామానాయుడు గారి మంత్రిత్వానికి ఎల్లెడలా హర్షామోదాలు వెల్లడికావడ మటుంచి; ప్రత్యేకంగా నెల్లూరు–గుంటూరు మెట్టతాలూకాల ప్రజలు వారిమంత్రిత్వంమీద ఎన్నో ఆశలు పెట్టుకొని వున్నారని వారికి వరంవరగా అరుగుతున్న సన్మానాలు, విందులు, వుత్సవాలు తెలియ జేస్తున్నాయి.

వారి స్వగ్రామమైన చింతలపాళెం వారి అభ్యున్నతినిజాది మరిసి పోయింది; ప్రక్కనున్న జరుగుమల్లి గర్వించింది; నన్నిహితమైన టంగుటూరు బ్రహ్మరథం వట్టింది; ఒంగోలులో మిత్రులు అభిమానులు పూలవాన కురిపించారు, విందుల వేడుకలు చేశారు. ఎన్ని సన్మానాలు జరిగినా, ఎన్ని అభినందనలు – పొగడ్తలు వచ్చినా చలించని, చిరునవ్వుసైతం వారికించని స్వభావంగల నాయుడుగారు, వీటన్నిటినీ మౌనంతో స్వీకరించారు; ప్రతిచోటా మూర్తనరిగా మాట్లాడారు.

ఇన్ని సన్మానాలు, వుత్సవాలలో బ్రహ్మాండమైనది, నేత్రోత్సవంచేసింది, ఔనేలమనిపించింది టంగుటూరు కార్యక్రమం. చెంచురామానాయుడుగారు ఇన్ని సంవత్సరాలు ప్రజలవద్ద గుప్తవరుచుకున్న ప్రేమాభిమానాలు ఒక్కసారి చక్రవడ్డీతో చెల్లించారా అనిపించింది. నాయుడుగారికి తోడు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారుకూడావచ్చారు. అందువల్ల ఆ కార్యక్రమం మరింత శోభించింది.

టంగుటూరు కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పేరుతో జరిగింది. సభకుముందు విద్యుత్కాంతులు వెదజల్లే పూలరథంపై ముఖ్యమంత్రి, చెంచురామానాయుడుగార లను ఆశీనులను గావించి, నక్షత్రాలకు మారున్నష్టిగా, నవరత్నాలను ఆకసంలో వెదజల్లినట్లుగా, చెవులు తూట్లువడునట్లుగా, డబ్బు దండుగగునట్లుగా బాణసంచా వేడుకలుచేస్తూ, గొప్పవుత్సవం గావించారు. పూలరథంపై గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి, ఒంగోలు సమితి అధ్యక్షుడు శ్రీ పోతుల చెంచయ్యగారలుకూడా కూర్చున్నారు.

వుత్సవానంతరం సభ జరిగింది. ఈ సభకు అన్నివేలమంది ప్రజలు రావడం అపూర్వ మన్నివేశమని చెప్పక తప్పదు. శ్రీ నారపరెడ్డిగారు అధ్యక్షతవహించారు. అనేకమంది వ్యక్తులు, సంస్థలు మంత్రుల మెడలను పూలమాలలతో వంచివేశారు లిప్పు ఇరిగేషన్ సంబంధంవారు నూళ్ళవస్త్రాలను బహూకరించారు వంటాయతీవక్షంగా శ్రీ పత్తిపాటి వెంకటసుబ్బయ్య, గ్రామ కాంగ్రెస్ వక్షంగా శ్రీ భీమనేని వెంకటనరసయ్య, తాలూకా వ్యవసాయకూలీ కాంగ్రెస్ తరపున శ్రీ ఆరేటి కోటయ్య, మహిళామండలి తరపున శ్రీమతి పమిడి సౌభాగ్యమ్మగారలు సన్మానపత్రాలు సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ నారపరెడ్డి ముఖ్యమంత్రితో తన 25 సంవత్సరాల పరిచయాన్ని, వారి పాలనా సామర్థ్యాన్ని, ప్రజానురాగాన్నిగూర్చి మాట్లాడారు. శ్రీ చెంచురామానాయుడుగారు తనను అంతమనంగా సన్మానించినందుకు కృతజ్ఞత వెల్లడిస్తూ; ఆంధ్రలో రాయలసీమవలె వెనుకబడిన ప్రాంతాలవు ప్రజలను దృష్టిలోవుంచుకొని



గత 22 తేది క్రొత్తమంత్రులిరువురికి సికిందరాబాదులోని హోల్‌సేల్ ధాన్యం, కిరోసిన్ వ్యాపారసంఘాలవారు సన్మానాలు జరిపారు. శ్రీ కామిశెట్టి పుల్లయ్య ఆహూతులకు స్వాగతం చెప్పారు. పై చిత్రంలో ఎడమనుండి వరుసగా: చెంచురామానాయుడు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, టి. వి. రాజులు, వుపన్యసిస్తున్న శాసనసభ్యుడు బి. సి. కొండయ్య.

ముఖ్యమంత్రికనుకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యిచ్చారని, ఓడిదుడుకులులేని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ అతిస్వల్పకాలంలో అత్యంత అభ్యున్నతి నందగలదన్నారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు దేశ రాజకీయ ఆర్థికపరిస్థితులను, ప్రణాళికా విషయాలను నమీక్షించి, నెల్లూరు–గుంటూరు–కర్నూలు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలతో కొత్తజిల్లా ఏర్పడగలదని, అన్ని వనతులు హంగులుగల పట్టణం కొత్తజిల్లాకు కేంద్రం కాగలదని, నరసారావుపేట కొత్తజిల్లా కేంద్రంకాగల దని తానెన్నడూ చెప్పలేదని, కొత్తజిల్లా కేంద్ర నిర్ణయంలో న్యాయం జరుగగల దని వుద్బోధించారు. ఈ మాటలకు ప్రజలు హర్షధ్వానాలు చేశారు ఈ కొత్తజిల్లా నిర్మాణ సమస్యను కొత్తమంత్రి శ్రీ చెంచురామానాయుడు చేపట్టగలరని నుడివారు.

చాత్రి అంజనేయ టుబాకో కంపెనివారు మంత్రుల గౌరవార్థం గొప్పవిందు చేసారు. విందుకు 700 మంది ఆహూతులు

—కొరవ 8-వ పేజీలో

జిల్లాపరిషత్ అధ్యక్షుడు–ఉపాధ్యాయఫెడరేషన్లమధ్య నడుస్తున్న లీగల్ నోటీసులు

నెల్లూరు జి.సి. అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డిగారికి ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సింగరాజురామకృష్ణయ్యగారు 26-7-65 తేదిన పోస్టు లాయర్ నోటీసు యిప్పించారు. దీనిసారీ వరిషత్తు, వందాయతీసమితి వుపాధ్యాయులు బీవర్స్ ఫెడరేషన్‌లో సభ్యులుగాచేరి వ్యవహరిస్తే వారిమీద తీవ్రమైనచర్యలు తీసుకోబడతాయనీ, అలాంటి బీవర్సను వెంటనే తొలిగిస్తామనీ, అట్లా తొలగించమని ప్రభుత్వం అధికారం కూడా యిచ్చివున్నదని జిల్లావరిషత్ అధ్యక్షులైవున్న మీరు తరచు వుపన్యాసాలలో బెదిరింపులమీదనుంచి బహిరంగంగా బెదిరింది వున్నారనీ; కమ్యూనిస్టుల యాజమాన్యం క్రిందనడిచే యీ ఫెడరేషన్ కార్యకలాపాలతో సన్నిహిత సంబంధం కల్గివున్న బీవర్సను అటూ హెడ్‌మాస్టర్లు జి. వి. ఫు వెంటనే తెలియజేయాలనీ బహిరంగంగా పలుసార్లు మీరు అడేశించివున్నారనీ; సింగరాజు రామకృష్ణయ్య చైనా పి ఇం ఎ నీ; అట్లాంటివారి యాజమాన్యం క్రిందవుండే ఫెడరేషన్‌తో కార్యకర్తల వుండడం దేశద్రోహం క్రింద పరిగణించబడుతుందనీ మీరూ, మీ రాజకీయ సహచరుడూ అయిన శ్రీ ఆనం సంజీవరెడ్డి వలుసార్లు బహిరంగంగా వుపన్యాసాలిచ్చి వున్నారనీ; 1952 లో మద్రాసు హైకోర్టువారు–ఉపాధ్యాయసంఘాల్లో సభ్యులుగా చేరేముందు జిల్లాబోర్డు పర్మిషన్ తీసుకోవాలని చొత్తిడి చేయడాన్ని గర్హిస్తూ తీర్పు యిచ్చివుండగనుక శవ్యుడు మీరిట్లా బహిరంగంగా అదేశాలివ్వడం ఒకరకంగా కోర్టును ధిక్కరించిన వారవుతారనీ; బీవర్సు ఫెడరేషన్ కాకీయసంస్థ కాకపోయినవ్వటికీ యిట్లా తరచు మీరు అనంస్థ పైననూ, దాని కార్యకర్తల పైననూ దుమ్మెత్తిపోయడం చట్టవ్యతిరేకమనీ; కనుక మీరు అనవసర ప్రకటనలను వుపసంహరించుకొని క్షమాపణ చెప్పుకోవాలనీ, లేనివక్షంలో మీపైన తగు విధంగా చట్టబద్ధమైనచర్య తీసుకోబడుతుందనీ–ఇట్లా ఈ వత్తరిలో చంద్రశేఖరరెడ్డిగారికి రామకృష్ణయ్యగారు 8 పేజీల నోటీసును యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ నోటీసుకు జి. వి. పక్షంగా శ్రీ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు 27-8-65 తేదిన యీక్రింద విధంగా జవాబునిచ్చారని తెలుస్తున్నది. జవాబునం

—కొరవ 8-వ పేజీలో



* ధరలపట్టీలు ప్రదర్శించకుండడంకాదు
-కావలసింది,సక్రమధరలకుఅమ్మడం
* కోటసమితిలో భవననిరాణకార్యక్రమం
* వీడ్కోలు విందులు-అభినందనసభలు
* సూళ్ళూరుపేటకు డ్రెయినేజి ఆవశ్యకత
-తడలో ముఖ్యమంత్రికి నివేదిక
* విద్యానగర్‌లో కలెక్టరు శ్రావణకుమార్
* పొదుపువుద్యమంలో వుదూరుఆదర్శం

కందుకూరు వార్తలు

సింగరాయకొండవాసులు శ్రీ రామ వెంకటరామయ్య, వల్లా వెంకటేశ్వర్లు, దమ్ముల వెంచయ్యగారలు నరసుల విక్రయ ధర పట్టీలను సక్రమంగా కనపరచలేదని డి. ఎస్. ఓ. దేశరక్షణ నిబంధనలక్రింద మోపిన ఆరోపణంను కందుకూరు జిల్లా మునిసిప్ మేజస్ట్రేటు శ్రీ బి. వి. శేషాద్రులుగారు విచారించి, వై ముగ్గురికీ తలా నూరు రూపాయలు జరిమానాలు విధిస్తూ గత 27 తేది తీర్పుచెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషనారు రెండవ పి. పి. శ్రీ ఎం. డి. హైదర్‌బాషాస్వామి, ముద్దాయిలవక్షంగా ఒంగోలు న్యాయవాది శ్రీ గాదంశెట్టి సత్యనారాయణగారు వాదించారు.

ధరలపట్టీలు ప్రదర్శించారా లేదా అనేదానికంటే, న్యాయమైనధరలపై అమ్ముతున్నారా లేదా అని విచారించే అధికారి వుంది, అక్రమధరలకు అమ్మేవారిపై చర్య తీసుకోగలిగితే అది పార్థకంగావుంటుంది.

* * *

కరేడు - చంద్రశేఖరపురం తపాలు బస్సు గత 29 తేది కరేడునుండివస్తూ ఒక గ్రద్దిని ఢీకొని బోల్తాపడింది. ఒకరిద్దరికి స్వల్పగాయాలుతప్ప, ఇంకేప్రమాదమూలేదట. —మా. వి.

కోటసమితి

కోటసమితిలోని 18 గ్రామాలలో ప్రాథమిక పాఠశాలకు; 13 గ్రామాలలో ప్రయాణికుల వసతిగృహాలకు; 8 గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలకు; 5

ఆచార్యదేవో భవ!

రాష్ట్రపతిజన్మదినం: ఉపాధ్యాయదినం

సెప్టెంబరు 5 వ తేది రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణగారి జన్మదినం. అనాడు వారికి 77 వ వీడు వర్తించి. ప్రసిద్ధ అధ్యాపకుడు, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు, మానవతావాది అయిన శ్రీ రాధాకృష్ణ జన్మదినం ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా దేశమంతటా జరుపబడుతున్నది. ఈసందర్భంలో ఉపాధ్యాయనిధికూడా సేకరించబడుతున్నది. 5 వ తేది నెల్లూరుజిల్లాలోని కొన్నిగ్రామాలలో జరిగిన ఉపాధ్యాయదిన వార్తలను దిగువ యిస్తున్నాము.



ఏడవలూరు: హైస్కూలులో కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జయావహంగా జరిగింది. రాయినికూడా కరగించి రూపవిన్యాసగల శిల్పులు ఉపాధ్యాయులని శ్రీ సుబ్రహ్మణ్యంగారన్నారు. కాలేజి తెనుగు అధ్యాపకుడు శ్రీ కె. వెంకటాచారి మాట్లాడుతూ రాధాకృష్ణ జన్మదినం ఉపాధ్యాయులకు ఆత్మవిమర్శనా దినమని, ఉపాధ్యాయులు తమవిధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, విద్యార్థుల శీలాన్ని పెంపొందించుటకు దీక్షబూనాలని చెప్పారు. ఆటలపోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు శ్రీ పొన్నూరు హరిప్రసాదరెడ్డి బహుమతిప్రదానం గావించారు. హెడ్మాస్టరు శ్రీ ఎ. రాధాకృష్ణారెడ్డి సదస్యులకు ధన్యవాదములు చెప్పారు.

గూడూరు: మునిసిపల్ మిడిల్ స్కూలులో ఉపాధ్యాయదినం జరిగింది. డాక్టరు జి. కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. హెడ్మాస్టరు శ్రీ మహమ్మద్ హసిఫ్, శ్రీ వి. ఎస్. నరసింహంగారలు ఉపాధ్యాయ విధులు, రాధాకృష్ణన్ ప్రతిభావంతమైన జీవితాన్నిగూర్చి ఉపన్యసించారు. ఉపాధ్యాయ నంజేమనిధికి విద్యార్థులు ఎనిమిదిరూపాయలు విరాళమిచ్చారు.

ఎ. ఎస్. పేట: హైస్కూలులో రాష్ట్రపతి జన్మదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మాండమైన సభ జరిగింది. అధ్యాపకత్వాన్నుండి దేశ అధినేత్య స్థానానికి వచ్చిన రాధాకృష్ణ మహోన్నత జీవితాన్నిగూర్చి హెడ్మాస్టరుగారు ఉపన్యసించి, వారునెల్లూరువారని ఆనందంవ్యక్తం జేసారు. స్కూలు విద్యార్థి నాయకుడు బండారు వెంకటరామరెడ్డి ధన్యవాదములు చెప్పారు.

ఉదయగిరి: జి. ప. మహోన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయదిన సభలో హెడ్మాస్టరు శ్రీ బి. ఎస్. నాగేశం, ఆర్.

—కొరవ 11 వ పేజీలో



డాక్టరు కె. చంద్రశేఖరరెడ్డి
ఎం. ఎ., పిహెచ్. డి.

ఖరగ్‌పూర్ ఐ. టి. ఐ. లో పరిశోధన జరిపి, ఉన్నత పరిశోధనల నిమిత్తం అమెరికాలోని మెరీలాండ్ యూనివర్సిటీకి పోయారు.

వీరు మాచర్లవారిపాళెం వాసి శ్రీ కె. అదినారాయణరెడ్డి గారి కుమారులు.

సమితుల అపస్వరాలు

18 మాసాలైనా జీతంలేదు-పోస్టింగూలేదు

ఒక పంచాయతీరాజ్యంలో ఒక బడిపంతులు బ్రతుకు!

పంచాయతీ రాజ్యారణ్యగర్భ రహస్య భేదనాకార్యక్రమాన్ని చేపట్టిన విలేఖరి 'స్వరకారుని' వ్రవేశంతో నెలరోజులక్రితం అవతరించిన యీ కొత్తశీర్షిక మీకు జ్ఞాపకంవుండికదూ! మళ్లీ ఒక వుదంతాన్ని బయటపెడ్తున్నాడు. అయితే ముందుగా మీరొకటి అడగవద్దు- యీ పంచాయతీ సమితిరాజుల అడ్డదుడ్డమైనపాలన వొక్క బడిపంతుళ్లకు సంబంధించినదేనా; ఇంకా ఎన్నిలేవు - గ్రాంట్లు పంచకాలు, లోన్లవిభజనలు, వ్యవసాయపథకాలు, గివసాయ పథకాలు ఎరువులవాటాలు- యిట్టా యిన్ని రంగాలుండగా వొక్క బడిపంతుళ్లనే ఎందుకు యెన్నుకొన్నారు? అని మీరడగవచ్చు. మన పంచాయతీరాజులు బడిపంతుళ్లను నానా కష్టాలుపాలు చేస్తున్నారంటే దాని అర్థం పంచాయతీరాజ్య చిత్రఛాయల్లో మన విద్యావిధానం ఎంత నలక్షణంగా వుంటున్నదనే విషయానికి నూచనగదా! నల్బెల్లు, లోన్లు, గీస్లు అనేవి కొంచెం కష్టపడితే 'బ్లాక్‌మార్కెట్లో'నైనా దొరుకుతాయిగాని 'విద్య' అనే వస్తువు బ్లాక్‌మార్కెట్‌లో దొరికేదిగాదు గనుక విద్యావిధానానికి సంబంధించిన బడిపంతుళ్ల ప్రసక్తి ముఖ్యమైంది గనుక ఆ విషయాలకు శవపరీక్షకుడు ప్రథమతాంబూలం యిస్తాడు.

ఇంతకూ అసలు విషయం-నెల్లూరుజిల్లా లో అనగనగా వొకసమితి. (ఆ సమితిపేరు చెప్పకూడదు. ఈవిషయాల్లో వొకసమితి మంచిది, వొకసమితి చెడ్డది అనే మీమాంసకు

—కొరవ 11వ పేజీలో



★ మున్సిపల్ ఎన్నికలు-నాందీప్రస్తావనలు
★★ కాలేజీల కబుర్లు-వార్తలు, విశేషాలు

ట్రంబోజ్జు లాబీవర్గాల వారితో అవ్వడవ్వడూ సాయంత్రాలవూట మువ్వటించడం నాలో దురలవాటు. ఈ రెండుమాడు సాయంత్రాలూ మా చర్చలు పాకిస్తాన్ వ్యవహారాలపై సాగేవి. పాకిస్తాన్ యేమి చేయనున్నది, పంజాబ్ సిడుగావస్తున్నదే, మనవారు దెబ్బకుదెబ్బగా లాహోర్‌మీద పడక తప్పడంలేదు-అని యిష్టామొచ్చినట్లు బోవడం జరుగుతుండేది. ఇంతలోనే వొక స్థానిక బోదరుడువచ్చి మా వద్ద అగి-వీం మిత్రమా విన్నారా? ఫలానా మున్సిపల్ వార్డులో ఫలానా వుల్లయ్య నామినేషన్ వేశాడట-దీని ప్రభావం యెట్టుంటుందం టారు? అని పావం సీరియస్‌గా ప్రశ్నార్థకంగా మావైపుచూడ్డం ప్రారంభించేవాడు. అంతేగాదు, మమ్మల్ని చనువుగా దబాయించేవాడు-వీమిటయ్యా మీ బెప్పుడూ పాకిస్తాన్ గోడవలేనా, మందు మన గొడవ చూడండయ్యా-అని ఇడ్డుకగిలి మా చర్చలను చిన్నాభిన్నంచేసి చిన్నగా మునిసిపాలిటీ గొడవలమీదకు మళ్లించేవాడు.

షేక్స్‌పియరు చమత్కారుడైన వొక భావుకుని మాట స్మృతిపథంలో మెదిలేది. లాండర్ మహాశయుడు అన్నాడుకదా: When little men cast shadows, it is a sign that the sun is setting." పొరపాటితనంలో మరుగుజ్జుల నీడలు ప్రసరించడమంటే అది తొలి సూర్యాస్తమయానికి చిహ్నం అని ఆరీతిన మాటకు అర్థం. అంటే దీని తాత్పర్యం మున్సిపల్ ఎన్నికల్లోనిల్చి హంగామా చేస్తున్నవారంతా మరుగుజ్జులనికాదు, నిజానికి పిరిలో చాలమంది అజానుబాహులే వున్నారు. నేను చెప్పాలనుకొన్నది నేటి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న జరుగవల్సివస్తున్న తరుణం అట్లాంటిది అని మాత్రమే.

ఎన్నెన్నో శ్రీనగర్‌కూ నెల్లూరుకు బాలాపందల మైళ్లదూరం వుందిగనుక, అదీగాక మనం పుట్టు స్థానికులం గనుక మనం యీ మున్సిపల్ ఎన్నికలను చులకనగా చూడడం మనస్థానికి అవివేకమే అవుతుంది.

మొన్న సోమవారం సాయంత్రం మున్సిపల్ ఆఫీసు ఆవరణ చూసినవారికి యిదే అభిప్రాయం కలుగుతుంది. సినిమా హాళ్లముందు నేలటిక్కట్టుకై జనం క్రోసు కొంటున్నట్లుగా నామినేషన్లు వేయడానికి మున్సిపల్ పిడివాయకులు క్రోసు కున్నారు. పోటీచైతన్యం బాగానే ద్యోతకమైంది. పందల సంఖ్యలో వామినేషన్లు

—కొరవ 11 వ పేజీలో

తడకండ్రిగ పంచాయతి పనులకు

టెండరు నోటీసు

ఇందుమూలముగ తెలియజేయడ మేమనగా:-

తడకండ్రిగ పంచాయతికి సంబంధించిన ఈ క్రింది పనులు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు పెట్టువారు ముందుగా డిపాజిట్టు సదరు గ్రామపంచాయతి కార్యాలయములో సర్పంచ్‌వద్ద చెల్లించి నరియైన రశీదును టెండరుదరఖాస్తుతో అతవరకి సీలుచేసిన టెండర్లు 16-9-65 తేది పగలు 3 గంటల లోపల సదరు పంచాయతి కార్యనిర్వాహణాధికారికి వప్పగించవలెను. అదేరోజు సాయంకాలం 4 గంటలు టెండరుదారుల సమక్షమున సర్పంచ్‌వారిచే తెరువబడును. సీలుచేయని టెండర్లు అంగీకరించబడవు.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	చెల్లించవలసిన డిపాజిట్టు
(1) తడకండ్రిగ పంచాయతి రూరల్ మార్కెట్టు షెడ్డునిర్మించుట	రూ. 1800/-	రూ. 90/-

—పి. రామకృష్ణారెడ్డి - సర్పంచ్.

తడకండ్రిగ గ్రామపంచాయతిఆఫీసు, నూళ్లూరుపేట తా॥, నెల్లూరుజిల్లా.

నెల్లూరు మెరుపులు

విద్యుత్కణు

రూ 501 లు విరాళం

దేశరక్షణనిధికి నెల్లూరు హోటల్ అసోసియేషన్‌వారు రూ 501 లు విరాళం పంపారట. స్వచ్ఛందంగా జిల్లానుండి పంప బడిన మొదటి విరాళం యిది. అందనా కట్టుటకు వీలులేని విలువైన విరాళం. మొత్తంకాదు ముఖ్యం, అందులోని దేశభక్తి ప్రేరణే పరిగణించవలసింది. హోటల్ అసోసియేషన్ కార్యకర్తల పుదిశ్లాతను, పుదాత్తతను, దేశభక్తిని ప్రశంసిస్తూ, వారిని హృదయపూర్వకంగా అభినంది స్తున్నాము.

బాలునిదుర్మరణం

తి. వ. గెస్టుహౌసుకు ఎదురుగావున్న శ్రీ జనార్ధనదయాళ్ శిశుసంరక్షణ కేంద్రంలో వుంటున్న వర్రి వెంకటరమ ణయ్య (అల్లా రెడ్డిపాళెం-ముదివర్తి) 11 ఏండ్ల మొదటిఫారం విద్యార్థి 9 తేది పొద్దులు మిద్దెమీదనుండి ప్రమాదవశాత్తు క్రిందపడి, ఆస్పత్రిలో మరణించాడట.

జీవిత ఖైదు

తనదార్మె చెంచమ్మను హత్య చేసి, అడ్డువచ్చిన కొడుకును గాయపరచాడని ఆత్మకూరుతాలూకా గుడిగుంటవాసి ముక్క రోశయ్యపై మోపబడిన నేరాలను జిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజుగారు విచారించి, హత్యకు జీవితఖైదు, గాయపర చినందుకు రెండేళ్లశిక్ష విధిస్తూ, రెండు శిక్షలూ ఏకకాలమందు అనుభవించవలసి నట్లు ఈరోజు (10 తేది) తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్‌కు ప. ప్రా. శ్రీ సి. శ్రీని వాసులు, ముద్దాయిపక్షంగా శ్రీ ఎస్. రంగ నాథం వాదించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ పీటర్



నెల్లూరు తాలూకా నరుకూరు సోషల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శ్రీ వెముడుగుంట పీటర్, భారత రాష్ట్రపతిచే ఉత్తమ ఉపాధ్యా యుడుగా ఎన్నికైనాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి ఈ గౌరవం పొందిన ఆర్గురిలో శ్రీ పీటర్ ఒకరు. లోగడ శ్రీ ఆకిలి మల్లి కార్జునయ్య, కె. సీతారామరావు (అల్లూరు) గారలు ఈ జాతీయ గౌరవానికి పాత్రు లైనారు.

శ్రీ పీటర్ మోపేగుంటవాసి. 36 సంవ త్సరాలు ఉపాధ్యాయుడుగా మంచిపేరు తెచ్చుకున్నవ్యక్తి. ఈ అపూర్వ పరిగణ నను పొందిన శ్రీ పీటర్‌గారిని అభినంది స్తున్నాము. నెల్లూరుజిల్లా షెడ్యూల్డుకాస్టు ఎంప్లాయీస్ అసోసియేషన్‌వారుకూడా తమవాడైన పీటర్‌కు ఈ గౌరవం లభించి నందుకు గర్విస్తున్నారు; అభినందిస్తు న్నారు.

గూడూరు డాక్టరు

ప్రభుత్వ ఆస్పత్రికి ముఖ్యమంత్రిగారు తిరుగా డాక్టరు భుజగేంద్రరావుగారినే నియ మించారట. ఒకచిన్న డాక్టరు విషయం నిష్కారణంగా, నిర్హేతుకంగా, నిరవరా ధంగా మంత్రిత్వస్థాయికిపోయి, ముఖ్య మంత్రి జోక్యం కల్పించుకోవలసివచ్చిం దంటే విచారం కల్గుతుంది.

నెల్లూరుజిల్లా ప్రథమ

సహకార సమ్మేళనము

సెప్టెంబరు 12, 13 తేదులలో బిట్రగుంటలో

నెల్లూరుజిల్లా ప్రథమ సహకార సమ్మేళనం ఈ నెల 12, 13 తేదులలో బిట్రగుంటలో (స్టేషన్‌సమీపంలో) జరుగును.

సహకార సంఘాల ద్వారా పరపతి సౌకర్యములను కలిగించుటయేగాక, పరపతితో మార్కెటింగును సమన్వయపరచు విషయమై సదస్సులో విపుల ముగా చర్చించబడును. నెల్లూరుజిల్లాలో సహకార సంఘములకు కలుగు చున్న యిబ్బందులను తొలగించవలసినదిగా కోరుతూ తీర్మానించి ప్రభుత్వానికి పంపబడును.

సహకారోద్యమ శ్రేయోభిలాషులందరు తప్పక విచ్చేయ ప్రార్థన.

— కార్యక్రమం —

12-9-65 సా॥ 4 గం॥కు పతాకావిష్కరణ: శ్రీ పవ్వేటి విశ్వనాథరావు.
సభాధ్యక్షులు: శ్రీ ఆర్. దశరథరామరెడ్డి, M.L.A.
ప్రారంభకులు: శ్రీ కమలాకరరావు (నెల్లూరు) కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డెవలప్‌మెంటు ఆఫీసర్.
ఉపన్యాసకులు: శ్రీ ఆనం సంజీవరెడ్డి, M.L.A.
శ్రీ వావిళాల గోపాలకృష్ణయ్య M.L.A.

13-9-65 ఉ॥ 9 గం॥కు ప్రారంభకులు: శ్రీ కురుగంటి తిరుపతిరెడ్డి. (జిల్లా మార్కెటింగు సొసైటీ మేనేజరు.)
ఉపన్యాసకులు: శ్రీ తెన్నేటి విశ్వనాథం, M.L.A.
శ్రీ పి. ఎస్. గురవారెడ్డి. (తిరుపతి మునిసిపల్ ఛైర్మన్.)

ప్రతినిధి రుసుము చెల్లించి, ప్రతినిధికార్డు తీసుకోవలెను.
ప్రతినిధులకు భోజన నివాసవసతులు ఏర్పాటుచేయబడును.

—ఆహ్వాన సంఘము.

మునిసిపల్ ఎన్నికలు

(మొందటి పేజీ తరువ)

గతవారం అనుకున్నాము. నామినేషన్లు చూస్తే ఆ అభిప్రాయం సరైనదికాదని పిస్తుంది. అందుకని ఈ వారమూ విచా రించాము. ఒక అభిప్రాయానికి వచ్చింది నిజమే; 8, 12, 21 వార్డులకు సంబం ధించి అభ్యర్థుల విషయంలో వివాదం వుంది, వాటినికూడా పరిష్కరించుకొని, పరస్పర పోటీలు నివారించుకుంటాం అన్నాడు లెఫ్ట్ కమ్యూనిస్టు నాయకుడు. అధికారపార్టీకి వ్యతిరేకులైన యితరులతో ఏమైనా ఒప్పందం జరిగిందా అనిప్రశ్నిస్తే, సాధ్యమైనంతవరకు బహుముఖపోటీలు నివారించి, అధికారపార్టీని ముఖాముఖి ఢీకొనాలనేదే మా సంకల్పం అన్నాడు ఆ నాయకుడు. దాదాపు అన్ని సీట్లకు నామినేషన్లువేసి కూర్చొని, యిక యితరు లతో ఒప్పందమేమిటని అడిగితే, మంది అభ్యర్థి ఎక్కడుంటాడో అక్కడంతా మేము వుపసంహరించుకుంటాం; గడువు దాటిపోయినాసరే, ఆ విధంగా మేము ప్రచారంచేసి, ఓట్లు వేయిస్తాం అన్నాడు ఆ నాయకుడు. ఈ పరిశీలకుడు గమ నించినంతవరకు లెఫ్టుకమ్యూనిస్టులు ఇన్ని వార్డులకు నామినేషన్లు వేయుటకుకారణం-అధికారవర్గ ఒత్తిడితో, ఆఖరుక్షణంలో ఎవరైనా వుపసంహరించుకొని, వారికి ఎదురులేకుండా చేస్తారేమోనని, ముందు జాగ్రత్తగా యింతమంది వేసినట్లున్నారు! లేకుంటే అనంతరామయ్య వార్డులోకూడా వీరు తమ అభ్యర్థిచేత నామినేషన్ వేయించవల్సిన అవసరమేముంది?

రైట్ కమ్యూనిస్టులు 14 మంది మాత్రమే వేశారు. ఇందులో ఒకటి రెండు గార్డు నామినేషన్లుకూడా వున్నాయి. వీరు తమ శక్తిని, బలాన్ని ఎరిగి వేసినట్లు న్నారు. ఈసారి ఎందువల్లనో అనంత రామయ్యగారు వీరి పార్టీకి మునిసిపల్ ఎన్నికలలో నాయకత్వం వహించడం లేదు. నాయకత్వం వహించక పోవడమే కాదు, ప్రముఖపాత్ర వహిస్తున్నట్లుకూడా లేదు. నామినేషన్ బలవంతంగా వేశా రంటున్నారు. పాపం! కోర్టులు, కక్షదార్లు వారికి వూపిరి సలుపనిస్తేనా!

ఇంకోవిశేషం-ముగ్గురు పాత్రికేయులు నామినేషన్లు దాఖలుచేసినవారిలోవున్నారు: ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్టరు శ్రీనలమో లు గోపాలకృష్ణయ్య; నెల్లూరున్యూస్ ఎడి టరు శ్రీ యిస్మాయిల్ (ఈయన ఒకటికి నాలుగుచోట్ల వేశాడు); కంచు కాగడా సంపాదకుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి కలాన్ని వీడి ఎన్నికల కదనరంగంలో వద్దారు.

తిరుగుబాటు అధికారపక్షీయులు న్నారు. వీరందరూ యిప్పటివరకు వొక వర్గంగా వ్యవహరిస్తున్నట్లులేదు. స్వతం త్రులూ చాలమందివున్నారు. వీరిలో ఎంత మంది వుపసంహరించుకుంటారో, ఎంత మందినిలుస్తారో చెప్పలేము. అధికారపక్షం వున్నంతవరకు ఐక్యంగావుంది. దీనికి ఏక నాయకత్వమున్నది. అనుచరవర్గమున్నది. ఆర్థికస్థోమతకూడా వుండవచ్చు. ఈ లక్ష ణాలు ప్రతిపక్షాలలో యీనాటివరకులేవు. ఎవరికివారుగా ఆయా వార్డులలో పోటీ పెట్టుకొని నిల్చి గెల్చివచ్చినతర్వాత కూడి కలు-చీలికలు వుంటుంటాయి. మునిసి పాలిటీలలో, పంచాయతీలలో ఆశయాలు, ఎన్నిక ప్రణాళికలు, వాగ్దానాలు ఏమీ వుండవు. పోటీలంతా వ్యక్తిగతంగా వుంటాయి. మూకమీద, మూకమీద ఆధార పడివుంటాయి. మార్పులకు అన్వదంగా వుంటాయి అందువల్ల వర్గాలవరంగా, పార్టీలవరంగా బలాబలాలనుగూర్చి చెప్ప డము, అంచనా వేయడం అనవసర ప్రయాస, అవాంఛనీయమైన నిష్ఠూరం. అందువల్ల ఆ విషయాన్ని వదిలేసి, నామి నేషన్లువేసిన వ్యక్తులపేర్లను వార్డులవారీగా యిస్తాము-

అభ్యర్థులపేర్లకు బ్రాకెట్లలో వుపయో గించిన సంకేత పదాల వివరణ: అ.వ.- (అధికారవర్గం-అంటే ఆనంవారి వర్గం. వీరు తమవర్గానికి ప్రజాపక్షమని పేరు పెట్టుకొన్నారట. ఏ పక్షమైనా ప్రజల కొరకుగాక, మరి దేనికొరకైనా వుంటుందా ఏమిటి?); లె. క.-లెఫ్టు కమ్యూనిస్టు; రై. క.-రైట్ కమ్యూనిస్టు; జ. సం.-జన సంఘం.

1 వ వార్డు

బతా వెంకటసుబ్బయ్య (అ. వ.), గండవరం సేతురామరెడ్డి (రై. క.), వరి సేటి రమణయ్య, మహమ్మద్ అబ్దుల్ అజీజ్ (లె. క.).

2 వ వార్డు

కొలవల్లి సుబ్రహ్మణ్యం (అ. వ.), ముక్కంటి బుక్కరాజు (రై. క.), వడ్డి హనుమంతరావు (రై. క.), కొత్త వెంకట కృష్ణయ్య.

3 వ వార్డు

బండి వెంకటరమణారెడ్డి (అ. వ.), చివుకుల వెంకటేశ్వర్లు (రై క.), గాజుల పల్లి ఆదిశేషశర్మ (జ. సం.), నార్ల సుబ్బ రాయుడు.

4 వ వార్డు

దొంతంశెట్టి కన్నయ్య (అ. వ.) శీతాళం కృష్ణయ్య (రై. క.), శీతాళం జయమ్మ (రై. క.), రామిశెట్టి వెంకట సుబ్బయ్య, బశెట్టి హనుమంతరావు (జ. సం.)

5 వ వార్డు

నలమోలు గోపాలకృష్ణయ్య (అ. వ.), ఇప్పరపల్లి దశరథరామయ్య (లె. క.), డాకవరం బుజ్జయ్య, రాత్రికింద అచ్చయ్య, లక్కా ఆదిశేషయ్య, సోమిశెట్టి చినవెంకట సుబ్బయ్య.

6 వ వార్డు (స్త్రీల రిజర్వుడు)

ఎలిశెట్టి సుబ్బరాయులు (అ. వ.), దొంతంశెట్టి సుశీలమ్మ (అ. వ.), పోలి శెట్టి వెంకటరామయ్య (లె. క.), వంతెన పల్లి రమణమ్మ (లె. క.), వంతెనపల్లి మాలకొండారెడ్డి (లె. క.), నాతా వెంకట శేషయ్య (జ. స.), నాతా పుల్లయ్య, మద్దుల పద్మావతమ్మ, మద్దాళి లక్ష్మీనర సింహం. కంచెర్ల సుబ్రహ్మణ్యం (వీరి నామినేషన్ కొట్టివేయబడింది.)

7 వ వార్డు

పూనాటి మాలకొండయ్య (అ. వ.), పత్తిపాటి వెంగయ్య, పోలిశెట్టి వెంకట రామయ్య (లె. క.), వంతెనపల్లి మాల కొండారెడ్డి (లె. క.).

8 వ వార్డు

నవకోటి శామ్యూల్ (అ. వ.), తేరే రాయప్ప (రై. క.), మల్లవు అర్లప్ప (లె. క.), తేరే అన్నమ్మ, గాజులపల్లి జ్ఞానప్రకాశం.

9 వ వార్డు

మహమ్మద్ హైదర్‌సాహెబు (అ.వ.), మరదాని అచ్చయ్య (లె. క.), మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ (లె. క), వులి రాఘవులు, షేక్ గులాం దస్తగిరి.

10 వ వార్డు

వేగూరు వెంకటప్పయ్య (అ. వ.), మరదాని అచ్చయ్య (లె. క.), వేలూరు కేశవరావు (లె. క.), మాడభూషి గోపాలాచార్యులు (జ. సం.), షేక్ బాబు సాహెబు.

11 వ వార్డు (గిరిజన రిజర్వుడు)

వాకిచర్ల పీరయ్య (అ. వ.), వలం వర్ల రాఘవులు (లె. క.), వాడా దశరథ రామయ్య (లె. క.), డాకవరం గురు నాథం, అరుదూరి వెంకటేశ్వర్లు, ఇట్టా సుబ్బరత్నం, కూరపాటి సుబ్రహ్మణ్యం, కోకా గోవిందరావు, చిన్నబోయిన రాఘ వులు, చెరుకూరు శంకరయ్య (లె. క.- ఇతని నామినేషన్ కొట్టివేయబడింది), వులి వెంకటప్పయ్య, పోదుకూరు శ్రీనివా సులు, కప్పిర సుబ్బయ్య.

12 వ వార్డు (గిరిజన రిజర్వుడు)

పేరూరు లక్ష్మణగుప్త (అ. వ.), దేవర కొండ వెంకయ్య (రై. క.), వరుదూరు రామకోటయ్య (రై. క.), మానిగుంట రామచంద్రయ్య (రై. క.), నోముల నారా యణ (లె. క.), అంబూరు శేషయ్య, కొర్లగుంట రమణయ్య, సయ్యద్ మహ మ్మద్ షరాఫ్.

13 వ వార్డు (హరిజన రిజర్వుడు)

రాయపు పెదవెంగయ్య (అ. వ.), ఇంగిలాల రంగయ్య (అ వ.), తేరే రాయప్ప (రై. క.), స్వర్ణ వేమయ్య (రై. క.), బందెల జోసెఫ్ (లె. క.), ఎద్దు ఆదెయ్య (లె. క.), రాయపూడి దేవదానం, ఇంగిలాల చినరంగయ్య, దారా ఐజాక్.

14 వ వార్డు

డాక్టరు జొన్నలగడ్డ ఈశ్వరయ్య (అ వ) నల్లబంటు కాంతారావు (లె. క.).

15 వ వార్డు

ఆనం వెంకటరెడ్డి (అ. వ.), మొలప త్తూరు మన్నారు కృష్ణమూర్తి (లె. క.), ఎం. డి. ఇస్మాయిల్.

16 వ వార్డు

వేలూరు ఆదిశేషయ్య (అ. వ.), వేలూరు సుబ్బరాయుడు, పందిలి పల్లి వెంకటరెడ్డి (లె. క.), వాసిలి కందస్వామి ఆచారి (లె. క).

17 వ వార్డు

కందికట్టు మారుతీప్రసాద్ (అ. వ.), గుండాల వెంకటసుబ్బారెడ్డి, కప్పిర సుబ్బయ్య, తంబాపూరు రమణయ్య, పరి టాల వెంకట వరదయ్య (జ. సం.).

18 వ వార్డు

సులాం మహమ్మద్ (లె. క.), మహ మ్మద్ అహమ్మద్‌బాషా, సయ్యద్ మసు ఉద్దీన్ అహమ్మద్.

—తరువ 7 వ పేజీలో

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు

అంకెలు-లెక్కలు

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కొన్ని లెక్కలు, అం కెలు-

వార్డుల సంఖ్య: 23, సీట్లు: 36, పోలింగ్ బూతులు: 75, దాఖ లైన నామినేషన్ పత్రాలు: 282, నామినేషన్‌వేసిన అభ్యర్థులు: 154, ధరావత్తు రూపేణా మున్సిపల్ ఖజానాలోపడినసొమ్ము: (నామినే షన్‌కు 50 రూ/- హరిజన, గిరిజన నామినేషన్‌కు 25 రూ.ల చొప్పున) రు: 7000 దాటింది. ఇదిగాక మున్సిపల్‌ఖజానాకువచ్చినరాబడి-ఎన్నికలకు నిల్చిన అభ్యర్థులు సామాన్యులా? చాలామంది సంవ త్సరాల పర్యంతరం ఇంటిపన్నులు, కుళాయిపన్నులు, సైకిల్‌పన్నులు కట్టకుండా గడపినవారుకదా, నామినేషన్లకుముందు కలకెలును కొని యీ బకాయి పన్నులంతా చెల్లించారుగనుక, యివన్నీ కలుపు కుంటే మరికొన్నివేలుజమవచ్చింది. ఎలక్షన్ జరగకపోయినా యీ జమలుమాత్రం వచ్చాయి మున్సి పాల్టీకి. ఇక ఎన్నికల ఖర్చు అంటారా! అది తప్పదుకదా.

మునిసిపల్ ఎన్నికలు

(6 వ పేజీ తొరవ)

19 వ వార్డు

వుట్లా బలరామరెడ్డి (అ వ.), వవ్వేటి విమల (అ. వ.), రేటాం లక్ష్మినరసింహారెడ్డి (విరి నామినేషన్ కొట్టివేయబడింది), పూర్ణటి వెంకటసుబ్బమ్మ.

20 వ వార్డు

కనుపర్తి లక్ష్మీనారాయణరావు(అ వ.), వుప్పులపల్లి రాజ్యలక్ష్మి (రై. క.), దివుకుల వెంకటనరసింహం (రై. క.), మన్నెం శ్రీనివాసులురెడ్డి (అ. నం.)

21 వ వార్డు (గిరిజన రిజర్వుడు)

చుండి వెంకటసుబ్బారెడ్డి (అ. వ.), వఝా సుబ్రహ్మణ్యం (అ. వ.), దివుకుల వెంకటనరసింహం (రై. క.), తంబి వెంకయ్య (రై. క.), చలంచర్ల రామవులు (రై. క.), కనుమళ్ల వెంకటసుబ్బరామయ్య (రై. క.), వంశీరు వెంకటకృష్ణారెడ్డి, బొండా వించయ్య (రై. క.)

22 వ వార్డు

కూనం వెంకటసుబ్బారెడ్డి (అ. వ.), వి. వి. సుబ్బారెడ్డి, రవలకూరు శేషారెడ్డి.

23 వ వార్డు

సు ం కు రంగనాయకమ్మ (అ వ.), టూబగుంట జయప్రకరావు (అ. నం.), కనుమర్లపూడి వెంకటేశ్వర్లు, మహమ్మద్ అబ్దుల్ రవూఫ్, మహమ్మద్ ఇస్మాయిల్, షేక్ బాదర్ మొహిద్దీన్, ఎన్. బాలాజీ సింగ్.

24 వ వార్డు

మహమ్మద్ ఇబ్రహీం సాహెబు, మహమ్మద్ యిస్మాయిల్, వేలమూరి శ్రీనివాసులురెడ్డి (రై. క.), న య్యా ద్ బషీర్ అహమ్మద్.

25 వ వార్డు

అబ్దుల్లా, గులాం నబీదర్ సాహెబు, మహమ్మద్ ఖాసిం (రై. క.), మహమ్మద్ కాజా అలి, షేక్ మహబూబ్ సాహేబ్, సయ్యద్ అబ్దుల్ హక్.

26 వ వార్డు

పసువులేటి వెంకటరమణయ్య (అ.వ.) ఆరంబాకం రాజసింహ, వలమల శేషయ్య (రై. క.), దిత్తాతూరు చం ద్ర య్య, తుమ్మల వెంకటరామరెడ్డి, బోలు నారాయణరావు.

27 వ వార్డు

సయ్యద్ అబ్దుల్ ఖాదర్ (అ. వ.), జోలియం కొళందవేలు, షేక్ రహంతుల్లా (రై.క.), అరిగల సుబ్బరామయ్య (రై.క.)

28 వ వార్డు

గూడూరు మందరరామరెడ్డి (అ. వ.), అరిగల నారాయణ (రై. క.), మల్లెంబాక రమణయ్య.

29 వ వార్డు (హరిజన రిజర్వుడు)

పేనుగ వట్టారిరామారెడ్డి (అ. వ.), గంటా అవులయ్య (అ. వ.), వేములపాటి అనంతరామయ్య (రై. క.), భీమగుంట పాపయ్య (రై. క.) వలమల శేషయ్య (రై. క.), వల్లాల పోలయ్య

——

గూడూరు

గూడూరులో 20 స్థానాలకు (15 వార్డులు) 155 నా మి నే ష న్ పత్రాలు దాఖలు చేయబడినవి. అంటే 36 స్థానాలకు 154 నామినేషన్లు వేయబడిన నెల్లూరుకంటే, గూ డూ రు లో పోటీల తీవ్రత ఎక్కువేనన్నమాట. 155 లో నాలుగు పత్రాలు స్క్రూటినీలో చెల్లకుండా పోయినవి. మిగిలో ఒకటి అడ్వొకేటు శ్రీ మొగిలి లీలామోహన్‌గారిది. (8, 9 వార్డులు) మరొకరెండు – పొన్నలూరు కోటారెడ్డిగారి కుమారుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి, శ్రీ వసువులేటి సిద్దయ్యనాయుడు గారి కుమారుడు రామయ్యనాయుడుగారిది (12 వ వార్డు). ఇం కొకటి శ్రీమతి వేవ కొమ్మ వద్మావతమ్మగారిది. (2వ వార్డు). మిగిలిన 151 పత్రాలు నక్రమంగావున్నట్లు ప్రకటించబడినవి.

పాతకొన్నిబల్లలో 11 మంది ఇప్పుడు పోటీకి నిలుస్తున్నారు. ఇందులో 3 మంది కోటారెడ్డి అభ్యర్థులట. 5 మంది పాత వాళ్లు ఎన్నికలకు దూరమైనారు. తానవ మండలి నభ్యుడు శ్రీ వై. సి. రంగారెడ్డి మునిసిపల్ కొన్నిలపు అభ్యర్థికావడం ఒక విశేషం.

ఎన్నికలలో ము ఖ్యం గా రెండు వర్గాలు పోటీలోవున్నవి. పొన్న లూరు కోటారెడ్డిగారివర్గం 16 స్థా నా ల కు, సిద్దయ్యనాయుడువర్గం 20 స్థానాలకు, జననసంఘం 8 సీట్లకు, కమ్యూనిస్టుపార్టీ 4 సీట్లకు పోటీచేస్తున్నవి. ఇం దులో ఒక విశేషముంది– కమ్యూనిస్టు అభ్యర్థులున్న 10, 11 వార్డులలో (రిజర్వ్‌డ్ సీట్లు) నాలుగు స్థా నా ల కు కోటారెడ్డివర్గం అభ్యర్థులను నిర్ణయించలేదు. అంటే పిరియవుమధ్య పొందంవున్నదన్నమాట. ఇక సిద్దయ్య నాయుడువర్గం–వ్యతంత్రపార్టీకలసి అన్ని స్థానాలకు అభ్యర్థులనునిల్చారు. ఇందులో పదకొండుమంది నాయుడుగారివర్గీయులు, తొమ్మిదిమంది వ్యతంత్రపార్టీయులునని తెలుస్తున్నది.

ఎన్నికలు ప్రస్తుతానికి నిల్చిపోయాయి కాబట్టి కాంగ్రెసువర్గాలలో నమైక్యత కు అవకాశమేమైనావుంటుందాఅని ఆశించడం సహజం. కాని మేము గ్రహించినంత వరకు అలాంటిమార్పేమి వుండేట్లులేదు. సిద్దయ్యనాయుడుగారినిర్ణయం తుది నిర్ణయముగానే కనబడుతుంది. వారి ఈ దృఢ తరవైఖరికి, వారిదృష్టిలో, కారణాలుకూడా బలమైనవిగానే కనవడుతవి. ఎక్కడెక్కడో, ఏవేవో సద్దుబాటుచేసే శ్రీ వి. సి., అత్యంతముఖ్యమైన గూడూరు విషయంలో ఎం దు వ ల్ల మౌక్యం పెట్టుకోలేకపోతున్నాడు?

ఇక అ రాజకీయాలు పోసీండి. ఆయా వార్డులకువేసిన అభ్యర్థుల పేర్లు,వారి వర్గాలు తెలుసుకుందాం. కో. వ. అంటే – కోటా రెడ్డిగారి వ ర్గ మ ని; సి. వ. అంటే– సిద్దయ్యనాయుడుగారి వర్గమని; జ. నం. అంటే–జననసంఘమని; క. పా. అంటే– కమ్యూనిస్టుపార్టీ అని; గా. అంటే–గార్డు నామినేషనని గమనించండి—

అభ్యర్థుల వివరం

1 వ వార్డు (స్త్రీ రిజర్వుడు)

తాడివర్తి వెంకటశేషయ్య (కో. వ.), ముమ్మడి సుబ్బయ్య (సి. వ.), తిరువన పాటి రామమూర్తి (అ. నం.), ముమ్మడి రామయ్య (గా.); వదిరెడ్డి రత్నమ్మ (కో.వ.), యదనవర్తి సుబ్బమ్మ(సి.వ.), కట్టా సుబ్బమ్మ (గా.), దేగవూడి యానా దమ్మ (గా.).

2 వ వార్డు (స్త్రీ రిజర్వుడు)

పొన్నలూరు కోటారెడ్డి (కో. వ.), షేక్ అబ్దుల్‌లతీఫ్ (కో. వ), వసు వు లేటి సిద్దయ్యనాయుడు (సి. వ.), కొమ్మన రామవయ్య (సి. వ.), బై. సి. రంగారెడ్డి ఎం. ఎల్. సి. (జ. నం), ఎస్. ఎం. ఉస్మాన్ (గా), సరహరి శ్రీహరిరావు (గా); ఎస్. శారదాంబ (కో. వ), అల్లం సిద్దమ్మ (సి. వ), వేపకొమ్మ వద్మావతమ్మ (జ. నం. –ఈమె నామినేషన్ కొట్టివేయ బడింది), కె. కృష్ణవేణమ్మ (గా), ఎ. రంగనాయకమ్మ (గా).

3 వ వార్డు

ఆలపాక వెంకటరమణయ్య (కో. వ), షేక్ హజీరహింతుల్లా (సి. వ), మొగిలి లీలామోహన్ (సి. వ.) విరి నామినేషన్ కొట్టివేయబడింది), ది. వెంకటకృష్ణయ్య (గా), పోమరాజావల్లి వెంకటరమణయ్య నాయుడు.

4 వ వార్డు

మహమ్మద్ గౌసుమోహిద్దీన్ (కో.వ), షేక్ గౌసుమొహిద్దీన్ (సి. వ), పి. ఎస్. పార్థసారథి (జ. నం), ఓదూరు వాషిం సాహెబు (గా), షేక్ దస్తగిరిసాహెబు (గా).

5 వ వార్డు

బొమ్మిరెడ్డి రమణారెడ్డి (కో. వ.), మనుబోలు రాజగోపాలురెడ్డి (సి. వ.), వుద్దా రాజకృష్ణారెడ్డి (జ. నం.),చాంద్ర యానాదిరెడ్డి (గా.), దుప్పూరు సీతరామ రెడ్డి (గా.).

6 వ వార్డు

అవుల కొండయ్య (కో. వ), గూడూరు కృష్ణయ్య (సి. వ), తూపిలి సుబ్బరామయ్య (జ. నం), కో డూరు సుందరరామరెడ్డి (గా), వల్లటూరు రంగయ్యనాయుడు(గా).

7 వ వార్డు

గుండాల కృ ష్ణ య్య (కో. వ.), అప్పలరెడ్డి వేణుగోపాలరావు (సి. వ.), తుమ్మూరు లక్ష్మయ్య (జ. నం.), వాకాటి సుబ్బరామరెడ్డి,గుండాల రమణయ్య(గా.).

8 వ వార్డు

సిద్దారెడ్డి వెంకట నాగేంద్రరెడ్డి (కో. వ.), పోకల వేణయ్య (సి. వ.), దావేవల్లి నాగేశ్వరరావు (గా.), గూడూరు శంకరరెడ్డి (గా.), జమళ్ల జయరామయ్య (గా.).

9 వ వార్డు

మాగుంట రంగారెడ్డి (కో.వ), వాకాటి భానకిరామరెడ్డి (సి.వ), కోడూరు సుబ్బ రామరెడ్డి (గా), మొగిలి లీలామోహన్ (విరి నామినేషన్ కొట్టివేయబడింది)

10 వ వార్డు (హరిజన రిజర్వుడు)

వాకాటి రమణారెడ్డి (సి. వ), పోలి పాటి మస్తానయ్య (సి. వ.), సి. సి. సుబ్బయ్య (క. పా), బిట్టేటి వెంగయ్య (క.పా.), సాదంరామానుజులు(క.పా.), పాలి మునుస్వామి, షేక్ గౌసుబాషా, వుచ్చలవల్లి మస్తానయ్య, షేక్ అబ్దుల్ ఖుద్దూస్, పఠాన్ రహంతుల్లాఖాన్, చుట్టు భానకిరామయ్య.

11 వ వార్డు (హరిజన రిజర్వుడు)

నాసిన శేషయ్య (సి. వ), అల్లం పెంచ లయ్య (సి. వ), అయితా రమణయ్య (క. పా.), బిట్టేటి చంగయ్య (క. పా.), సాదం రామానుజులు, కె. పాల్‌రాజు, అల్లంరత్నయ్య, అరుముళ్లసిద్దయ్య, అరవ చినబోదయ్య, దింతల వెంచురామయ్య, షేక్ గౌసుబాషా, అయితా బలరామయ్య.

12 వ వార్డు

పొన్నలూరు కోటారెడ్డి (కో. వ.), వసువులేటి సిద్దయ్యనాయుడు (సి. వ.), పొన్నలూరు శ్రీనివాసులు రెడ్డి (కొట్టివేయ బడింది), వసువులేటి రామయ్యనాయుడు (కొట్టివేయబడింది).

13 వ వార్డు

మనుబోలు రమణయ్య (కో. వ.), డాక్టరు సుంకర రామచంద్రరావు(సి.వ.), చల్లా వేణుగోపాలరెడ్డి, కె. చంద్రశేఖర రెడ్డి (గా.), కాటంరెడ్డి దశరథరామరెడ్డి (గా.).

14 వ వార్డు

సిద్దారెడ్డి వెంకటరామరెడ్డి (కో. వ.), వసువులేటి రామకృష్ణయ్య (సి. వ.), బండి వేణుగోపాలరెడ్డి (గా.), వసువులేటి గోపాలయ్య (గా.).

15 వ వార్డు (గిరిజన రిజర్వుడు)

నర్వేవల్లి రా మా రా వు (కో. వ.), సూరిశెట్టి కృష్ణయ్య (సి. వ.), బై. సి. రంగారెడ్డి (జ. నం.), దొడ్డ సుందరరామ రెడ్డి (గా.), గునుపాటి మల్లారెడ్డి (గా.), దింతలపూడి చంద్రయ్య (కో. వ.), కల్లు రామవయ్య (సి. వ.), గాలి వెంకట సుబ్బయ్య, తుపాకుల సుబ్బయ్య(జ.నం.)

——

కడపటివార్త

ఉపసంహరణలు

ఈరోజు నెల్లూరులో మొత్తం 34 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు–

1వ వార్డు: మహమ్మద్ అబ్దుల్ అజీజ్, వంశేటి రమణమ్మ, 2: ముర్కంటి బుర్క రాజు, కొత్త వెంకటకృష్ణయ్య, 3: నార్ల సుబ్బరాయుడు, 4: కేశాళం దయమ్మ, కామిశెట్టి వెంకటసుబ్బయ్య, 5: రాతికింద అచ్చయ్య, లక్కా అదిశేషయ్య, 6: పోలిశెట్టి వెంకటరామయ్య, నాతావుల్లయ్య, మద్దాలి లక్ష్మినరసింహం, 7: వత్తిపాటి వెంగయ్య, వంతెనవల్లి మూలకొండారెడ్డి, 8: రేకే రాయవ్వ, 9: మరదాని అచ్చయ్య, 10 వేలూరు కేశవరావు, 11: కప్పిర సుబ్బయ్య, చిన్నబోయిన రాఘవులు, 12: నోముల నారాయణ, మానిగుంట రామ చంద్రయ్య, 13: వ్వన్న వేమయ్య, ఇంగిలాల చినరంగయ్య, దారా ఐజక్, 14: వందిరి వల్లి వెంకటరెడ్డి, 19 పూర్టిటి వెంకట సుబ్బమ్మ, 21: తంబి వెంకయ్య, చలం చర్ల రామవులు, వంశీరు వెంకటకృష్ణా రెడ్డి,22:కలవకూరు శేషారెడ్డి, 26: పోలు వారాయణరావు, 27: అరిగెల సుబ్బరా మయ్య, 28: మల్లెంబాకరమణయ్య, 29: వలమల శేషయ్య.

——

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ తొరవ)

అమృతసర్‌లోలాగా ఫిరోజ్‌పూర్ పొర ప్రాంతాల్లో పాక్ విమానాలు బాంబులు వేయగా 11 మంది భారతీయులు మరణిం చారు, ఆస్తినష్టంకూడా నంభవించింది. జమ్ముదగ్గర పాక్ జబ్‌దాడుల్లో ముగ్గురు మరణించారు.

రాజస్థాన్ వైపునుంచికూడా భా ర త్ సేనలు పా కిస్తా న్‌లో ప్రవేశిస్తున్నట్లు వార్తలువస్తున్నాయి. కచ్-సింధు రూటా గంలో ముందుకువెళ్లి హైద్రాబాద్(సింధు) నదివంగా పాకిస్తాన్‌కుచెందిన గాద్రావట్ట ణాన్ని వశంచేసుకున్నాయి. గాద్రాకోడ్డుకు అరుమైళ్ళ దూరంలో గాద్రా వ ట్ట ణం (వచ్చేమ పాకిస్తాన్‌లో) వుంది. గాద్రా రోడ్డు భారత్ – పాక్ సరిహద్దులో రాజ స్థాన్‌వైపు చివరి రైలుకేంద్రం.

జామనగర్‌కు పశ్చిమంగా కచ్ సరి హద్దునవున్న ద్వారకరేవుపై పాక్ నౌకా దళం దా డి చే సి ం ది. మిలిటరీదృష్ట్యా చెప్పుకోదగిన నష్టమేమి సంభవించలేదు. పౌరజీవితనంబంధంగా ఆస్తినష్టం సంభ వించింది. వదాతి, వైమానిక, పారాట్రూప్ దళాలను రంగంలోకిదింపిన పా కిస్తా న్ ఇప్పుడు మూడవదైన నౌకాశాఖకూడా విస్తరించివదన్నమాట.

లాహోర్‌రంగంలో భారత వైమానిక దళంవారు 23 బాంబులతోవెళ్లే పాకిస్తాన్ రైలుపై దాడులుచేసి ధ్వంసంచేశారు.

గత ఈ నాలుగైదురోజుల్లో పాకిస్తాన్ 23 విమానాలు (ఇం దు లో నాలుగు సూపర్‌సానిక్ జెట్లు), 114 ట్యాంకులు, 14 శతఘ్నులు, 2 వాయువిధ్వంసకశకటాలు, 50 శకటాలుదాక ధ్వంసమైనాయి. ఒక రకంగా యిది వివరీత నష్టమే. మాననష్టం దీనికన్నా చాలన్వల్పమే.

మనకు విమి నష్టం సంభవించలేదు అనికాదు,మనవి ఎనిమిదిదాకవిమానాలు, ఐదారు ట్యాంకులు ధ్వంసమైపోయాయి. శ్రీనగర్ విమానాశ్రయంపై పాక్ విమా నాలు దా డి చే సి న నాడు ఒక భారత్ డకోటా, నమితి విమానంలకటి నాశనమై పోయాయి. మొత్తంమీద అన్నిరంగాలలో భారతసేనలదే పై చే యి గా వుంటున్నది, అశాభోరకంగా వుంటున్నది.

——

మా గా ణి భూ మి అమ్మబడును

కోవూరు తాలూకా, దువ్వూరు దెరువులో, తరుణవాయిగ్రామ పట్టా నె. 279, సర్వేనెంబర్లు 504/4, 505/1, 506, 507/3 లలోని యె 5-01 సెంట్లు మాగాణి భూమి అమ్మబడును. వివరములకు:-

టి. వెంకటసుబ్బయ్య,
ఇంటకంటాక్టు ఆడిటరు,
పొగతోట—నెల్లూరు

పెద్దాపురం డి॥ము॥ కోర్టులో

I. A. No. 611 of 1965.

O. S. No. 22 of 1964.

చందలాడ బుల్లెమ్మ —పిటీషనరు.

(1) నుంకర పెదఅప్పన్న (2)యీ. సీతన్న (3) యీ. రామవులు - కాబ్రావుపల్లె.

—రెస్పాండెంట్లు.

పిటిషనరు వ్యకటన:-

ఈ నెంబరు Mortgage పిళిమినరీ డిక్రీనిబట్టి Mortgage final డిక్రీ పాస్ చేయించమని కోరుచూ పిటిషనరు ఈ నెంబరు పిటిషన్ దాఖలుచేసినందున అందరు రెస్పాండెంట్లకు ఆజ్ఞావణలు వున్న యెడల 28-9-65 తేదిన పగలు 11 గం॥ కై కోర్టువారియెదుట హాజరై మనవిచేసుకోవలెను. లేనిచో ఎక్పార్టి వుత్తరువులు పొందడమగును.

—వారణాశి వీరభద్రరావు,
పిటిషనరు అడ్వకేటు.

బనగానపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. No. 86 of 1964.

E. P. No. 159 of 1965.

వుండేల విరమ్మ —వాది.

(1) వుండేల పెద్దరామిరెడ్డి (2) వుండేల చిన్నరామిరెడ్డి —వ్యతివాదులు.

పై నెంబరు డిక్రీబాకిలోనికి వ్యతివాద్లు తాలూకు షెడ్యూలు దాఖలాఅస్తి ఈ కోర్టు వారియెదుట 14-10-65 తేదిన వేలము చేయబడును. నవా లు దారు లు హాజరై నవాలు చేసుకొనవచ్చును.

— షెడ్యూలు —

రర్యూలు డి॥ బనగానపల్లె సబ్ రి॥ తెమ్మావురం గ్రామము వ్యతివాదులు తాలూకుఅస్తి నెంబరువారి వివరము:-

S. No. Extent. Name.

(1) 19/1 యు 1-72 ట్టు తెల్లజొన్నచేను నర్కారుపాట రూ. 600/-

(2) 21/1 1-64 పాలికిక్టుచేను నర్కారుపాట రూ. 750/-

—పై. రామమోహనరెడ్డి, వాదిఅడ్వకేటు.

పెద్దాపురం డి॥ము॥ కోర్టులో

So. No. 417 of 1965.

బిళ్ళకుర్తి అచ్చయ్యమ్మ, నాగులాపల్లి } —వాది.

(1) అబ్బిరెడ్డి శేషమ్మ (2) అబ్బి రెడ్డి రామిరెడ్డి (3) బిళ్ళకుర్తి అమ్మాయి, నాగులాపల్లి — వ్యతివాదులు.

ఈ నెంబరు వాదిపేర లేటు అబ్బిరెడ్డి అప్పన్న వ్రాయించి యిచ్చిన ప్రా మ శ రీ నోటు నుబట్టి ఈ వ్రతివాదులుపైన ఈ నెంబరున పై కోర్టులో దావా దాఖలుచేసి యిన్నది. వాయిదా 27-9-1965 తేదిన అయియున్నది. మీకు ఆజ్ఞావణలు యిన్న యెడల నదరు తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై మనవిచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్పుకాబడును.

—సి. సుదర్శనరావు—వాదిఅడ్వకేటు

ధర్మవరం డి॥ ము॥ కోర్టులో

E. P. No. 38 of 1965.

O. S. No. 205 of 1963.

వెంకిరెడ్డి బయపరెడ్డి —డిక్రీహోల్డరు.

వెంకిరెడ్డి పెద్దవారాపిరెడ్డి — జె. డెట్టరు.

డి. హో. కు జె. డి. నుంచి రావలసిన పై డిక్రీబాకీ వసూలుకు జె. డి. యొక్క ఈ క్రింది ఆస్తిని యేలం 27-9-65 తేదిన వేయబడును. కావలసినవారు వేలములో కొనవచ్చును.

— షెడ్యూలు —

అనంతపురం డి. డి. ధర్మవరం సబ్ డి. డి. కి చేరిన దాదులూరు పొలంలో:-

(1) స. ను. నె. 153-1 రు యు 8-16 ట్లు శిస్తు రూ. 6-2-0 లు.

(2) స. ను. నె. 154 రు యు 9-50 ట్లు శిస్తు రూ. 2-6-0 లు.

1/8 భాగం బావులతో సహా.

—టి. సత్యనారాయణ - వకీలు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

Sc. 543 of 64. E. P. 185 of 65.

రేగటి కోటమ్మ ... —వాది.

జన్నాల తిరుపతయ్య —ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీబాకీకిగాను ప్రతివాది తాలూకు పెద్దదేవళాపురం గ్రామములోని సర్వే నె. 221 రు, యు 1-95 ట్లు దేవళా పుపంమడి అనేభూమిని 13-10-65 తేదిన పై కోర్టువారి యెదుట పగలు 11 గంటల నుండి వేలము వేయబడును. ఆస్తివగైరాల వివరములు వాదిఅడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—ఆర్. తిరు పంరెడ్డి-అడ్వకేటు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O.S. 19 of 62. E.P. 175 of 65.

సత్యాయే పెద్దహనుమంతరావు —డిక్రీప్రరువాది.

పప్పంగారి అబ్దుల్ కరీంసాహెబు వగైరా } —ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీలోని 1-వ ప్రతివాది తాలూకు హోల్ జప్తి కాబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు పై కోర్టువారివల్ల 13-10-65 తేదిన యేలం వేయబడును.

— షెడ్యూలు —

కర్నూలు డి. నంద్యాల సబ్ డి లో చేరిన నంద్యాలగ్రామంపేటలోని నె. 7 రు వీధిలో హోల్ జప్తికాబడిన నె. 221 రుగల మిద్దెయింటికి చెక్కుబందీ:- [తూ] వద్దపని చేసే యిస్మాయిలుసాహెబు ఇల్లు [ద] శిలారు హైమా శేక్ సాబు యిల్లు [ప] శిలారు హైదరుమాలుసాబు కుమార్తు కాదరుసాబు ఇల్లు [పు] రస్తా. ఈ లోనైన 3 అంకణముల యిల్లు, ఉత్తరందికన రెండు తలవాకిండ్లు గలిగిన మిద్దెయిల్లు ఇందులో 1-వ ప్రతివాదికి వుండే 1/3 వంతు హక్కు మాత్రము యేలము వేయించవలెను.

—పి. నరిసింగరావు-డ్రాఫ్టు వాదివకీలు.

ఏలూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 613 of 64, Sc. 740 of 60.

అకిరి సత్యవెంకట శ్రీరామారావు } —వాది.

(1) యార్లగడ్డ నారాయణస్వామి (2) యా. కోటేశ్వరరావు - సాకిన్-ఏలూరు, అడివారపుపేట —ప్రతివాదులు.

ఈ నెంబరులో ప్రతివాదుల తాలూకు జప్తికాబడిన స్థిరాస్తియొక్క విక్రయ షరతులు సిద్ధపరచబడును. సేలు నోటీసులు పుత్తర్వుకాబడి 18-9-65 తేదికి వాయిదా అయియున్నది. ప్రతివాదులకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదా తేదిన పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై స్వయంగాగాని, వకీలుద్వారాగాని తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షమందు పుత్తరువుకాబడును.

—శ్రీ గుంటూరాల కోదండరామమూర్తి డిక్రీహోల్డరు అడ్వకేటు

రైతులోకం

(4 వ పేజీ తరువాయి)

ఈ వరిరకం కుదురులేక వేరుకట్టు చాలా పెద్దది - మొండిదికూడాను. పెద్దవరదలు వచ్చినప్పుడి వరిపైరు పూర్తిగా కుడిచి పెట్టుకుపోతుంది. "పంటంతా నాశనమై పోయిందే" అని మనం విచారపడతాం! కాని పది పదిహేనురోజుల్లో వరదతీసిన తర్వాత, అడుగునపడిపోయిన వరిదుంప కుదుళ్ళనుండి కొత్తకర్రలు పుట్టుకొస్తాయి. ఈ కొత్త కర్రలనుండి కనీసం అర్ధ పంటైనా చేతికి దక్కుతుంది. వరద ప్రాంతాలలో ముంపుకు నేలయందు వరి పండించే రైతులకీ రకమంటే ఎంతో అప్యాయం! వరికుదురు లేక వేరుకట్టు పెద్దదిగా వుండుటవలన పైన చెప్పిన పరిస్థితులలో ఎంతోలాభం కనపడుతోంది. కాని మిగతా వరిరకాల విషయాలలో యీ మాదిరిగానే వేరుకట్టు ఎంత పెద్దదిగా వుంటే అది అంత తక్కువపంట దిగుబడికి దారితీస్తోంది. దాన్ని గురించి తెలుసుకుందాం.

సర్వసాధారణంగా నాటువేసిన 21 వ రోజునుండి వరిమొక్క దుబ్బుచిట్లి కర్రలు వేయటం ప్రారంభిస్తుంది. ఈ విధంగా మొదటిదశలో బయటపడ్డ కర్రలే పంటకు మూలాధారం! జపాను వరిసాగు పద్ధతిని ఎత్తుగా వేసిన దిబ్బమళ్ళపై నారు పలచగా పోసి, ఎక్కువగా ఎరువులువేసి పెంచి నప్పుడు, నారుమడిలోనే వరిమొక్కలు మూడు లేక నాలుగు కర్రలతో దుబ్బుకట్టి వుంటాయి. కాగా మనరైతులు మన దేశవాళీ పద్ధతిలో ఒత్తుగా నారుపోసినపుడు మొక్కలు సన్నగా వుంటాయి. అవి ఏ మాత్రం దిబ్బలువేయవు. కాగా, అవి లోపల గుప్తంగానే వుండిపోతాయి. నాటిన తర్వాతే ఇటువంటి నారుమొక్కలు దుబ్బుకట్టుట ప్రారంభిస్తాయి. మొట్టమొదటి దశలో పుట్టిన కర్రలకు తోడుగా, ఆ తర్వాత రెండోసారిగా కర్రలుపుడతాయి. మొక్కల అడుగున కుదురుమట్టి, అంటే ఆ వేరుకట్టు బాగా బలంకలిగివుంటే ఇంకా ఎక్కువ కర్రలు రెండవదశలో పుట్టుకొస్తాయి. ముఖ్యంగా ఆలశ్యంగా కోతకు వచ్చే వరిరకాల్లో అంటే ఎక్కువకాలం చేనుమీద వుండేరకాల్లో-ఈ రెండవశ్రేణి కర్రలు, నాటిన 40 నుండి 45 రోజుల్లో బయటపడతాయి. మన మాగాణి భూముల్లో వరిదిగుబడి తగ్గటానికి యీ రెండవశ్రేణి కర్రలే కారణం. ఎందుకంటారా? చూడ్డానికి దుబ్బులో వరికర్రలెక్కువగానే వుంటాయి. ఇందు ప్రాథమిక కర్రలెన్ని ఎక్కువగావుంటే అంత దిగుబడి హెచ్చుగా వస్తుంది. రెండవశ్రేణి కర్రలు ప్రాథమిక కర్రలతో పాటు దిగుబడినీయలేవు. పైపెచ్చు యివి తిండికోసం ముందుగా పుట్టిన ప్రాథమిక కర్రలతో పోటీ పడతాయి. అప్పుడు ప్రాథమిక కర్రలకు కావలసినంత ఆహారం తక్కువగా అందుతుంది. అంతేకాదు పైరంతా ఒకే మాదిరిగా, ఒక్కసారే పంటకురాదు. కాబట్టి ఈ రెండవశ్రేణి కర్రలు ఎంతతక్కువగా పుడితే అంత ఎక్కువ దిగుబడి మనకు లభిస్తుంది. అసలీ రెండవశ్రేణి కర్రలు పుట్టకుండా చేయుట ఎంతో అవసరం. ఎలా?

మామూలుగా మనరైతులు వరిమళ్ళను అప్పుడప్పుడూ ఎండగడుతూ వుంటారు. అందులో నాటిన కొద్దిరోజులకే మొదటి సారిగా వరిపొలాన్ని ఎండగడతారు. అందువలన మొదటిదశలోనే వేరుకట్టు బాగా వృద్ధిచెందుతుంది. పైరు ముదిరిన తర్వాత కంకులు తొందరగా పలకమారడానికిగాను రెండవసారిగా వరిపొలానికి నీరు పెట్టకుండా ఎండగడతారు. ఈ విధంగా మనరైతులు రెండుసార్లు పైరు నాటిన కొద్దికాలానికి ఒకసారి, పైరు కోయటానికి ముందొకసారి వరిమళ్ళను ఎండకడతారు.

జపాను రైతులుకూడ వరిమళ్ళ నెండకడతారు. వారు పండించే జపాని కా రకాలు-చివరవరకూ నేలనుండి ఎరువు తీసికుంటూనే వుంటాయి. అలాంటప్పుడు రెండవశ్రేణి కర్రలు వేయడానికి చాల అవకాశముందని వేరే చెప్పనవసరం లేదు. కాని యీ విషయంలో వారు మరోపద్ధతి అవలంబించి, యీ రెండవశ్రేణి కర్రలు పుట్టకుండా చేయగలుగుతున్నారు. మనరైతులు మొత్తంమీద రెండుసార్లు వరిపొలాన్ని యెండకడతారనుకున్నాంకదా! ఈ రెండింటికీ మధ్యకాలంలో మరోసారి అక్కడ వరిపొలాన్నెండగడుతున్నారు. జపాను రైతులు-సరిగా ఈ రెండోశ్రేణి కర్రలు పుట్టకముందు పొలమంతా ఎండగడతారు. అంటే వరినాటిన 30 నుండి 45 రోజుల్లోపల రెండోసారి – నడిమంత్రంగా యెండగడతారు. ఆ విధంగా యెండగట్టినపుడు రెండోశ్రేణి కర్రలు పుట్టవు. ఒకసారి వీటిని పుట్టకుండా పొలాన్ని యెండకట్టిన తర్వాత, ఆ వరిపైరుకు యెరువువేసి నీరు పెడతారు. అపుడీ యెరువు యీపత్తూ, అంతకుముందే పుట్టి పెరుగుతున్న ప్రాథమిక వరికర్రలకే అంది, అవి మరింత బాగా యెదిగి పెద్ద పెద్ద కంకులు వదలడానికి వీలుపడుతుంది.

అంధ్రప్రదేశ్ లోకూడా యెక్కువ కాలానికి పంటకువచ్చే వరిరకాలను బరువగు డెల్టానేలలలో పండించినప్పుడు యిలాటి సమస్యే మనరైతుల నెదుర్కొంటోంది. మనరైతులుకూడా జపానురైతుల మాదిరిగా మధ్యకాలంలో మరోసారి వరిపొలాన్నెండగట్టినప్పుడు, నాటిన తరువాత వెనువెంటనే పుట్టుకువచ్చిన ప్రాథమిక కర్రలకే మరింత బలంకలిగి, మంచికంకులు బయటపడతాయి. అంతేగాక ఎగుడు దిగుడులు లేకుండా కంకులన్నీ ఒకేసారి పంటకువస్తాయి. మనరైతులు ఈ విధంగా వరిపొలాన్ని మధ్యస్థంగా యెండగట్టి ప్రయోగాత్మకంగా ఈ పద్ధతి నాచరించి, దీని మెరుగు తరుగులను అంచనా కట్టవలసివున్నది.

నాయుడుగారి మంత్రిత్వం

(4 వ పేజీ తరువాయి)

హాజరైనారు. ఆహూతుల్లో శ్రీయుతులు చేవోలు హనుమయ్య, దాగంటి రోశయ్య నాయుడు, కాటూరు నారాయణస్వామి, మోపర్తి పున్నయ్యచౌదరి, గోరంట్ల రాఘవయ్య, గుండవనేని పట్టాభిరామస్వామి చౌదరి, దారా గోపాలశాస్త్రి, శృంగారపు సీతారామయ్యనాయుడు, ఒంగోలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వరరెడ్డి గారలున్నారు.

మద్దిపాడు సన్మానం

1 తేది మద్దిపాడు పంచాయతీవారు శ్రీ చెంచురామానాయుడుగారిని సన్మానించారు. గ్రామపంచాయతీ ఆదిగా గల అనేకసంస్థలు స్వాగతపత్రాలు సమర్పించాయి. శ్రీ దాగంటి రోశయ్యనాయుడు సభకు అధ్యక్షతవహించారు.

మద్దిపాడు సమితి అధ్యక్షుడు శ్రీ మోపర్తి పున్నయ్యచౌదరి బి. పి. మాట్లాడుతూ మెట్టప్రాంతమైన ఈ ప్రాంతానికి విద్యుచ్ఛక్తిసౌకర్యం కల్గించుటతోబాటు; ఒంగోలు శాశ్వత సీటిసరఫరాపథకము నుండి మద్దిపాడు, పెదకొత్తపల్లి, దొడ్డవరం, ఎంకట్రాజుపాలెం, ఏడుగుండ్లపాడు, గ్రోవగుంట, ముక్తినూతలపాడు గ్రామాలకు నీటిని సరఫరాచేసి, మంచినీటిఎద్దడిని నివారించాలని కోరారు. ఒంగోలు భూమితనఖాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ దేవరపల్లి పోలిరెడ్డి బి. ఏ., బి. ఎల్. గారు శ్రీ చెంచురామానాయుడుగారిని అభినందిస్తూ, నాయుడుగారిని మంత్రిగా ఐడయడం మెట్టప్రాంతప్రజల అదృష్టమని, నాయుడుగారు ఓటమి, కోపము ఎరుగని శాంతసభ్యుడని, పరిపాలనానుభవమున్నదని ప్రశంసిస్తూ; నిరుపయోగంగా నము ద్రముపాలవుతున్న గుండ్లకమ్మనీటిని లిఫ్టు ఇర్రిగేషను పథకంద్వారా ఆప్రాంత వ్యవసాయాభివృద్ధికి దోహదమీయవలసిందిగా విజ్ఞప్తిజేసారు. ప్రపంచప్రసిద్ధమైన ఒంగోలు పశుసంతతి వృద్ధికి దోహదమీయవలసిందిగాకూడా కోరారు.

శ్రీయుతులు చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి, గోరంట్ల రాఘవయ్య, ఆర్. సేతురామయ్య, ఆరేటి కోటయ్యగారలుకూడా ప్రసంగించారు.

విందులు

1 తేది న్యాయవాది శ్రీ వెలవాడ పిచ్చయ్యచౌదరి చెంచురామానాయుడుగారి గౌరవార్థం తనగృహంలో గొప్ప విందు జేసారు. పట్టణ ప్రముఖులనేకమంది మంత్రిని మాలాలంకృతునిజేసారు. డాక్టరు బి. వి. ఎల్. నారాయణ ప్రభృత అనధికార ముఖ్యులు అనేకమంది విందుకు హాజరైనారు.

సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల అధ్యాపకవర్గము, పాలకవర్గము శ్రీ నాయుడుగారి గౌరవార్థం అల్పాహారవిందు గావించారు.

1 తేది బస్ ఓనరు శ్రీ దావలి కోటయ్యగారు తనయింట భారీయెత్తున విందు ఆరిపించారు. ఈ విందుకు అరుదెంచిన ఐదు వందలమందిలో తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చింతా రామచంద్రారెడ్డి; నెల్లూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు దిరిశాల రమణారెడ్డి, నారాయణస్వామి, రోశయ్యనాయుడుగారలుకూడా కలరు.

విందు రుచి అటుంచి, చిత్రవర్ణ విద్యుద్దీపాలంకరణలతో కోటయ్యగారి గృహప్రాంగణం మరింత ఆకర్షణీయంగా వుండినది.

రాయబారం

ఒంగోలులో మకాంవేసిన మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారి వద్దకు, ఒంగోలు-వెలంపల్లి మధ్యవున్న గ్రామాల నీటిసరఫరానుగూర్చి మద్దిపాడు సమితి అధ్యక్షుడు వగైరాల రాయబారంపోయి ఒక నివేదిక సమర్పించారు. నాయుడుగారు వెంటనే మునిసిపల్ ఇంజనీరు శ్రీ శ్రీనివాసులురెడ్డిని, కమీషనరు శ్రీ ఎస్. వి. సుబ్బారావుగారిని పిలిచి, ఈ స్కీము ఆచరణసాధ్యమా కాదో పరిశీలించి నివేదిక పంపవలసిందిగా కోరారు.

ఒంగోలు జిల్లానుగూర్చి మీ వైఖరి ఏమిటని పత్రికావిలేఖరులు శ్రీ నాయుడుగారిని అడుగగా, తానిప్పుడేమి చెప్పలేనన్నారు. నాయుడుగారు ప్రజలు చెప్పకున్న విషయాలనుగూర్చి అచ్చటికప్పుడే విచారించడం, పరిశీలనలకు వుత్తరువులు వేయడం వారి పర్యటనల విశేషంగా తోచింది. ఈపద్ధతి కొనసాగితే కొనసాగినస్తే ప్రజారంజకంగావుంటుంది.

తొలి రాక

శ్రీ చెంచురామానాయుడుగారు మంత్రిగా ప్రమాణస్వీకారానంతరం గత 26 తేది మొదటిసారిగా ఒంగోలుకురాగా కాంగ్రెసుపెద్దలు హృదయపూర్వక స్వాగతమిచ్చారు. శ్రీ చెరుకూరి వెంకటేశ్వర్లు మునిసిపల్ ఎన్నికల ఓటర్ల నమోనాలోని లోటుపాట్లను నివేదించారు. మంత్రిగారు కమీషనర్ద్వారా ఈ విషయాన్ని తెలిసికొన్నారు ఒంగోలు డ్రైనేజిస్కీమునుగూర్చి ప్రశ్నించగా అది సాధ్యంకాదని చెప్పారు.

దావలి కోటయ్యగారి అల్పాహారాన్ని సేవించి చెంచురామానాయుడుగారు రాత్రి తిరుపతికి బయలుదేరిపోయారు.

లీగల్ నోటీసులు

(4 వ పేజీ తరువాయి)

ఏమని? మీ కాన్‌స్టిట్యూషన్ ప్రకారం మీ ఫెడరేషన్‌లో టీచర్లుకాని వారు సైతం సభ్యులు గాను, కార్యనిర్వాహకులుగాను వుండవచ్చుననివుంది అయితే జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల వుద్యోగుల కాండక్టురూల్సు ప్రకారం-పరిషత్, సమితుల అధికారిగాని, ఉద్యోగికాని సభ్యుడుగా లేక కార్యనిర్వాహకుడుగా లేని సంస్థల్లో జి. ప-సమితులవుద్యోగి సభ్యుడుగాచేరి వ్యవహరించకూడదు. అలాంటి వుద్యోగికానటువంటిశ్రీ సింగరాజు రామకృష్ణయ్య లాంటివారిచేత నడుపబడే ఫెడరేషన్‌లో చేరడం కాండక్టురూల్సుకు వ్యతిరేకమని; అంతేకాకుండా బహిరంగంగాగాని, సంఘ సమావేశాల్లోగాని జి. ప. వుద్యోగి యెవరైనాసరే జి. ప. చర్యలపై, విధానాలపై విమర్శిస్తూ, ఖండిస్తూ ప్రసంగించరాదని వున్నప్పటికీ, టీచర్స్ ఫెడరేషన్‌లో సభ్యులుగాచేరిన కొందరు తద్భిన్నంగా పరిషత్‌పాలనను బహిరంగంగా విమర్శిస్తున్నారని; రాజకీయవాదుల క్రింద వుండే సంస్థల్లోచేరి యిందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారుగనుక, జి. ప-సమితుల యాజమాన్యం క్రిందవుండే పాఠశాలల పాలనకు పూర్తిబాధ్యత వహించవల్సిన వ్యక్తిగనుక; యిలాంటి కాండక్టురూల్సును అతిక్రమించడం తీవ్రమైన విషయంగా పరిగణించి జి. ప. అధ్యక్షులు తరచు హెచ్చరికలు చేయడంలో తప్పులేదు. మీ నోటీసులో చెప్పినట్లు యివి బెదిరింపులు కావు, కేవలం హెచ్చరికలు. మీ నోటీసులో తెల్పిన మద్రాసు హైకోర్టుతీర్పులో కాండక్టురూల్సును అతిక్రమించినవారిపై చర్య తీసుకోకూడదని యెక్కడా చెప్పబడివుండలేదు. సింగరాజు రామకృష్ణయ్యగారు వైనా అనుకూలుండనీ, వైనా ఏజంటని జి.ప. అధ్యక్షులు అనివుండలేదు. టీచర్లను హెచ్చరిస్తూ చేసిన ప్రసంగాలుమాత్రమే అవి. అందువల్ల జి. ప. అధ్యక్షులు కోర్టు ధిక్కరణ చేసినట్లుకాదు, టీచర్స్ ఫెడరేషన్‌పై దుష్పొత్తిపోయాలనేదృష్టి వారికి లేదు-అని యీ పద్ధతిలో 4 పేజీల సమాధానాన్ని జి. ప. అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి లాయర్‌ద్వారా పంపినట్లు తెలుస్తున్నది.

బాగున్నది యీ లాయర్ నోటీసుల యుద్ధం. చూద్దాం యిది ఆఖరుకు ఎట్లా పరిణమిస్తుందో? —మా. వి.

పంచాంగం

వృష్టి

సెప్టెంబరు 11 తేదీమొదలు 25 తేది వరకు వృష్టియోగములు.

ఉత్తరకార్తె

సెప్టెంబరు 18 తేది సాయంత్రం 6 గంటల 3 నిముషములకు ఉత్తరకార్తె ప్రవేశం.

సెప్టెంబరు తిథులు

11 శని కృష్ణపాడ్యమి తె. 4-53 గం. ప.

12 ఆది విదియ పూర్తి.

13 సోమ విదియ ఉ. 5-51 గం. ప.

14 మంగళ తదియ ఉ. 6-12 గం. వ.

15 బుధ చవితి ఉ. 6-13 గం. వ.

పంచమి తె. 5-50 గం. వ.

16 గురు షష్ఠి తె. 4-50 గం. వ.

17 శుక్ర సప్తమి రా. 3-23 గం. వ.

సెప్టెంబరు 11 తేదీమొదలు 25 తేది వరకు మహాలయపక్షములు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.



★ ★ ★ కొలను బ్రహ్మానందరావు ★ ★ ★

★ నాగేశ్వరరావు ఏ మంచిపనితలపెట్టినా వివాదాస్పదమవుతున్నది!
★ జూనియర్ ఆర్టిస్టుల సహాయక ట్రస్టు: మద్రాసులో గడబిడలు
★ గుమ్మడి, రంగారావులతో మరోపోతన

ట్రస్ట్ గడబిడలు

నాగేశ్వరరావు ఏదిచేసినా ఏదోఒక అలజడి బయలుదేరుతుంది. ఆయనో క కాంట్రవర్షల్ వర్సనాలిటీ! అదే ఆయన ప్రత్యేకత. చూస్తే, చిన్నవిషయంగానే వుంటుంది. కాని దానికి అనేకమంది అనేక అర్థాలుతీసి, దానికి బహుళ ప్రచారంజరిగి అదొక సమస్యఅయి కూర్చుంటుంది!

తాను హైదరాబాద్‌కు తరలివెళ్ళటానికి వ్యక్తిగతకారణాలే వున్నాయన. వెళ్ళిన వాడు స్వవిషయంచూచుకోకుండా, అక్కడ ఫిలింపరిశ్రమకు పునాదులు వేశారు. ప్రభుత్వాన్ని కదిలించారు. ఎవార్డులుకూడా ఏర్పాటుచేయించారు. హైదరాబాదు వెళ్ళే ముందు ఆయన మెదడులో ఈ ఆలోచన లన్నీలేవు. అక్కడికి వెళ్ళినతర్వాత అయనకో పట్టుదలవచ్చింది. సాధించాడు. దీని వల్ల ఆయనకు వ్యక్తిగతంగా లాభించింది ఏమీలేదు. కాని ఫిలిం పరిశ్రమకు సేవచేశాడనిమాత్రం మనం అంగీకరించక తప్పదు. ముమ్ముందు హైదరాబాదు ఫిలిం నిర్మాణకేంద్రంగా రూపొందితే గనుక చెక్కితే, దాదాఫాల్కేను స్మరించినట్టుగా తెలుగుజాతి నాగేశ్వరరావును స్మరించకతప్పదు!

కారణమేదైనా - జూనియర్ ఆర్టిస్ట్స్, టెక్నీషియన్స్ మొదలైనవారి సహాయార్థం ఒక ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి శాశ్వత సేవ చేయాలని ఆయన, నాగయ్య, రేలంగి, జగ్గయ్య, సావిత్రి మొదలైనవారు వొక సూచనచేశారు. దీనితో మద్రాసు సినిమా రాజకీయాల్లో మళ్ళీ ఒక తుఫాన్ చెలరే గింది. ఈ తుఫానుకు యింకా ప్రోత్సాహం చేసేందుకు నాగేశ్వరరావు ఆగస్టు 19 వ తేదీ టి. నగర్ వాణీమహల్లో ఒక బహిరంగ సభను ఏర్పాటుచేశారు.

ఈ సభకు జూనియర్ ఆర్టిస్ట్స్, టెక్నీషియన్స్ తదితరులు పెక్కుమంది వచ్చారు. కన్వీనర్ జగ్గయ్యగారు ట్రస్ట్ దేనికోసం స్థాపించదల్చుకున్నదీ వివరించారు. దీనికొక కమిటీని నియమించారు. కమిటీలో స్పాన్సర్స్ అయిన అయిదుగురితోపాటు గంగాధరరావు, రంగారావు తదితరులుకూడావున్నారు. సభలో నుంచి కొందరు "రామారావుగారుకూడా కమిటీలో వుండాలి." అని కేకలువేశారు "వారు అంగీకరిస్తే అంతకుమించిందేముంది?" అన్నారు నాగేశ్వరరావు "మీరు ఆయనపేరుకూడా వేయండి. కాదంటే తర్వాతచూద్దాం" అన్నారొకరు. సరేనని ఆయన పేరుకూడా కమిటీలో వేశారు. ఇంతవరకు రామారావుగారు అంగీకరించినదీ లేనిదీ తెలియదు.


మహారథి (రచయిత) లేచి "ఇక్కడ సినిమాపరిశ్రమలో మేమంతా అడుక్కుతింటున్నామని, అవస్థలు పడుతున్నామని మీరు ప్రజలలోకివెళ్ళి యాచించనవసరం లేదు. మాకు కావ్వెక్కి మేము మద్రాసు వచ్చాం. మా బ్రతుకులు యిక్కడ మేము చూచుకుంటాం. మాకోసం మీరు దేశంలో జోలెపట్టక్కర్లేదు. ప్రజల్లోకి వెళ్లకుండా, మీరు ట్రస్ట్‌ను ఏర్పాటుచేస్తే చేయండి. ట్రస్ట్ వున్నదికదా అని యిక్కడ సోమరిపోతులు తయారయే ప్రమాదమూ లేకపోలేదు." అని ఆవేశంతో ప్రసంగించారు. సరి, ఆరోజు అదంతా ఒకరకంగా నడచింది. నాగేశ్వరరావు హైదరాబాద్‌కు వెళ్ళిపోయారు.

ఇక-యిక్కడ కలవరం బయలుదేరింది. "సహాయం కావాలా? అక్కర్లేదా? అవసరమైతే ఏ పద్ధతుల్లో?" అనేది చర్చనీయాంశమైంది. జూనియర్ ఆర్టిస్టులుండే కోడంబాకం, తేనాంపేట కేంద్రాలలో రాత్రిళ్లు చిన్నచిన్న సమావేశాలు జరుగు

—తరువాయి 11 వ పేజీలో



విశ్వభారతి కళామందిర్‌వారు గత 23 తేదీ నెల్లూరులో 'విసర్జన' నాటకను ప్రదర్శించారు— ఆ సందర్భంలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారితో నటీనటులు— దర్శకుడు గ్రిద్దలూరు గోపాలరావు.



యం. మాల్యాద్రి　　కావలి

ప్ర: 'పాండవ వనవాసం'లో శకునిపాత్ర ధరించినదెవరు?

జ: మీప్రశ్నను లింగమూర్తిచూసి ఏమను కుంటాడో! అంతటినటుని మీరు ఆ చిత్రంలో, ఆ పాత్రలో గుర్తించలేక పోయారంటే— ఆయనకు చిన్నతనం కాదూ!

ఏ. మస్తానయ్య　　కావలి

ప్ర: ఎన్. ఎ. టి. వారి చిత్రాలలో త్రివిక్రమరావు నటించడేమి?

జ: ఆయన నిర్మాతమాత్రమే. కొత్తగా సంగీతదర్శకుడుకూడా! ఇంకా నటించటంకూడాదేనికి.

సి. రాజా　　కావలి

ప్ర: రేఖా అండ్ మురళి ఆర్ట్సువారు తమ రెండవచిత్ర నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారట నిజమేనా? తారలెవరు?

జ: చేస్తున్నారు. ఆదుర్తి సుబ్బారావు తమ్ముడు నరసింహమూర్తి దానవధ కథను తయారుచేశాడు. పద్మనాభం, గీతాంజలి హీరో-హీరోయిన్లు!

యస్. కృష్ణయ్య　　ఆత్మకూరు

ప్ర: అన్నపూర్ణావారు తమ క్రొత్తచిత్రంలో 'ప్రేమించిచూడు'లోని తారలను మాత్రం బుక్ చేయుటకుకారణం? మిగిలినవారు చెత్తఅనా వారి అభిప్రాయం?

జ: మిగతావారు చెత్తవారని ఎవరన్నారు? వారికథకు కావలసినట్లుగా నటీనటుల నెన్నుకున్నారు?

రత్నం　　వెంకటగిరి

ప్ర: 'దేవదాసు'చిత్రం మొదట ఏ భాషలో నిర్మించబడ్డది? నటీనటులెవరు? ఏ భాషలో నటులు బాగా నటించారు?

జ: దాదాపు ముప్ఫయ్యేళ్లక్రిందట పి. సి. బారువా హిందీలో 'దేవదాసు' చిత్రమునుతీశాడు. అందులో సైగల్, జమునా రాణి నాయికానాయకులు. తర్వాత డి. ఎల్. తెలుగులో నాగేశ్వరరావు, సావిత్రిలతో తీశారు. ఇది తీసినతర్వాత బిమల్ రాయ్ మళ్ళీ హిందీలో దిలీప్‌కుమార్, మీనాకుమారిలతో తీశారు. సైగల్ 'దేవదాసు'ను వదిలేస్తే మిగతారెంటిలో నాకు నాగేశ్వరరావు 'దేవదాసు'గా బాగున్నాడు.

మీరాసాహెబ్　　గిలకపాడు

ప్ర: 'ప్రేమించిచూడు'లో నాగేశ్వరరావును మొదట తిరస్కరించిన రాజశ్రీ తిరిగి ఎట్లా ప్రేమించింది?

జ: ఈర్ష్యాద్వేషాలలోంచే ప్రేమకూడా పుట్టుకొస్తుంటుంది.

సి. ఏ. హరనాథ్　　కావలి

ప్ర: 'మంగమ్మశపథం'లో పొలంలోవున్న మంగమ్మనుచూచి రాజు, "వరిలో పుట్టి వరిలో పెరిగిన చిన్నదానా వరి ఏమంటుంది" అంటే, "సిరిలోపుట్టి సిరిలో పెరిగిన చిన్నవాడా వరిలేకుంటే సిరి లేదంటుంది" అని మంగమ్మ జవాబిస్తుంది. ఈ సంభాషణలోని అర్థమేదుటి?

జ: పొలాల్లో పెరిగినదానికి ఏమీ తెలియదనే దృష్టితో మంగమ్మను పరిహసిస్తాడు రాజు. కాని మంగమ్మ తెలివిగలదే! వరి (ధాన్యం) లేకపోతే ధనం లేదని ఆమెఅంటుంది— అంటే, నేను లేకపోతే నువ్వు లేవని మంగమ్మ మాటకు భాష్యం చెప్పుకోవచ్చుకూడా!

బి. శ్రీనివాసులు రెడ్డి

ప్ర: 'నర్తనశాల'లో దండమూడి, 'పాండవవనవాసం'లో రామారావు, 'భీమప్రతిజ్ఞ'లో దారాసింగ్ — వీరిలో భీమపాత్రను ఎవరు బాగా పోషించారు?

జ: 'భీమప్రతిజ్ఞ' నేను చూడలేదు. మిగతా రెంటిలో దండమూడి భీముడుగా బాగాలేడూ!

ఏ. సుధాకరరావు　　నెల్లూరు

ప్ర: ఒకసారి మీరు కవి ఆత్రేయ, నటుడు నాగేశ్వరరావులనుగూర్చి చులకనగా జవాబిచ్చారు, ఎందుకో?

జ: ఆ ఇద్దరినీ యెవ్వరూ చులకనగా చూడను. ఈనాటి సినీరచయితల్లో ఆత్రేయ ప్రముఖుడని అంగీకరిస్తాను. అలాగే నాగేశ్వరరావూ. కాని ఆ యిద్దరూ యెక్కడైనా పొరపాటుచేస్తే వేలెత్తిచూపేందుకు వెనుకాడను.

ఏ బాలరాజు　　ఆత్మకూరు

ప్ర: జమున పెండ్లిసందర్భంలో మీకోసం అందర్నీఅడిగాను, మీరు కన్పించలేదు. కొందరుమాత్రం జమున సేవలో నిమగ్నుడైయున్నాడనిఅన్నారు. నిజమా?

జ: మీరు ఎవర్ని అడిగారో! నేను కళ్యాణ మంటపంలోనేవున్నాను. డి. ఎల్. నిగాని, కె. వి. ఆర్. ఆచార్య, దర్శకుడు సుబ్రహ్మణ్యం, పేకేటి మొదలైనవారినెవరినడిగినా నేనెక్కడున్నదీ చెప్పేవారు. నేను సేవలు పొందటానికే వెళ్లానుకాని, సేవించటానికి వెళ్లలేదు సోదరా!

కమతం ప్రసాద్　　నెల్లూరు

ప్ర: 'విజయశంఖం'లో నాయకీనాయకులు యెవరు?

జ: బాలయ్య, రాజశ్రీ.

టి. వి. రమణరావు　　ఈదగాలి

ప్ర: రామారావుగారి భార్యపేరేమి? వారి సంతానంలో జమలెన్ని, ఖర్చులెన్ని?

జ: భార్యపేరు బసవరామతారకం. జమలు ఆరు, ఖర్చు మూడు.

కె. పిచ్చిరెడ్డి　　మెక్లింపేట

ప్ర: కె. వి. రెడ్డి, కామేశ్వరరావులు తమ చిత్రాలలో వీరుడైన లక్ష్మణకుమారుని హాస్యగాడుగా చిత్రించారేమి?

జ: లక్ష్మణకుమారుని కె. వి. రెడ్డి గారు హాస్యగాడుగా మొదట చిత్రించారు. ఆయన శిష్యుడైన కామేశ్వరరావుగారు కూడా అదే వరవడిలో నడిచారు. అయినా ఈనాటి పౌరాణికచిత్రాలకు మన పురాణాలకు సంబంధం అంతగా కనిపించుటలేదు.

యం. నందకుమార రెడ్డి

ప్ర: 'దేవత'లో నాగేశ్వరరావును చూపలేదేమి?

జ: నాగేశ్వరరావుదగ్గరకూడా ఆటోగ్రాఫ్ తీసుకోవాలని పద్మనాభం ప్రయత్నించాడుకాని, హైదరాబాద్‌లో వున్నందువల్ల కుదరలేదు. అందుకే 'శ్రీవ నారాయణ'లో ఆయన స్టిల్‌ను తగిలించాడు. ఒకడైలాగ్‌కూడా విసిరాడు!

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే పంపాలి.
శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
మద్రాసు—33.

కొట్టు అమ్మబడును

నెల్లూరు చిన్నబజారు వార్డు నెం. 19 కు, డోర్ నెం. 382 కు గల 5 అంకణముల అంగడి కొట్టు అమ్మబడును. వివరములకు:-

నెల్లూరు ఏజన్సీస్,
(తిప్పరాజువారిసత్రం)
ట్రంకురోడ్డు — నెల్లూరు

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O. P. No. 46 of 1965.

(1) పాపోలు సుబ్బరామమ్మ (2) కోట అనసూయమ్మ (3) చుండూరి సావిత్రిదేవి (4) పాపోలు సుబ్బరామమ్మ (5) పాపోలుగాది (6) ఈ. ధనలక్ష్మి 4 to 6 (మైనరు గార్డియను) తల్లి 1-వ పిటీషనరు ... —పిటీషనర్లు.

(1) పాపోలు బసవమ్మ (2) ఈ. వెంకటభలం (3) ఈ. రాధాకృష్ణమూర్తి ... —రెస్పాండెంట్లు.

ఈ నెంబరులో పిటీషనర్లు పాపోలు చినవెంకటరంగంకు తాము వారసులమని వారసత్వపు సర్టిఫికెట్టు దయచేయించమని పిటీషను పెట్టగా మీ ఆక్షేపణలకు 15-9-65 తేదికి వాయిదా వేసినారు. ఆనాడు మీకుగల ఆక్షేపణలు పై కోర్టువారితో పగలు 10 గంటలకు మనవిచేసుకోవలయును. లేనిచో మీ పరోక్షమున తీర్మానింపబడును.

— బెండపూడి నారాయణరావు,
పిటీషనర్ల అడ్వకేటు.

ఏలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No, 55 of 1965

వంకినేని రాజగోపాల వెంకటరత్నంగారు —వాది.

సిరవనేని గోపాలకృష్ణయ్యగారు, మల్లారం కొత్తగూడెం డి. యం. సి. కంభం జిల్లా. ప్రతివాది.

వక్లికేషను:- వాదిపేర ప్రతివాది వ్రాయించియిచ్చిన రూ 3200/- లు. ప్రోనోటు బాకీకి దావాచేయగా ప్రతివాదికి నోటీసు నిమిత్తం 22-9-65 తేదికి వాయిదా వేయబడినది. సదరు తేది వుదయం 11 గంటలకు ప్రతివాది కోర్టుకు హాజరుకానిచో ప్రతివాది పరోక్షమందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియచేయడమైనది.

—పి. వి సుబ్రహ్మణ్యం,
అడ్వకేటు.

నెర్వ్రిటాల్

నరముల బలహీనత -
- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిద్ర లేమి, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లుతీత, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీనికంటె మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 59-8 వ. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.

మీరు ప్రతి నిత్యమూ
నమ్మకంగా వాడతగినది

నేషనల్
కాఫీపొడి
వక్కపొడి

అన్నిషాపులలోను
లభించును.

* * *

నేషనల్
కాఫీ వర్క్సు,
స్టోన్‌హౌస్‌పేట–నెల్లూరు

ఇంటి జాగా
అమ్మబడును

నెల్లూరు వేదంవారి అగ్రహారములో "విజయమహల్" యెదురుగా వుండు షుమారు 73 అంకణముల జాగా అమ్మబడును.
వలయువారు నాతో సంప్రదించండి.

బి. కృష్ణారావు,
C/o జమీన్ రైతు — నెల్లూరు

ప్రకటన

* * *

"M S Z 3347 నెంబరుగల అష్టిన్ చిన్నకారు 21-10-1965 తేది పగలు 11 గంటలనుండి యీ కోర్టువారిచే సూళూరుపేట కోర్టువద్ద వేలము వేయబడును."

ఎస్. క్రిష్ణమోహన్‌రావు,
జుడిషియల్ సెకెండుక్లాసు మేజిస్ట్రేటు,
వెంకటగిరి.

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 237 of 1961
E. P. No. 637 of 1964

కె. ఎ. జి. నారాయణయ్యశెట్టి & సన్సు, రిజిష్టర్డు ఫరమ్, హిందూపురం—వాదులు.
కట్టా అన్నపూర్ణమ్మ వగైరాలు, హిందూపురం —ప్రతివాదులు.

పై డిక్రీదారికిగాను 6-వ ప్రతివాది చల్లన్నగారి హనుమయ్య దావ్రా ఆయకాస్తులను 28-9-65 తేదీన వుదయం 10 గంటలనుండి పైకోర్టువారియెదుట బహిరంగముగా వేలంవేయుదురుగాన కొనదలచినవారువచ్చి పాటలుపాడవచ్చును అని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

షె డ్యూలు:- అనంతపురం రి. డి. హిందూపురం సబ్ రి.డి. కు చేరిన శ్రోత్రియం ఫులమతిగ్రామం పొలంలోని జమీను: బా ఎ-సైవాసి నెం. ఎ.కుం.సి. తరం సర్వేనుతాడి 4 & 5 2-14-5 8-9-0 [తూ] మల్లవ వంక, శ్రోత్రియందార్ల జమీను హోలీ పూరింటి వెంకటప్పకు చెందినది. [ప] వంక [పూ-ద] పూరింటి వెంకటప్ప వగైరాల జమీను - ఈమధ్యగల జమీనుమ్మా, ఇందులోగల రాతికట్టడం గరండాబావిలో ½ వాక్కు చెన్నమ్మ.

—డి. నారాయణస్వామి, అడ్వొకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనసలేదు
*
డాక్టరు సి. రంగయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు



నగరంలో క్రిమికీటకాలు: గృహిణుల నిత్యానుభవాలు

సింహపురిగా పేరొందిన మన నెల్లూరులో మునుపేమోగాని యిప్పుడుమాత్రం పెంపుడు కీటకాలు మహోవృద్ధిపొందుతున్నాయి. కుక్కలు, పిల్లులు, ఆవులూ, గేదెలువలె కీటకాలుకూడా పెంపుడు జంతువులవలె తయారై గృహిణికి పెద్ద సమస్యలాగ తయారైనవి.

ఏ విషకీటకమో అంటే పామో, తేలోనైతే విషజంతువులంటూ వెంటనే చంపివేస్తాము. ఏ ఎండాకాలములోనో మరీ వేడిమి యెక్కువై భరించలేక యీ దుష్టజంతువులు బయటకువచ్చి మనలను కాటించడమో లేక వాటి ప్రాణాలు అర్పించడమో జరుగుతుంది. మావలె

శ్రీమతి రేబాల దమయంతీదేవి

పంటపేల సమీపాన నివసించేవారికితప్ప పట్టణములోనివారికి పాములు అసలు కనిపించనుకూడా కనిపించవు.

ఈ కీటకాలలో ముఖ్యమైనవి రెండు: ఈగలు, దోమలు ఈరెండూ మన పట్టణంలో విశృంఖలంగా విహారం చేస్తున్నాయి. వీటిబాధ పైకి కనిపించదు కాని రోజూ పీడిపించుకొని తింటున్నాయి. వీటివల్ల కలరా, మలేరియా, రకరకాల జ్వరాలు, బోదకాలువంటి వ్యాధులు వస్తాయి. కనుక యివి వాలకుండా జాగ్రత్తపడమని, ఎలిమెంటరీ పాఠశాలనుంచీ "దోమలు, ఈగలు మన శత్రువులు" అంటూ బోధిస్తారు. నచిత్రకంగా మనస్సుకు నాటుకునిపోయేలాగ తెలియజేస్తారు. ఆ దినాలేమోకాని మన యీ అనుభవంలో మనకేతెలుసు వీటంతవరమశత్రువులు యివేనని. పగలల్లా ఈగలమోతైతే, దీపం వెలిగించేసరికి దోమలు సంగీతంపాడుతూ మహాజోరుగా యుద్ధానికి వస్తున్న వీరసైనికులకుమల్లే వేలసంఖ్యలో మన గృహాలలో జొరబడి స్వైరవిహారం మొదలుపెడ్తాయి. కండ్లలో, చెవులలో ఆటపట మాట్లాడాలన్నా నోట్లోకెళ్లా దేమోననేభయం వేస్తుంది. వీటిని వదలించుకోవాలని యెన్ని షెల్‌టాక్స్‌ఫ్లిట్ డబ్బాలు ఖాళీచేసినా మనచేతులు యెంత నొప్పివుట్టినా యివి తగ్గటంమాత్రంకల్ల. ఇందుకే "లోకలిస్ట్"గారు నెల్లూరు పౌరుల సహనాన్ని వేనోళ్ల పొగిడినారు.

ఇటీవల కాళ్లవాపులు చేతివాపులు లేనివారు అరుదుగా కనిపిస్తున్నారు ముఖ్యముగా స్త్రీలలో. ఈ జబ్బులు దోమలవల్ల వస్తున్నాయని అందరికీతెలుసు. ఏ ఇంట్లోచూచినా ఏ వొక్కరికో యీ వ్యాధివుండటం సలుగురూకలిసి నిద్రించడం (చిన్నఇండ్లుకదామరి) వ్యాధివున్నవారిని కుట్టినదోమలు యితరులను కుట్టడంతో వారికీ వాపులూ, జ్వరాలూ రావటం డాక్టర్లచుట్టూ తిరగటం జరుగుతుంది. ఈమధ్య "హెట్రోజన్" మాత్రలకున్న గిరాకీ మరోమాత్రలకులేదు అని షాపు యజమానులంగటాయన సెలవిచ్చారు.

అసలు వీటి (దోమలు) నివారణోపాయం యేద్దామని? మీ చుట్టుపరిసరాలు శుభ్రంగా వుంచుకోండని హెల్త్ ఉచితమైన సలహాయిస్తారు. మనఇల్లు యెంతశుభ్రంగా వుంచేనేం? వీధిలోని మన మురిక్కాలువలు, వేసంగిలోకూడా ఎండిపోని మన మురిక్కాలువలున్నప్పుడు? పైగా అప్పుడప్పుడూ యీ కాలవలనుకదిపి గాలినికూడా విషయుక్తంగా మహాదుర్గంధముతో నింపుతుంటారు. ఒక గంటవరకూ ముక్కులు పగిలిపోయేటంతటి దుర్వాసన. అలాంటి సైడుకాలవలతోనిత్యమైన మన నగరంలో యీ కీటకాలకుకాక మరెవరికి హాయికలిగిస్తుంది. దోమతెరలువేసుకోండి. ధారాళంగా గాలినిరానివ్వండి–అని మరో చిన్నసైజు సలహా. ఈ దోమలున్నాయే మనకన్నా అఖండమైన తెలివితేటలున్న ప్రజ్ఞావిశేషాలున్నజాతి. దెబ్బకుపైదెబ్బ. ఎట్లాగో వీలుచూచి దోమతెరలోనికిదూరియిక వదలక (కొట్టోవేసి కొట్టినట్లు) తమ విద్యాప్రావీణ్యం చూపుతూ రక్తం పీల్చివేస్తాయి. అసలు మామూలు గృహిణి యెన్ని దోమతెరలు కొనగలదు ఈనాటి ధరలలో? పిల్లలున్న గృహిణి దోమతెర కదిలించకుండా (దోమలకు దోమతెర ప్రవేశం కలిగించకుండా) ఉంచగలదు? ఇక గాలివిషయానికివస్తే 'ఫ్యాన్' గాలి తప్ప సహజపవనాలు ధారాళంగా రాగలిగిన విశాలగృహాలు కలిగియుండుట సామాన్య గృహిణికి సాధ్యమా అని? 'ఫ్యాను' నాలేగతి. ఈ దోమలు 'ఫ్యాన్' లకుకూడా అలవాటై గోడలమీద, పడకలమీదా, మనుష్యులమీదా నడుస్తాయే కాని యెగరవు, యెగిరిపోవు. ఇక కరెంటు ఆగిపోతే ఆ విషయం మరోపెద్ద గాథవ. వాళ్లకు ఫోను చేస్తూనైనా కాలంగడపవచ్చు. ఏలాగంటారేమో లైన్ చెడిపోనివ్వండి లేకవీధిలో ఫ్యూజ్ పోయినా లేక కాస్త గాలి హడావిడిచేసినా భయంతోనైనా మనకు కరెంటు ఆగిపోతుంది. ఇక వారికి ఫోనుచేయటం అది ప్రోగటమే కాని రిసీవు జేసేవారుండరు. ఉండినా సరియైన సమాధానమివ్వరు. ఇచ్చినా రాత్రికిరాత్రివచ్చి బాగుచేయరు. వాళ్లు హాయిగా ఏ సినిమాహాల్లోనో కూర్చొని సినిమా చూస్తుంటారు. మధ్యమధ్య మనము "డిస్టర్బు" చేయరాదు. అదిమన అదృష్టం. అంతే.

తెల్లవార్లూ దోమల సంగీతం వింటూ మన రక్తం అర్పించి ప్రొద్దుటినుంచీ ఈ ఈగలువాలిన వస్తువులు వాడి ప్రజలు బ్రతుకుతారు జబ్బులురాక? ఇవితగ్గాలంటే మన టౌనులో మురిక్కాలవలు యెప్పుడూ వుండరాదు. అంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజి రావాలి. ఈ మురికి కాలువలు భూమిలోనికైనా వెళ్లితేకాని ఈ దోమలూ ఈగలూ సమాధి పొందవేమోననిపిస్తుంది.

దీనికిపూర్వం దోమలు అంతగావుండేవి కావు. ఈ దోమలబాధలు అట్టే తెలిసేది కాదు. కాని యీ మధ్య దోమలకుకూడా సర్వసమానత్వ దృష్టి ఏర్పడిందికాబోలు. బాటా యెక్కడ చూచినా దోమలే. బట్టల స్టాండ్ మీద నుంచి ఓబట్ట తియ్యండి జామ్ అంటూ వేలాది దోమలు లేస్తాయి. అవసరమై తగిలించిన ఓ గౌనుగో లేక ప్రక్కలనున్న ఓ వస్తువులో తియ్యండి ఆ సంగీతం దినదినం ఆ గుంపునుచూస్తే కమించేస్తుంది. నెల్లూరులోని వింతలూ విశేషాలుచూడను ఈ దోమలుకూడా గుంపులుకట్టుకొనివచ్చాయా అనిపిస్తూంది.

ఈ ఈగలు దోమలు సూర్యచంద్రుల్లా రోజూ నువచ్చుకొని మనలను ఉద్ధరిస్తున్నాయి. ముక్తి ఎప్పుడో?

కాలం... కాలం...

ఉదయ్‌కృష్ణమూర్తి

(3 వ పేజీ తరువాయి)

పోవలెను. మనప్రగతికి అది విఘ్నం. ఈ సాధనలో మనకు మార్గదర్శనంచేయడమే మహాయోగుల ఉద్యమం.

ఇంతకూ బాగ్లా ఏమనెను? తక్షణమే విందాం. బాగ్లా: 'భారతజీవనంలో అభివృద్ధికి తోడ్పడిన ముస్లిం సంస్కృతిని పెంపు జేయడం అలీఘర్ నిర్మాణంలోని ముఖ్యోద్దేశ్యం. ఇందులో సంశయంలేదు. హైందవ సంస్కృతిని వికసింపజేయడానికి కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఏర్పడినట్లే, ముస్లిం సాంస్కృతిక వికాసానికి సాయపడేటందుకే అలీఘర్ విశ్వవిద్యాలయం ఏర్పడినది. కాని, అందులో కొన్ని మొండి శక్తులు ప్రవేశించినవి. అవి అబ్బాసల్లీకాలంనాటి పిడివాదాలను లేవదీసి, అభివృద్ధికి ఆటంకంగా తయారైనవి. ఈ శక్తులను పెకలించివేయడమే ప్రభుత్వ ప్రతిపాదనలోని సంకల్పం."

ఈ ప్రసంగం జరగడానికి ఒకరోజు ముందుగా లక్నోలో అలీఘర్ మాజీ రిజిస్ట్రారును అరెస్టుచేశారు. వైస్‌ఛాన్సలర్ మీదకు 'చంపే ఉద్దేశ్యంతో దూకిన ఆరోపణ' సందర్భమై ఈ అరెస్టు జరిగింది.

* * *

కాశ్మీర్‌పై పాకిస్తాన్‌దాడి జరిగిన వైనం తెలిసింది. ఆవల చైనా ప్రమాదం పొంచివున్నది. ఈ సమయంలో మన రక్షణ విధాన మెట్లుండవలెను? ఈ విషయమై ముగ్గురు ప్రవీణుల ఇతరత్రా రాజకీయ-పరిపాలక విషయ పరిజ్ఞానం గలవారు మూడు ముఖ్యమైన పత్రికలలో ఈవారంలోనే (ఇదిరాసే సమయపు వారంలోనే) చర్చించినారు. చర్చలసారాంశం: 1) స్వకీయంగా యుద్ధసామగ్రిని ప్రభుత్వ-వాణిజ్యరంగాల ద్వారా ఇతోధికంగా తయారుచేయించవలెను 2) ఐతే, మనకవసరమైన సామగ్రి సర్వం మనమే సిద్ధంచేసుకోలేము గనక, ఇతరులనుంచి దానిని పొందవలసినప్పుడు పడవలసిన జాగ్రత్తలన్నీ గుర్తుంచుకోవలెను. 3) అణుశక్తి నిర్మాణాన్నిగురించి, పరిస్థితిలో మార్పునుబట్టి, మన నీతిలో మార్పురావడం సహజం, న్యాయం.

నెహరూ మనకిచ్చిపోయిన అణుశక్తి తయారీ కేంద్రాలుఅమోఘమైనవి. తలచుకుంటే మనం నేడే అశక్తితో బాంబులను తయారుచేయగలం. ఆవల చైనా అణ్వబాంబులను ప్రేలుస్తూవుంటే, దేశంలో ప్రజల చిత్తస్థైర్యాన్ని పోషించే నిమిత్తమైనా, మనం అణుశక్తిని బాంబులకై వినియోగించక తప్పదని కొందరుప్రాజ్ఞుల అభిమతం. అలీన రాజ్యాలడిగిన రక్షణ హామీలను మాటలలోగాక చర్యలద్వారా అగ్రరాజ్యాలివ్వకపోతే, మనం ప్రపంచ శాంతికోసం అణుశక్తిని విధ్వంసక సామగ్రికి వినియోగించ దలచుకోలేదని ప్రకటించే పంథా ఎంతోకాలం నిల్వదని పరిశీలకులంటున్నారు.

* * *

మనం యిట్టి సందర్భంలో అవలంబించవలసిన రాజనీతికి గాంధీతత్వానికి ముడిపెట్టి మాట్లాడం మనపెద్దలకు ఆచారమైపోయింది. ఇంతకూ గాంధీబోధ ఏమిటి? ఒకసారి మన రాష్ట్రపతి హైదరాబాద్ భాషణలో దానిని విశదీకరించారు. ఇప్పుడు మళ్లీ ఆయన ఢిల్లీలో గాంధీస్మారక శతజయంతి సందర్భంలో గావించిన ప్రసంగంలో ఆగస్టు 29 న అదే అభిప్రాయం స్పష్టీకరింపబడినది.

రాధాకృష్ణ ఉవాచ: "దెబ్బ తలంపు లేకపోవడం, ద్వేషరాహిత్యం గాంధి ప్రబోధించిన అహింసామార్గంలోని ముఖ్య లక్షణములు. అంతేగాని, ఏ సందర్భంలోనూ, ఎక్కడా, ఎన్నడూ బలంగల శక్తిని వినియోగించరాదని ఆయన అనలేదు. ధర్మంకోసం యుద్ధం చేయవలసిందని అర్జునునికి ప్రబోధించిన శ్రీకృష్ణ సందేశంగల భగవద్గీతా సాంప్రదాయానికి అనుగుణంగానే గాంధీవచనం వున్నది."

స్థలాంతరమందు ఈ కీర్తికలో నేమనం కనుగొన్న వినోబాజీ నుడువు ఈ కృష్ణ వ్యాఖ్యానిని పరమ ప్రామాణికంగా జేసింది.

ఇక సంశయరహితులమై అన్ని విధాలా అందరం దేశరక్షణకై మనశక్తిని పెంపుజేసుకుందాం పదండి. కరియప్ప హెచ్చరికను గమనించండి. యుద్ధంలో ఒక సైనికునికి అండగా 40 మంది పౌరులు అతడి కార్యానికి సహాయపడే పనులు చేయవలసియున్నది.

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

ఇప్పటి అమెరికన్‌చుట్టు 120. 6) మనుష్యులను పంపిన విహారాలు రష్యా ఎనిమిది, అమెరికా తొమ్మిది. 8) రెండు విహారాలుచేసిన ప్రథమ యాత్రికుడు అమెరికన్ కూపర్. 1963 మే 15 నుంచి మే 16 వరకు 34 గంటల 20 నిమిషాల్లో మెర్క్యురీలో యింతకుపూర్వం ఈతడు 22 చుట్లు తిరిగినాడు. 8) అంతరిక్షంలో ఎక్కువలో ఎక్కువసమయం తిరిగినవాడు అమెరికన్ కూపర్; సమయం మొత్తం 225 గంటల 16 నిమిషాలు. 9) ఏక యాత్ర అతిదీర్ఘకాలం జరిపిన యాత్రికుడు అమెరికన్ కాన్రాడ్ (జెమిని 5). 10) అంతరిక్షపు అక్షాంశరేఖ: ఎక్కువలో ఎక్కువదాకాపోయింది జెమిని 5-217½ మైళ్లు. 1962 అక్టోబర్ 3 న వాల్టర్‌షిర్రా రికార్డు 176 మైళ్లు మాత్రమే.

ఇటువంటి పోటీలలో అమెరికా-రష్యాలు బంతాటలను మించుతూ, మిలటరీ ప్రయోజనాల విషయమై ఒప్పందానికివస్తే, అంతరిక్షయాత్రలు ప్రపంచానికి జ్ఞానభిక్షను పెట్టగలవు.

* * *

ఈ శీర్షిక ప్రారంభంలో 'ఇజం'ల సంగతి ప్రస్తావించాముగదా! ఈ సందర్భంలో,ఫిలిప్పైన్సునుంచి గౌరవ బహుమతిని పొందిన జయప్రకాశ్ నారాయణ గావించిన భాషణ ఎన్నదగినది. ఆయన సుభాషితం: "ఆఫ్రాసియా సీమలు తమ సూత్నసామాజిక వ్యవస్థలను నిర్మాణం చేసుకుంటున్నవి. ఇందులో అవి పారిశ్రామికంగా పైకివచ్చి, సంపన్నంగావున్న పాశ్చాత్యదేశాలను, రష్యా-చైనా కమ్యూనిజాన్ని అనుకరిస్తున్నవి. కాని, రెంటిలోనూ విసర్జించవలసిన లక్షణాలనేకం గలవు. పాశ్చాత్య ప్రపంచంలో వ్యక్తి లాభం, పోటీ ముఖ్యం; బలహీనులు పడిపోతారు. రెండవ ప్రపంచంలో మనిషి, సమాజం కొన్ని వికృతాకారాలతో పెరగవలసివుంటుంది. మానవునిలోని ఆధ్యాత్మిక మూలానికి కమ్యూనిజం విలువనివ్వదు. సమూలంగా దానిని పెకలిస్తానంటుంది. శక్తినీ, అధికారాన్నీ ఆరాధిస్తుంది. మానవత్వానికి ఒకపెద్ద బందిఖానా ఏర్పడిపోతుంది."

అలీనంగా వున్నామని మనం అనుకొనడంలోని అంతర్యంకూడా ఇదేగదా! ప్రపంచ రాజకీయాలలోని వైరాలలో పక్షాలు లేవుమనకు; అంతేగాక మన అభివృద్ధి మనం స్వతంత్రంగా భావించుకున్నట్లు జరుగుతుంది.

కూనిరాగాలు

(5 వ పేజీ కొనసాగింపు)

పడ్డాయి. ముసివేసే ఖర్చానాకు చేరు రూపాయలే వచ్చాయి.

దాదాపు సంవత్సర పర్యంతం మన మున్సిపాల్టీలు అలనాపాలవాళీక స్పెషలాఫీసర్లచేతుల్లో ప్రమగ్గిపోయాయి. కొన్ని లక్షల నిరుద్యోగులై పనిదొరకాశేకుండా కోట్లమ్మకు తిరుగుతూవుండివారు. కొన్నిట్లో వున్నవ్యవకాన్నా స్పెషలాఫీసరు త్రిందపే పరిపాలన కాస్త బాగుంటుందేమోనని అనుకోవడం మామూలు. కాని నెల్లూరు మున్సిపలిటీ సంబంధించి స్పెషల్ ఆఫీసర్ హయాం అందరికీ మోహం మొత్తించిందనే చెప్పుకోవచ్చు. నెల్లూరు నగరం మరీ యిటీవల ధాఃహీనమైన పరిస్థితికి దిగజారిపోయింది. ఈ పరిస్థితుల్లో కౌన్సిల్ ఆవశరించడం కాస్త ఆశాజనకంగా సాదాపొరునికి, పిదిమనిషికి అనిపించడం; ఆ భావంతో, గుర్తింపుతో యీ మునిసిపల్ ఎన్నికల్లో తెలివిగా వళ్ళుదగ్గరుంచుకొని నగరావసరాలను దృష్టిలో పెట్టుకొని పౌరులు పాల్గొంపే పత్రులితాలను చూడవలసి. మున్సిపల్‌మంత్రికూడా యీతుంది నెల్లూరువాడాయె. మరి మీద్దాం యీ ఎన్నికల అవతలిగట్టు నెల్లూరును యిక్కడికి కొని పోతుందో?

' ' '

స్థానిక విద్యాసంస్థల ప్రవృత్తి తీసుకొని రాకుండా మన విద్యావ్యవహారాలనుగూర్చి సీరియల్‌గా వాలుగుమాటలు చెప్పాలనుకొని వాండీప్రస్తావనగా గతవారం మన దివాలాకోరు బోధనా విధానాలనుగూర్చి ప్రస్తావించాను. ఈ వారం–పాఠ్యాంశాలు, పాఠ్యగ్రంథాలనుగూర్చికొంతచర్చిద్దామను కొన్నానుగాని మళ్ళీ మనసుమారి యీ వారానికి మన మండల కాలేజి లక్షణాలు కొన్ని చెప్పి వచ్చేవారంనుంచి సాపీగా చర్చ కొనసాగించగలనని విన్నవించుకొంటున్నాను. ముందుగా ప్రభుత్వ కళాశాలల లక్షణాలు.

ప్రభుత్వ కళాశాలలు

గూడూరు, కడపలాంటి ప్రభుత్వ కళాశాలలకు వెళ్ళేవారువచ్చి పక్షంరోజులకు ఫైగానే అయింది. వారంతా వచ్చి పాఠాలు చెప్తున్నారు, విద్యార్థులు ధ్యానులకు నమస్కారంగా వెళ్తున్నారు. లెక్చరర్ల నియామకం అయితే జరిగిందికాని వారికి యిల్లు దొరకడం ఒక సమస్యకదా! అదీ ఎట్టనో వరిష్కారమై స్థానికంగా యేవోకొన్ని సౌకర్యాలున్న యిళ్ళులాంటివి దొరికాయి, తమకుటుంబాలు తెమ్మకొని స్థానికంగా స్థిరపడ్డారు. అంతా బాగానేవుంది ఇక వర్నిచర్. కుర్చీలు, బెంచీల కొరత వాటిని పీడిస్తూనే వున్నాయి. కొన్ని ధ్యానుల్లో బెంచీలు లేక నేలమీదనే కూర్చొని పాఠాలువినలేక విద్యార్థుల నడుంలు పావం నొప్పివుర్రున్నాయంటే అందులో అతిశయోక్తిలేదు. లెక్చరర్లు కూర్చొడానికైతం కుర్చీలు కరువుగానేవున్నాయట! ఎన్నన్నా అవిప్రభుత్వ కళాశాలలుగదా! ఈ సౌకర్యాలన్నీ సమకూరాలంటే అంత సులభమా? ఈ సంవత్సరానికైవా యీ కనీవసౌకర్యాలు, వసతులు దేకూరగలవని ఆశించడంలో తప్పులేదు.

వి. ఆర్. కాలేజి

వి. ఆర్. కాలేజిలో యిటీవల కొత్తగా ఒక స్టాఫ్ మెంబరు చేరారు, కొత్తస్టాఫ్ మెంబరంటే కేవలం మరీ కొత్త అనికాదు, వారు చాలాపాతవారే. అదివక్తగా, అంటే లాయర్‌గా, నెల్లూర్లో చాలాకాలం మూడుదశాబ్దాలు వసచేసి నగర పాంస్కృతిక జీవనంలో బాగామెలిగిన, పరిచయమైనవ్యక్తి శ్రీ ఎ. ఎస్. కృష్ణమూర్తి. ఇటీవల యింటివల్లనో దానికి విడాకులిచ్చి, లాయర్ వృత్తికుండి విరమించి, విద్యారంగాన్ని పట్టింది వి. ఆర్. కాలేజి లో రాజకీయశాస్త్ర విభాగంలో 'ట్యూటర్'గా చేరారు.

శ్రీ కృష్ణమూర్తి క్రమ్మగల వండితులు. అధునికుల్లో ప్రాచీనుడు, ప్రాచీనుల్లో అర్వాచీనుడు. అధ్యయనశీలి, అయనకు పాతరోతకాదు, కొత్తవింతకాదు. నాట్యశాస్త్ర పరిశోధనచేసి ప్రాచీన శిల్పరీతులతో బోడించి అయన వ్రాసిన నాట్యశాస్త్ర గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడమివారు ప్రచురిస్తున్నారు. అయనన్యాయవాద వృత్తినుండి విరమించినందువల్ల నెల్లూరు బార్‌లో లోటు కన్పించినా కన్పించకపోయినా నెల్లూరు విద్యారంగానికి కాస్త శోభచేకూరగలదని ఆశపేను కోవడంలో తప్పులేదనుకొంటాను.

కావలి కాలేజి

వచ్చే నవంబరు 14 తేదినుంది కావలి కాలేజి 'నెహ్రూ కాలేజి' కాబోతున్నది. అంటే కావలి కాలేజి నెహ్రూ నామాంకితం కాబోతున్నదన్న మాట. అంటే అంధ్రలో ప్రప్రథమ నెహ్రూ నామాంకిత కళాశాల కాబోతున్నదన్నమాట!

ఈ శుభ వన్నివేశాన్ని పురస్కరించుకొని న్వర్గీయ నెహ్రూపై ఒక బృహత్తర చర్చానదస్సును యేర్పాటు చేస్తున్నారు. భారత ఉపాధ్యక్షులు శ్రీ జాకీర్‌హుసేన్, ఇందిరాగాంధి, విజయలక్ష్మిపండిట్, హరేంద్ర ముఖర్జీ, నాద్‌పాయ్, జ్యోతిబాసు మొదలైన అగ్రశ్రేణి నానాగోత్రిక నాయకమ్మన్యులంతా కావలికాలేజికివచ్చి, యీ నూతన నెహ్రూ కాశేజిని ఆశీర్వదించి నెహ్రూనుగూర్చి వివిధ దృక్కోణాలనుండి ప్రసంగిస్తారట. మొత్తానికి నవంబరంతా కావలికాలేజి నంబరంగా వుంటుంది.

అపస్వరాలు

(5 వ పేజీ కొనసాగింపు)

సకు తావులేకుండా దాదాపు అన్ని నమితి రాజులనూ ఐ నందర్భంగా వాకేగాట కబ్జేయ వద్దుగదా!) ఆ నమితిరాజు యువకుడే డబుల్‌డిగ్రీహోల్డరే. ఆ నదరు నమితిలో వొక ఎలిమెంటరీ పాఠశాల. అయ్యవారి పేరు శేషయ్య. ఆ నదరు శేషయ్యగారు, వర్మానెంటు టీచరుపావం! 14-12-63 తేదిన శెలవు పెట్టుకొని నమితి అపీసుచుట్టూ ప్రదక్షిణం చేయసాగాడు–అయ్యా నన్ను వలాన వలానబోట్లకు బదలీ చేస్తే కాగుంటుందిఅనే విజ్ఞప్తులిచ్చుకొంటూ.

ఆయన విజ్ఞప్తులు విని ఆ వి. డి. ఓ. గారు నమితి హెడ్‌క్వార్టర్సు న్యూలుకు మార్చారు 16–1–64 తేదిన. వరేపావం ఆశేవయ్య21-1-64న ఆ ఆర్డరు కాగితాన్ని పట్టుకొని ఆ న్యూలు హెడ్‌మాస్టరు దగ్గరకు వెళ్లాడు. న్యూలుమూసే ప్రైమగదా శేవు వచ్చేదమన్నాడు. ఆశేవు రోజున వెళ్ళి చేరబోయాడు ఆ హెడ్‌మాస్టరు వల్లకాదన్నాడు. ఎందుకయ్యా అనిఅంటే అధ్యక్షులవారు కాగితం వ్రాసివంపారు వి.డి.ఓ. ఆర్డరును నిలువుపలచేస్తూ, అందువల్ల అన్నాడు. అప్పుడు వి. డి. ఓ. గారు నదరు హెడ్‌మాస్టర్ను పిల్చి ఆ దంతా పిల్లేదు వా ఆర్డరుప్రకారంగా నివతన్ని చేర్చుకోవల్సిందే అన్నాడు. అందుమీదట హెడ్‌మాస్టరు మహాశయుడు ఆ నదరు శేషయ్యను చేర్చుకొని ఆయనస్థానంలో వుండిన ఒక టీచరును రిపివ్ చేయించాడు. ఆ రిలీవ్ అయిన టీచరు అధ్యక్షులవారిని దర్శించుకుకొన్నాడు. ఏం జరిగిందోవిమొ ఆ టీచర్ మళ్ళీ న్యూలుకువచ్చి ఆ హెడ్‌మాస్టరును గదమాయించి అపెంచెన్సు రిజిస్టరును లాక్కొని సంతకంచేసి వెళ్ళి శేషయ్య వున్న క్లాసుకుపోయి కూర్చొన్నాడు. హెడ్‌మాస్టరు యీ విషయాన్ని వి. డి. ఓ. గారికి విన్నవించుకొన్నాడు. వి. డి. ఓ. గారు ఆ టీచరును సస్పెండ్ చేస్తూ 22 తేదిన్నే ఆర్డరు జారిచేశాడు. 23 తేది నదరు నమితి అధ్యక్షులుంగారు నదరు 'న్యూలుకువచ్చి హెడ్‌మాస్టర్‌ను బదాయించాడు – నీవు శేషయ్యను అనశెంబుకు చేర్చుకొన్నావు: ఆయన్ను చేర్చుకోవద్దం నేను ముందు నీకు పంకుం జారీచేసినవ్వటికి-అనిగదమాయిస్తూ ఆర్డరు కక్కడే వొక ఆర్డరు జారీచేశాడు ముందు తాను పంబంధించేనట్లుగా పడుముకో మని. దాంతో 23 తేదిన ఆటీచర్ను చేర్చుకొని శేషయ్యను మళ్ళీ రిపివ్ చేశాడు.

ఈలోగా ఆ వి. డి. వో. గారు బదిలీ అయిపోయారు. శేషయ్య ఆ న్యూలులో రెండురోజులున్నట్లు ఆనీనుకు హెడ్‌మాస్టరు బిల్లుకూడా సంపించాడు. ఆ బిల్లు పాసుకాశేదు. శేషయ్య విసిగిపోయి అధ్యక్షులంగార్ని దర్శించుకొన్నాడు— అయ్యా తిమరు నన్ను మరెక్కడికయినా బదిలీ చేయించండి వున్నమంయించని వేడుకొన్నాడు, అర్జీపెట్టుకున్నాడు. అధ్యక్షులుంగారు ఆ అర్జీని అక్కడే దింపివచేసి పామ్మన్నాడు. శేషయ్య నిస్పృహయుతై ఫిబ్రవరి 2 తేది హైకోర్టుకెళ్లాడు. ఫిబ్రవరి 5 తేదిన హైకోర్టువారు అధ్యక్షులుంగారి ఆర్డరును స్టేచేస్తూ వుత్తర్వు జారీచేశారు–టెలిగ్రాంద్వారా అస్టే వుత్తర్వును పంపారు.

అప్పటికి నహకార విస్తరణాధికారి గారు ఇన్‌చార్జి వి. డి. వో. గా వనిచేస్తున్నారు. 5 తేది శేషయ్య వి.డి.వో. దగ్గరికెళ్లి ఆర్డరుచూపిందాడు. హైకోర్టు ఆర్డరు ప్రకారంగా తనకు పోస్టింగు చూపించమన్నాడు. అధ్యక్షులుంగారు మధ్యలో కల్పించుకున్నట్లున్నారు. అప్పటికప్పుడు వొక ఆర్డరువుట్టింది. 4 తేదిన యిప్పటి వి. డి. వో. గారు ఆప్పటి వి. డి వో. శేషయ్యను బదిలీచేస్తూ చేసిన ఆర్డరును రద్దుచేసినట్లుగా. అయితే ఆ ఆర్డరుకాపీ శేషయ్యకు ముట్టలేదు. పావం నీవరు శేషయ్య నమితికి రిజిస్టరు నోటీసుమీద నోటీసులిచ్చుకుంటూ గడువుతూవచ్చాడు. గతమానం అంటే అగస్టు 15 తేది ప్రాంతంలో నమితి అపీసునుంచి శేషయ్యకు ఒక కాగితం వచ్చింది–ఓ శేషయ్య అనే అయ్యావారూ, నీవు ముందు యే పూరిలో అయితే వుండి శెలవు పెట్టుకున్నావో, యిప్పుడు ఆ నదరు వూరు ఫలానా నమితికి బదలీ అయిందిగనుక ఆ ఫలానా నమితిరాజును కల్సుకోవల్సింది–అని ఆ కాగితంలోవుంది. ఇదీకథ! ఎట్టయితేనేం, హైకోర్టు ఆర్డరయితే తెచ్చుకొన్నాడుగాని, దాని అమలుకొచ్చేనరికి నమితి అధ్యక్షులుంగారు చక్రం అడ్డేశారు. ఈ 1½ నంవత్సరాలనుంచీ ఆ శేషయ్యకు వుద్యోగమూ లేదు, జీతమూలేదు, పోస్టింగూలేదు. ఇదీ నంగతి! ఇప్పుడుపావం శేషయ్య మళ్ళీ హైకోర్టుకెళ్ళాలని ఆలోచిస్తున్నాడట–హైకోర్టు యిచ్చినఆర్డరును ఆఅధ్యక్షులుఖాతరుచేయకుండా ధిక్కరించారనే కారణంచూపుతూ. చూశారా? నమితి రాజ్యంలో టీచర్ల బ్రతుకు తెల్లారివున్నాయో? —స్వరకారుడు

ఆచార్యదేవోభవ

(5 వ పేజీ కొనసాగింపు)

సత్యనారాయణ, కె. వి. సుబ్రహ్మణ్యం గారలు వుపన్యసించారు. విద్యార్థులు వి. మాలకొండయ్య, వి. పురుషోత్తమరెడ్డి గారలుకూడా మాట్లాడారు.

గరల్స్ హైస్కూలులో డాక్టరు పి. నాగేంద్రరావుగారి అధ్యక్షతన సభజరిగింది. ఉపాధ్యాయుని ఆర్థికదుస్థితిని తొలగించినప్పుడే అతడు తన ధర్మాలను సంతృప్తికరంగా నెరవేర్చగలడని డాక్టరు గారు వుద్ఘాటించారు. ఎస్. ఇ. ఓ. శ్రీ వి. గోవిందయ్య, ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె. ఐయలక్ష్మిగారలుకూడా ఉపాధ్యాయుల దైన్యస్థితినిగూర్చి ముచ్చటించారు.

దువ్వూరు: హైస్కూలులో హెడ్మాస్టరు శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. వి. రామచంద్రారెడ్డి, కె. పిదయ్యగారలు ప్రసంగించారు. కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలియచేయబడినాయి.

పలుకూరు: హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ డి. మోహనరావుగారు ఉపాధ్యాయ దినాన్ని ప్రత్యేకాసక్తితో వైభవంగా జరిపారు. స్కూలును తోరణాలతో రమ్యంగా అలంకరించారు. ఉత్సవం జేసారు. పంచాయతి ప్రెసిడెంటు శ్రీ నాన్నె నరసయ్యనాయుడు అధ్యక్షించిన సభలో ఉపాధ్యాయులు నాన్నె వెంకటేశ్వర్లు ప్రసన్నసించారు. హెడ్మాస్టరు శ్రీ మోహనరావు వందనసమర్పణం జేసారు.

పరిగొండ: సంస్కృతోన్నత పాఠశాలలో శ్రీ నెల్లవూడి జయరామరెడ్డి జండా ఎగురవేశారు. సభకు శ్రీ కోడూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. వుత్సాహవంతుడైన హెడ్మాస్టరు శ్రీ ఎం. రామరెడ్డి, శ్రీ పి. రమణయ్య వుపన్యసించారు. ఉపాధ్యాయ నిధికి రూ 17-50 లు చేకూరింది.

చిత్రజగత్

(9 వ పేజీ కొనసాగింపు)

ఉన్నాయ్. 'రక్తకన్నీరు' నాగభూషణం నాటకనమాజాలద్వారా చిన్నతరహా ఆర్టిస్టులకు ఉపాధి కల్పిస్తానంటున్నాడు. అలాగే వద్మనాభంకూడా...ఆలా యెవరికివారు ఈ విషయాన్నిగురించే ఆలోచిస్తున్నారు. మొత్తానికి నాగేశ్వరరావు, ఫిలింపరిశ్రమలో మళ్ళీ ఒక కలవరాన్ని రేకెత్తించారు. జూనియర్స్‌లో ఒకరకమైన చైతన్యం, జిజ్ఞాస రేకెత్తాయ్! మనం ఎవరం? మన కర్తవ్యమేమిటి? మన గతేమిటి? అని వారిని ఆలోచింపజేశ్లుగాచేసింది ఈ ట్రస్టు వథకం!

జమీందారు

నంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
అంతకు తక్కువకాలానకు వంచరాదు.

ట్రస్టీ యిలావుండాలో ఎవరికి తోచిన సలహాలను వారు యిస్తున్నారు. నిది పి రూపం దాల్చిస్తుందో చూద్దాం.

'పోతన'గా గుమ్మడి

నాగయ్య నటించిన వాహినివారి 'భక్తపోతన' చిత్రాన్ని ఈనాటికీ మరచిపోలేం. అనాడు కె. వి. రెడ్డిని వర్ణకుణ్ణిగా వరిచయంచేసింది ఆచిత్రం. శ్రీ నాదుడుగా గౌరీనాధశాస్త్రి షెభాష్ అనిపించుకున్నాడు. పోతనగా నాగయ్య జీవించారు. ఈనాటికి నాగయ్యగారి కీర్తి పోతన, వేమనలతోనే ముడివడివుంది.

అంతటి చిత్రాన్ని రామినీడు దర్శకత్వంలో భారత ప్రొడక్షన్స్ వారు నిర్మించబోతున్నారు. గుమ్మడి పోతనగా, ఎన్. వి. రంగారావు శ్రీనాదుడుగా నటిస్తారు. అంజలీదేవి, హరనాద్, వానంతి మొదలైనవారు నటిస్తున్నారు. గుమ్మడి, రంగారావుల ప్రతిభా విశేషాలను గురించి ఎలాంటి సందేహాలు లేవుగాని, ఆ తరం వారి మనోఫలకాలపై చెరగని ముద్రను వేసిన నాగయ్య, గౌరీనాధశాస్త్రిలనుమించి వారు నటిస్తేనే ఆ చిత్రానికి, నటీనటులకు కీర్తిప్రతిష్టలు. అనాటి 'పోతన'కు రాసిన సన్ముద్రాలకు రామచాదార్యులుగారే ఈ 'పోతన'కు రాస్తున్నారు. కాబట్టి ఆయన కూడా, పాతముద్రను చెరిపేసుకోటం కొత్తకలం చేబట్టటం ముఖ్యం.


రోజూ కొంచెం కొంచెం కలిపితే అదే పెద్ద రాశి అవుతుంది"
"ఇప్పుడెందుకో సోపశేనుగా వుంటీన్నాడు
"కానుకాయ్యా చచ్చిపోగా మీరు తరతరాలు తినగలిగినంత ఆస్తి కూడబెట్టి వెళ్ళారు. కాని మీరు వెళ్ళేటప్పుడు ఒక్క పైసా కూడా తీసుకెళ్ళలేదు. మీరు సంపాదించిన ఆస్తిని మీ పిల్లలు ఎలా అనుభవిస్తున్నారో మీరు చూస్తూనే వున్నార



(ప్ర-వ పేజీ తరువాయి)

పాలిచర్లవారిపాళెం, వట్టావారిపాళెం (బి స్తే ను), జగరాజపల్లెం, మెట్టు, బాదనం-వీటిలో సహకార గిడ్డంగులు-మంజూరైనవి. అత్యవసర పరిస్థితి కాల ంలో గ్రాంటుకు కొరతఏర్పడి, అప్పుడు ఒక్కసారి యున్న భవనాలకు మంజూరు లభించిందని; గ్రామస్తులు వీటిని త్వరగా పూర్తిచేసి, శాంక్షన్ అయిన గ్రాంటు వృథా కాకుండా చూడవలసిందని సమితి కార్య కుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి విజ్ఞప్తి; హెచ్చరిక.

అభివృద్ధికార్యక్రమాలు యింత భారీగా జరిపేసమితి, ఆదర్శ సమితిగా పరిగణింప బడడంలో ఆశ్చర్యమేముంది?

వీడ్కోలు సభలు

దినన్నెలూరు గ్రామసేవకుడు శ్రీ సి. గోపాలరెడ్డి బదలీసందర్భంలో తెల్లనాడు గ్రామస్తులు గొప్ప వీడ్కోలు అభినందన సభ, అల్పాహారవిందు జరిపారు. పంచా యతీ అధ్యక్షుడు శ్రీ సున్నా మాల కొండయ్య అధ్యక్షతన జరిగిన సభలో కె. ఎల్. నారాయణ, ఎం. దశరథ రామయ్య, దామెర రమణయ్యప్రభృతులు గ్రామాభివృద్ధి విషయంలో, గ్రామావస రాల విషయంలో, రైతులకు ఎరువులు వగైరాల సరఫరా విషయంలో గోపాల రెడ్డి సేవానిరతిని, అనక్తిని కొనియాడుతూ మాట్లాడారు. గోపాలరెడ్డి కృతజ్ఞతావచ నాలనంతరం, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు వందన సమర్పణం గావించారు.

వి. ఎల్. డబ్ల్యు. లంటే పనిపాటులేని నిరుపయోగమైన వుద్యోగులని ప్రజల అభి ప్రాయం. అలాంటి ఈరోజుల్లో గ్రామస్తుల అభిమానానికి గోపాలరెడ్డి పాత్రుడైనా డంటే కొద్దిగాకాదు, మిక్కిలి అభినంద నీయమైన విషయం.

, , ,

కానంపూడిలో పదేళ్ళ వుపాధ్యాయు డుగాపనిజేసి బదలీయైన వి. చెన్నయ్యకు సోపాధ్యాయులు శ్రీ పి. వెంకు కృష్ణయ్య అధ్యక్షతన వీడ్కోలిచ్చారు. శ్రీ ఎస్. సీతారామయ్య ప్రభృతులు చెన్నయ్య సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

, , ,

పదునెనిమిదేళ్ళ వచ్చేరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగావుండి, గ్రామరక్షకులుదూరమై అందరికి అభిమాన పాత్రుడై, స్కూలుకు మంచిపేరుతెచ్చి, బుచ్చిరైస్కూలుకు బదలీచేయబడిన శ్రీ పి మల మ ద్రి వెంకటకృష్ణయ్యకు గ్రామ స్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో విచారంతో వీడ్కోలిచ్చారు; పూలమాల లతో సత్కరించారు; తేనీటి విందుతో ప్రేమను ప్రకటించారు. —వి. రమణయ్య

, , ,

కామిరెడ్డిపాడు హైస్కూలు హెడ్మాస్ట రుగావుండి, ప్రమోషనులో ఆత్మకూరుకు బదలీ చేయబడిన శ్రీ పి. ధర్మయ్యగారికి, శ్రీ బుట్టి వెంకటరెడ్డి అధ్యక్షతన గొప్ప వీడ్కోలు సన్మానసభ జరిగింది. శ్రీయు తులు పార్లపల్లి యానాదిరెడ్డి, పి. రామ రెడ్డి, పి. వి. సుబ్బారెడ్డి, కె. వి. కృష్ణమా చారి, జి. వెంకటయ్య, ఎ. జానకిరామయ్య, టి. యల్లయ్య, ఎస్. ఎం. హుసేనుగారలు ధర్మయ్య సామర్థ్యతను, సేవా విశేషాలను ప్రశంసిస్తూ మాట్లాడారు. విద్యార్థి నాయ కుడు వి. పట్టాభిరామరెడ్డి కృతజ్ఞతాభి వందనములు తెల్పారు.

ధర్మయ్యగారికి ఉపాధ్యాయవర్గం ఒక బ్యాగ్, వెంకటరెడ్డి ఒక మంచి డయిరీ బహూకరించారు.

సూళ్లూరుపేట వార్తలు

31 తేది తిరుపతికిపోతుండిన ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారు తడ రహదారి బంగళాలో అల్పాహారవిందుజేసి సాగనంపారు. ఈ సందర్భంలో సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీ రామకృష్ణా రెడ్డి, పాండురంగారెడ్డి; సూళ్ళూరుపేట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాకంగి రాజ గోపాల్ శెట్టి ప్రభృతులుకూడా ముఖ్య మంత్రికి స్వాగతమిచ్చారు. రాజగోపాల్ శెట్టి ముఖ్యమంత్రికి ఒక నివేదిక నమర్పిస్తూ సూళ్లూరుపేటలో మలేరియా, ఫైలేరియా వ్యాధులున్నవని, కావున డ్రైనేజి స్కీము అవసరమని, దానిని మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి జేశారు. సూళ్ళూరుపేటలో ఫైలేరియాకూడా వున్నదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మంచినీటివసతికం వున్న దీ శేరిదికూడా విదారించి తెలుసుకున్నారు. డ్రైనేజి స్కీముకు ముఖ్యమంత్రి సుముఖంగా జవాబుచెప్పినట్లు తెలుస్తున్నది.

విద్యానగర్‌లో కలెక్టరు

వాకాడు విద్యానగర్‌లోని కళాశాల ఎన్. సి. సి. భవనానికి కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ శంకుస్థాపనచేసారు. దీని తోపాటు "విద్యార్జనతోపాటు ధన సము పార్జన" పథకానికికూడా శ్రీ శ్రావణ కుమార్ ప్రారంభోత్సవంజరిపారు. వ్యవ సాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సి. జగన్నాథంగారుకూడా పాల్గొన్నారు. కలెక్టరు ప్రభృతులు కాలేజీ, హాస్టలు, అధ్యాపకుల గృహాలు అన్నీ కలయతిరిగి చూచి ఆ ఆశ్రమ వాతావరణానికి ఆక ర్షింపబడినారు. తర్వాత శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన సభజరి గింది. శ్రీ జనార్ధనరెడ్డి స్వాగతమిస్తూ విద్యానగర్‌ను సార్థకనామధేయం చేయ డమే తమ ధ్యేయమన్నాడు. శ్రీ శ్రావణ కుమార్ ప్రసంగిస్తూ, జిల్లాలో ప్రారం భింపబడిన మూడుకళాశాలల్లో కొద్ది కాల విలంబనంకూడా లేకుండా వాకాడు కళా శాలను ఈస్థాయికి తెచ్చినందుకు కళాశాల నిర్వాహకులను అభినందించారు. చదువు కొంటూ దానికి కావలసిన కాసులను నముపార్జించుకునే అవకాశం కల్గించే పథకం మహోన్నతాశయ పూరితమైనదని ప్రశంసించారు. విద్యానగర్ పేరును నిల బెట్టవలసిందిగా విద్యార్థులను కోరారు.

సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీని వాసులు మాట్లాడుతూ విద్యానగర్ వాతా వరణంచూస్తే తనకు తిరుగా విద్యార్థిగా చేరాలనే కుతూహలం కలుగుతున్న దన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ జె. వి. విలియమ్స్ ధన్యవాదములుచెప్తూ, నిర్జన అటవీ ప్రదే శాన్ని సుందర వుద్యానంగామార్చే అవ కాశం కలిగినందుకు సంతోషిస్తు న్నామన్నారు. మా. గూ. వి.

పొదుపుగ్రామం పుదూరు

పుదూరంటే సుప్రసిద్ధ న్యాయశాస్త్ర పండితుడు, అఖండ మేధావి స్వర్గీయ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌గారి గ్రామం. అది యిప్పుడు గూడూరు సమితిలోవుంది. పొదుపు వుద్యమంలో ముందంజవేసి, జిల్లాలో పేరెన్నికగన్నది. గ్రామంలోని కులవివక్షత, తరతమ భేదాలులేకుండా అందరూ ప్రతినెలా పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకిలో విధిగా కొంతధనం నిల్వచేయా లనుకున్నారు. నెలకు ఆ మొత్తం 535 రూపాయలవుతుందట. పోస్టాఫీసులో సేవింగ్సుబ్యాంకి నెలకొల్పుకున్నారు. 104 సి. టి. డి. పద్దులు పెట్టుకున్నారు. గత 25 తేది జిల్లాకలెక్టరు శ్రీ శ్రావణకుమార్ గారిని ఆహ్వానించి వారిచేత సి. టి. డి. పుస్తకాలను స్వీకరించారు. ఈ కార్యక్రమం ఉర్సులో పొదుపుగా, ఏర్పాట్లలో ఘనంగా జరిగింది. పొదుపు వుద్యమంలో యింత చక్కనికృషిజేసిన బి. డి. ఓ. శ్రీథామస్‌ను, గ్రామస్థులను కలెక్టరు శ్రీ శ్రావణకుమార్, జిల్లా పొదుపువుద్యమ సంఘాలకుడు శ్రీ ఎం. ప్రకాశంగారలు వేనోళ్లకొనియాడారు. పుదూరు ప్రాశస్త్యం ఆ ప్రాంతమంతా వ్యాపించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంలో స్వర్గీయ కృష్ణస్వామి అయ్యర్ స్మృతిచిహ్నంగా వారికుమారులు శ్రీ కుప్పుస్వామి అయ్యర్ ప్రయిమరీ స్కూలుకు యిచ్చిన స్థలాన్ని, యింటిని కలెక్టరుగారు సందర్శించారు. వ్యవసాయాభి వృద్ధిలో ఈగ్రామ విశిష్టతనుకూడా కలె క్టరుగారు తెలిసికున్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డిగారి ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

ఈ పొదుపువుద్యమ ప్రారంభోత్సవం శాశ్వతంగా కొనసాగితే సంతో షిస్తాం.

కురుగొండసభ

ప్రాంతీయపోస్టల్‌శాఖ ఇ. డి. ఉద్యో గులసభ శ్రీ కె. రంగస్వామి అధ్యక్షతన జరిగింది. శ్రీ సైమన్ సభను ప్రారంభిం చారు. శ్రీ ఎన్. జయరామారావు, శ్రీ టి. సి. కొండయ్య, శ్రీ కె. వి. రమణయ్య గారలు ఇ. డి. వుద్యోగుల సమస్యను గూర్చి మాట్లాడి, ప్రభుత్వసాయాన్ని అర్థించారు. శ్రీ పి. వెంకయ్యగారి వందన సమర్పణంతో సభముగిసింది.

విరువూరు దోమలు

చచ్చిన తర్వాత నరకమున్నదో లేదో కాని, మేము మాత్రం బ్రతికి నరకమనుభ విస్తున్నాము. నెల్లూరు టవునులో దోమ దాలక యిచ్చటకు వలసవచ్చాయో, లేక యిచ్చటేపుట్టాయో ఏమోకాని, దోమల బాధకు తట్టుకోలేకున్నాము. మిడతల దండువస్తే పంట ఆశ వదలుకొన్నట్లు, దోమలదాడితో మేము నిద్రఆశ వదలు కున్నాము. సమితి ఆరోగ్యశాఖ ఏమైనా చర్యదీసుకుంటుందా!

—గ్రామస్తుడు

రావూరు తీర్మానం

స. నెం. 782/1 లోని 3-93 సెంట్ల పోరంబోకును భూమిలేని పేదరైతులు సేద్యం కడుతూ 20 ఏండ్లనుండి చేసు కుంటుంటే, దానిని పంచాయతీ సమితి కార్యాలయభవన నిర్మాణానికి తీసుకోదలి చారు. ఇంతకంటే అక్రమం యింకొకటి వుండదు. రావూరు పంచాయతీ తన తీర్మా నంతో వెలిబుచ్చినట్లు యిది దాబలచెరువు క్రింద వున్నది, ప్రక్కనే ఏటికాల్వ పారు తున్నది, బిత్తడినేల, ఆఫీసుకు ఏమాత్రం పనికిరాదు. పంచాయతీ కోరినట్లు ఈ భూమిని సాగుదార్లనుండి వూడదీయకుండా, వారికి పట్టాలకివ్వడం న్యాయం. కలెక్టరు తదితర అధికారులు న్యాయం చేకూర్చగల రని ఆశిస్తాము.

—ఎస్. పి. సత్తార్‌సాహెబు

నాగపూరు ఆంధ్ర విద్యార్థి సంఘం

నాగపూరులోని ఆంధ్రవిద్యార్థి సంఘా నికి కొరవల్లి సుబ్బారావు అధ్యక్షుడుగ; వడ్లమూడి సాంబశివరావు ఉపాధ్యక్షు డుగ; కొలసాని సుబ్బరావు కార్యదర్శిగ; కె. కృష్ణశాస్త్రి సహాయకార్యదర్శిగ; ఎం. చినమస్తాన్‌రెడ్డి కోశాధికారిగా; లేడీస్ ప్రతినిధిగా కుమారి ఎస్. కాంత ఎన్నుకో బడినారు. —వి. వి. సి. గుప్త

For Sale

A Chevrolet van in good condition - recently overhalled - available for - sale contact Mrs. K. C. Mathew, Mathew's House, Wahabpet, Nellore.

పెద్దాపురం డి॥ము॥ కోర్టులో

Sc. No. 303 of 1965.

శాడికొండ వెంకటరత్నం, సాకిన - పెద్దాపురం.	—వాది.
వెలమర్తి సత్తిరాజు, దొడ్డిగుంట.	—ప్రతివాది.

వాది, ప్రతివాదిపైన కాతాబాకీగాను రూ. 165-80 లకున్నూ, దావాఖర్చులు దర్మిలావడ్డికి దావాచేసినాడు. 27-9-65 తేదికి వాయిదా. యిందుకు ఆక్షేపణలున్న నదరు కోర్టువారిఎదుట మనవిచేసుకునేది.

—శలపాక వెంకటశివుడు, వాది అడ్వకేటు.

మరో చక్కని గొప్ప అవకాశము! గొప్ప ప్రైజులు!!
ఈ తరుణం ప్రైజులు మీదేకావచ్చు! త్వరపడుడు!!

బారాబతిరాఫిల్ 12-వ డ్రా 31-10-65

[ఒరిస్సా ప్రభుత్వముచే అమోదించబడిన "ధర్మనిధి" లాటరీ]

టిక్కెట్టు చందా రూ. 1/- 18 టిక్కెట్లు (ఫారం) రూ. 12/-	గ్యారంటీ ప్రైజులు మొత్తం Rs. 2,61,690/-
మొదటి ప్రైజు రు. 1,10,000	రూ. 27,500/- చొ॥ రెండవ బహుమతులు 2 రూ. 13,750/- చొ॥ మూడవ బహుమతులు 2 రూ. 5,500/- చొ॥ నాలుగవ బహుమతులు 2 రూ. 2,750/- చొ॥ అయిదవ బహుమతులు 2

మరియు రూ. 1100/-; 550/-; 275/-; 110/-; 55/- ల వివిధ తరగతుల గ్యారంటీ విధాన ప్రైజులు గలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు - పేరు, విలాసము విశదముగా తెలుపవలయును. తపాలు ఖర్చులు అదనముతో మనియార్డరు ఈ దిగువ అడ్రసుకు పంపుడు. వి. పి. పంపబడదు. టిక్కెట్లు వెంటనే పొందగలరు

స్వంత బాధ్యతతో కలక్షను చేయువారలకు ఆకర్షణీయమైన షరతులు కమీషను పొందుటకు అవకాశములు గలవు - సదవకాశము విడువకుడు.

పూర్తి వివరములకు:- ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటర్సు Code No. 123.

N. V. ఆచారి - "శ్రీనివాస్ ట్రస్ట్"

(అఫీసు తోటపాలు దక్షిణపుగేటు ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు

మా క్రొత్త పోకడలు—
మీరు విన్నారా?

* * * *

కస్టర్డుబన్నులు నూతనముగా తయారుచేయుచున్నాము

విటమినులన్నీ కలిగి ఆరోగ్యముగా నుండును. పాలు, కస్టర్డుపౌడరు, గుడ్లు, ద్రాక్ష యింకా పలురకములయిన బలవర్ధకమగు వస్తువులు కలిగి రుచిగా వుండును.

ఇప్పుడు రొట్టెలు—బన్నులు—కేకులు కరెంటు మిషనుతో తయారు చేయబడుచున్నవి.

అందుచే పక్వము చెడక తయారుచేయుటయందు అన్ని విషయముల లోను మితముగనుండి రుచిచెడకుండా వుండును.

రొట్టెలయందు యిప్పుడు ఎక్స్ట్రా విటమినులు కలిపి గాలిదూరని పేపరులో ప్యాకింగుచేసి తయారుచేయబడుచున్నవి.

ఇప్పుడు మాకు టౌనులో, ఇతరచోట్ల ఏజన్సీలు కావలెను.

వ్యాపార అనుభవము వున్నవారు సుబేదారుపేటలోని మా హెడ్డాఫీసునందు వివరములు తెలుసుకొనవచ్చును.

మీ ఆరోగ్యముకొరకు మమ్ము ప్రోత్సహించండి.

పూర్ణ బిస్కట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట—నెల్లూరు.

Printed and published by N. Sree Ramamoorthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)